# ఏది నిజమైన
# దైవారాధన?!



INSTITUTE OF BIBLE TECHNOLOGY, HYD.
WORD OF GOD
C.G.S.T. HYDERABAD - INDIA.
ESTD : 1992

డా॥ బి. జాన్

# ఏది నిజమైన దైవారాధన ?

డా॥ బి.జాన్

ఇనిస్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి
హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, ఇండియా
www.bibletechnology.net

# "ఏది నిజమైన దైవారాధన ?"

ప్రథమ ముద్రణ : ఆగష్టు 2001, ప్రతులు : 2000
ద్వితీయ ముద్రణ : నవంబర్ 2004, ప్రతులు : 2000
తృతీయ ముద్రణ (రివైజ్డ్ ఎడిషన్) : జనవరి 2014
ప్రతులు : 1000

**వెల్ : 70/-**

©సర్వహక్కులు రచయితవి

ముద్రణ : థీమ్స్, 9666000772

రచన మరియు ప్రతులకు :
**Dr. JOHN BONKURI,**
Director & Founder.
Institute of Bible Technology, Hyderabad &
Temples of God Meet Here Church Building,
H.No:06 - 264 / 13 / 1 / 6H, HAL/Raghavendra Colony,
Suchitra X Road to Quthbullapur Road, Behind Indian Oil Petrol bunk,
Quthbullapur (GHMC), HYDERABAD - 500067, INDIA.
Res Phone:+91 040 20000700,
Mob: +91 9440142887
website : www.bibletechnology.net
www.instituteofbibletechnology.com
E-mail : bibletechnology@gmail.com

ప్రతులకు :
**Bro. J. Ravi** (IBT Adminstrator & Correspondent)
H.No. 7-1-38/1/33, BJR Nagar, Ameerpet, Hyderabad-500 016
Cell : 9676744233, 9440792192

# అంకితం

యేసు క్రీస్తు దేవుని కుమారుడని
ఆయన ఈ లోకములోని మనుషులందరికి
ప్రభువు అని విశ్వసించి ఆయనలోనికి
బాప్తీస్మము పొందిన వారికి మరియు క్రీస్తు
స్వరక్తమిచ్చి సంపాదించిన విశ్వక్రైస్తవ
సంఘంలోని విశ్వాసులందరికి

**- డా॥ బి. జాన్**



# ముందుమాట

మన తండ్రియైన దేవునికి మన ప్రభువుయైన యేసు క్రీస్తు ద్వారా కృతజ్ఞతాస్థుతులు చెల్లిస్తున్నాను మరియు సత్యాన్వేషణలో ఉన్న పాఠకులందరికి నా వందనాలు మరియు శుభములు.

నేను కూడా చిన్నతనము నుండి కేవలము మూలపాఠాలను మాత్రమే పాటిస్తూ ఉన్న నాకు, నేను డిగ్రీ చదువుతున్న రోజుల్లో ఒక సహోదరుడు బైబిల్ నుండి కొన్ని ప్రశ్నలడిగాడు. ఆ ప్రశ్నలకు సమాధానము చెప్పుటకై బైబిల్ పరిశీలించి చదవటము మొదలు పెట్టాను. ఆ పరిశీలనలో క్రైస్తవ్యాన్ని మరియు బైబిల్ నందున్న మాటలకు పొంతన కుదరకపోవటాన్ని గమనించి వాక్యానుసారముగా నున్న సంఘము కొరకై అనేక సంఘాలకు వెళ్ళాను. కాని ఏ సంఘమును చూచినా ఏదో ఒక విషయములో వాక్యనుసారముగా లేకపోవటము గమనించాను. ఆ సమయములో డా.బి. జాన్ గారిని ప్రసంగాలు విన్నాను. ఆయన వాక్యాన్ని సరిగా విభజించటము, తాను చెప్పే ప్రసంగాలలో తప్పులుంటే వెంటనే సరిదిద్దుకునే మంచి స్వభావాన్ని, కలిగి ఉండి కేవలము క్రీస్తు మహిమ కొరకై కష్టపడుతూ ఇటు ఉద్యోగపరంగా, అటు కుటుంబాన్ని మంచిగా పరిపాలిస్తూ, మరి ముఖ్యముగా సత్యసువార్త ప్రకటన కొరకు తన ఆరోగ్యము సహితము లెక్కచేయక రాత్రింబగళ్ళు కష్టపడటము గత 13 సంవత్సరములుగా గమనిస్తున్నాను. ఈ సత్యవాక్యాన్ని నాకు అందించిన మన తండ్రియైన దేవునికి మన ప్రభువైన యేసుక్రీస్తు

నామమున నా హృదయపూర్వకముగా కృతజ్ఞతలు చెల్లిస్తూ మరియు ఈ కాలములో పుట్టినందుకు నేను ధన్యుడనయ్యాను.

మన తండ్రియైన దేవుడు ప్రపంచ మానవాళికై తన ప్రవక్తల ద్వారా మరియు అపోస్తలుల ద్వారా వ్రాయించి యిచ్చిన ఈ పరిశుద్ధ గ్రంథమందు, క్రీస్తును నమ్మిన అనగా క్రైస్తవులైన మనమందరము ఏక తాత్పర్యము, ఏక భావము కలిగి ఐక్యముగా ఉండాలని దేవుడు కోరుకున్నాడు. కాని ఈనాడు ఒకే తండ్రి, ఒకే ప్రభువు, ఒకే బైబిల్ కలిగిన క్రైస్తవులమని చెప్పుకుంటున్న వారందరూ, ప్రభువుని నమ్మి, విశ్వాసులమని చెప్పుకుంటూ కుక్కలు చింపిన విస్తరాకులా కొన్ని వేలకు పైగా మతశాఖలుగా విడిపోయి క్రీస్తుకు, మన తండ్రియైన దేవుని నామానికి కలంకాన్ని, ధూషణ కలుగచేస్తున్నారనుటకు సందేహములేదు.

డా.బి. జాన్ గారి కలము నుండి వెలువడిన అనేక ఆణిముత్యాలలో "ఏది నిజమైన దైవారాధన?" అను అంశము ఈనాటి క్రైస్తవ సమాజానికి కావాల్సిన అత్యవసరమైన పుస్తకమిది. విభిన్నమైన ఆరాధనలతో దేవున్ని వ్యర్థముగా ఆరాధిస్తున్న క్రైస్తవులకు బైబిల్ ఎలా చదవాలి, ఆరాధన అనగా ఏమిటి, అపోస్తులులు ఎలా దేవున్ని ఆరాధించారు. యేసు ఎలా దేవున్ని ఆరాధించాడు, ఎలా దేవున్ని ఆరాధించమని యేసు చెప్పాడు, ఏ విధంగా ఆరాధిస్తే నిజమైన దైవారాధన అవుతుందన్న విషయాలు ఎంతో చక్కగా వివరించాడు. మీరు ఏ సంఘమైనా కావచ్చు, ఎంత పెద్దవారైనా, ప్రతిఒక్కరు ప్రేమ కలిగి డా॥బి. జాన్ గారు చెబుతున్న ఈ మాటలు వాక్యానుసారముగా ఉన్నాయో లేదో పరిశీలించండి, తప్పులుంటే ఆయనను సరిదిద్దండి లేదా మీరు సరిదిద్దుకోండి మరియు ఇతరులను సరిచేయండి.

ప్రపంచంలోని క్రైస్తవులారా మనసులు కఠినపరుచుకొనక క్రీస్తు కొరకు ఏకముకండి, సత్యవాక్యాన్ని ప్రపంచానికి చాటండి, అసత్యాన్ని ఖండించండి, గద్దించండి, బుద్ధి చెప్పండి. సంఘాలు, సంస్థలు ఎన్ని ఉన్న ఆరాధనాక్రమము ఒక్కటిగానే ఉండాలని, బోధకులెంతమందున్నా బోధమాత్రము మారకుండా అందరూ ఒకే బోధను బోధించి తీరాలనేదే నా అభిప్రాయము. ఈ పుస్తకము ఆ ఉద్దేశ్యాన్ని నెరవెర్చినదనే నమ్మకముతోనే నా వంతు సహాయము చేసి ఆనందముతో ఈ మాట వ్రాసాను.

ప్రేమతో మీ సహోదరుడు,

**RAJESH SANDYA,**

Software Engineer,

Moline, USA, www.instituteofbibletechnology.com

# నా మాట

దేవాధిదేవుని సంకల్పం ప్రకారం సర్వమానావళి రక్షణార్థమై క్రీస్తు యేసు చూపిన దివ్యమైన పరలోక మార్గములో దుష్టుడు, దుర్మార్గుడైన అపవాది వెలుగు దూతవేషం వేసుకొని దైవ సేవకుల ముసుగులో తన అనుచరులతో క్రీస్తు స్వరక్తమిచ్చి సంపాదించిన సంఘంలో తెలివిగా రంగ ప్రవేశం చేసి వాక్యంతో ఒక్కటిగా ఉండాల్సిన క్రైస్తవులలో డినామినేషన్ – సిద్ధాంతాలు అనే చిచ్చు రగిలించి చివరకు క్రైస్తవులనే క్రీస్తు విరోధులుగా మార్చేశాడు. దీనికి కారణమైన సాతాను తంత్రములను ఛేధించి మొదటి శతాబ్దపు క్రైస్తవ్యాన్ని పునరుజ్జీవింపజేయాలని, క్రీస్తు మరియు దేవుని పిలుపు మేరకు నాతరంలోని కొందరికైనా సేవచేసి వారిని అగ్నిలోంచి లాగి రక్షించాలనే ఆశతో నా కలానికి పని చెప్పాను.

దేవుడెవరో ఇప్పటికి తెలియక, యేసుక్రీస్తు – పరిశుద్ధాత్మల సంగతి అసలు అర్థంగాక సాతాను బోధలో అనేకమైన గ్రూపులుగా విడిపోయి అమాయకంగా ఆరాధన పేరుతో సాతాను మాయలోపడి కోలుకోనంత కోమాలోనికి పోయిన నాతోటి సోదర క్రైస్తవ సంఘాలకు / సమాజాలకు / సంస్థలకు తమ విశ్వాసాన్ని ఎప్పటికప్పుడు పరిక్షించుకోమనే దేవుని హెచ్చరికతో ఈ పుస్తకాన్ని రచించి, ప్రేమతో సమర్పిస్తున్నాను. సర్వసృష్టికి దేవుడొక్కడే, ఆ దేవుడికి – జీవుడికి మధ్యవర్తియైన క్రీస్తు కూడా ఒక్కడే అయినపుడు, ఆ ఒక్కటైన మార్గములోనే వెళ్ళి దేవుని సన్నిధిలో గడపాలనే కనీస అవగాహన లేని మానవులు ముఖ్యంగా నేటి క్రైస్తవులు, తమ పూర్వీకులో, సమకాలికులో అయిన మానవులు కల్పించిన దైవారాధన పద్ధతులు లేదా క్రమాల కోసం కొట్టుకొని చావకుండా, పరమాత్ముడే ఈ జీవాత్మకోసం వ్రాయించిన బ్రతుకు పుస్తకమైన బైబిల్‌లోని దేవుని వాక్యానికి విలువనిచ్చి మనుష్యులు కల్పించిన, సిద్ధాంతాలను, క్రమాలను సరిచేసుకొని అన్ని సంఘాలు కలిసి ఒకే క్రమాన్ని పాటించి ఒకే బోధను బోధించి క్రీస్తును మహిమ పరుస్తారో లేక విర్రవీగుచున్న తమ దుష్టత్వాన్ని కప్పిపెట్టుటకు నా మీదనే తిరుగుబాటు చేస్తారో నేటి బోధకులకే వదిలేస్తున్నాను. ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా దేవుని వాక్యాన్ని ఉన్నది ఉన్నట్లుగా చెప్పానని ప్రభువునందు అతిశయిస్తున్నాను.

ఈ పుస్తకంలో వ్రాయబడిన ప్రతి విషయాన్ని, ప్రతి పేజీని చదివేటప్పుడు తప్పని సరిగా మీ బైబల్‌ను దగ్గర పెట్టుకొని పరిశీలించి, పరిశోధించుకొని నేను చెప్పింది బైబిల్‌లో ఆలాగున్నదో లేదోనని సరిచూసుకోండి. ఒకవేళ ఎక్కడైనా తప్పుగా అనిపిస్తే మీ బోధకుల బోధలతోనో, పుస్తకాలతోనో పోల్చక మరోసారి బైబిల్‌లోని ఆలోచనతో చదవండి. అప్పటికి అర్థంకాకపోతే నన్నే డైరెక్టుగా సంప్రదించండి. నేను సరియైన సమాధానం ఇవ్వకపోతే అప్పుడు నన్ను విమర్శించండి. మీరడిగే ప్రతి ప్రశ్నకు సాత్వికంతో సమాధానం చెప్పుటకు నేను ఎల్లప్పుడు సిద్ధమే కాబట్టి

ఈ పుస్తకాన్ని ఎంత త్వరగా ప్రతి క్రైస్తవుడికి అందచేస్తే అంత మంచిదని నా కోరిక. అచ్చు తప్పులకు మాత్రం తప్పక క్షంతవ్యుడను. ఈ పుస్తకం నా స్వంత పరిశీలన, పరిశోధనతో వ్రాసినది, ఏ మానవుడు వ్రాసిన పుస్తకానికి కాపీ కాదు కాని దేవుడు పరిశుద్ధాత్మ చేత వ్రాయించిన జీవ గ్రంథమైన బైబిల్‌ను మాత్రమే నేను కాపి చేశానని చెప్పుటలో ఆనందిస్తున్నాను.

నేటి క్రైస్తవలోకంలోని అనేక మంది పండిత పామరులను ఆశ్చర్యపరచి చాలామంది అజ్ఞానాన్ని తలక్రిందులు చేసి దేవుని జ్ఞానంవైపు పయనింపజేసిన ఈ అద్భుతమైన విషయాన్ని వ్రాసి పుస్తకంగా ముద్రించమని నన్ను కోరి దీని ప్రథమ ముద్రణకయ్యే ఖర్చును ఇచ్చిన సోదరుడు రామోజీ కనకరాజు (టీచర్) మరియు రామోజీ విజయ ప్రసాద్ (మెంబర్) హోలి వర్డ్స్ సొసైటీ (కర్నూలు జిల్లా) వారికి నేను ఎంతో రుణపడి ఉన్నాను. ఈ పుస్తకానికి రెండవసారి అందమైన డి.టి.పి. చేసిన కీ॥శే॥ మాచినేని జనార్థన్ గారికి అందమైన కవరు పేజీ డిజైన్ చేసిన శ్రీ యం. గోవర్ధన్ గారికి (శ్రావణి గ్రాఫిక్స్ & సమ్మిట్ డిజిటల్ హౌస్) ప్రత్యేక వందనాలు. ఈ పుస్తకం రెండవసారి ముద్రించటానికి ఆర్థికంగా సహకరించిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి విద్యార్థినులు హెడ్ మరియు స్టాఫ్ నర్సులకు, (ఫీవర్ హాస్పటల్ హైదరాబాద్) నేనెన్నో వందనాలు చెల్లిస్తున్నాను. ఈ 3వ రివైజ్‌డ్ ఎడిషన్ ముద్రణకయ్యే ఖర్చు మొత్తాన్ని భరించిన సోదరుడు **S.** రాజేష్ (USA) కు వారి కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ మూడవ ముద్రణకై మరింత అందమైన ముఖచిత్రంవేసి, మంచి పుస్తకంగా మలచిన సోదరుడు శ్రీ బొండు పూర్ణచంద్రరావు (థీమ్స్, విజయవాడ) గారికి ప్రత్యేక వందనాలు, ఈ ముద్రణలో డి.టి.పి. మరియు ప్రూఫ్ రీడింగ్‌లో సహకరించిన సోదరుడు గౌడిపేరు ప్రసన్న కుమార్ (విజయవాడ), మా ఆత్మీయ ఆంధ్ర క్రైస్తవ కీర్తనకారుడు, సువార్త గాయకుడు, నా జతపనివాడునైన శ్రీ గౌడిపేరు సుందరరావు (రిటైర్డ్ ఆడిటర్ – సౌత్ సెంట్రల్ రైల్వే) గారికి, అందముగా డి.టి.పి. వర్కు చేసిన మోహన్‌రావు, (విజయవాడ) గారికి హృదయపూర్వక వందనాలు, శుభములు. అలాగే నా సహచరులు అయిన ఐ.బి.టి. కరస్పాడెంట్, ప్రిన్సిపాల్స్, లెక్చరర్స్, ప్రీచర్స్ మరియు విద్యార్థినీ విద్యార్థులకు హృదయపూర్వక వందనాలు.

దేవుడు మనలను ఎల్లప్పుడు ఇలాగే విజయోత్సవంతో ఊరేగించాలని ప్రార్థిస్తూ...

క్రీస్తు నందు మీ సోదరుడు

**డా॥ బొంకూరి జాన్,** డైరెక్టర్

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి, హైదరాబాద్

# 1

# ఏది నిజమైన దైవారాధన ?

## (భిన్నమైన డినామినేషన్ పద్ధతులతో దేవునిని ఆరాధిస్తున్న నేటి క్రైస్తవులు పరలోకం వెళతారా?)

**21వ** శతాబ్దంలోనికి శాస్త్ర-సాంకేతిక రంగాల సహాయంతో శరవేగంగా పరుగెడుతున్న నేటి అధునాతన నాగరిక సమాజాన్ని ఒకసారి గమనిస్తే ఎన్నో ఆశ్చర్యకరమైన సంగతులు కనపడుతున్నాయి. ఈనాడు మనిషి ప్రకృతిని పరిశోధించడంలో ఎంతవేగంగా పురోగమిస్తున్నాడో, మానవతా విలువలలో అంతకన్నా వేగంగా తిరోగమిస్తూ పతనం అంచుల్లో నిలబడి ఉన్నాడు. అయితే పాపచింతనతోపాటు దైవభక్తి కూడా కాస్త పెరిగినట్లు కనబడుతోంది. ఎలాగంటే ఈ రోజుల్లో క్రైస్తవులసభలు ఎక్కువయ్యాయి. వాటికి హాజరగుచున్నవారు విపరీతంగా ఉన్నారు. ఇంకా దేశంలోని ఇతర సోదరుల గుడులకు యజ్ఞయాగాలకు, పండుగలకు ఇసుకవేస్తే రాలనంత జనం వస్తున్నారు. మరో సోదరులు భక్తిశ్రద్ధలతో ఆచరించే పండుగ-ప్రార్థన సమయాలలో వారి మసీదుతోపాటుగా రోడ్లు

కూడా ఖాళీ ఉండటంలేదు. ఇంకా మరో ప్రత్యేకమైన సమయాలలో ప్రత్యేకంగా కనిపించే భజన బృందాలతో బస్సులు, జీపులు, ట్రైన్‌లు ఖాళీగా ఉండటం లేదు. అలాగే అందరూ ప్రయాణం చేస్తున్నపుడు, దూరంలో ఎవరి ప్రార్థనా మందిరం కనపడితే వారి విధానంలో మ్రొక్కటం చూస్తే అబ్బో! ఎక్కడచూసినా విపరీతమైన భక్తులే కనపడుతున్నారు. నిజంగా వీరంతా నిజమైన భక్తులేనా? అని ఆత్మవిమర్శచేసుకొని ఆలోచించి తీరాల్సిన సమయం వచ్చింది. ఒక్కసారి ఆలోచించండి దేవుని ప్రజలారా నేనెవరిని విమర్శించడం లేదు, మరీ మరీ ఆత్మవిమర్శ చేసుకోమంటున్నాను.

ఎందుకంటే నిజంగా సుమారు 750కోట్ల మందిలో కొన్నికోట్లమంది (99%) దేవుని భక్తులు/ ప్రజలుంటే నేటి సమాజం ఎంత బాగుండాలి. మన జాతిపిత గాంధీగారు అన్నట్టు అర్ధరాత్రి స్త్రీ ఒంటరిగా కాదు గదా! పట్టపగలు నడిరోడ్డు మీద పురుషుడే ఒంటరిగా నడవలేని దౌర్భాగ్యపు స్థితి దాపురించింది. ఈ దినాల్లోచూస్తే పోలీస్‌స్టేషన్లలోనూ, కోర్టులలోనూ కేసుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం ప్రత్యేక కోర్టులను, పోలీస్‌స్టేషన్లను కూడా పెంచుతుంది. ఇది నిజమో కాదో రోజూ మనం ఏ వార్తాపత్రిక మరియు టెలివిజన్ చూసినా సులభంగా అర్థమౌతుంది. ఏ వార్తాపత్రికలోని హెడ్‌లైన్సు చూసినా హత్యలు, మానభంగాలు, కిడ్నాప్‌లు, దోపిడీలు దర్శనమిస్తున్నాయి. ఇంకా రేడియో, టెలివిజన్, ఇంటర్నెట్ వార్తలు విన్నా, చూసినా నేరాలు-ఘోరాలే కదా! నిజంగా మనుషుల్లో ఏ(అభి)మతం వారిలో అయినా కానివ్వండి భక్తి లేదా సమాజంలోని భక్తులసంఖ్య పెరిగితే, ఆ సమాజం లేక ప్రాంతంలో నేరాలు, ఘోరాల సంఖ్య తగ్గాలికదా! అలా లేదే? అవి పెరిగిపోతూ ఒకదానికొకటి వ్యతిరేకంగా ఉన్నాయి.

ఈ మధ్యనే ఒక తెలుగు టెలివిజన్ ఛానెల్‌లో వచ్చిన వార్త ప్రకారం దేవునియెడల భక్తి పేరుతో వచ్చే జన జాతర వివరాలు చూస్తే మతిపోతుంది. దాదాపు 118 దేశాల నుండి సుమారు పదికోట్లమంది సౌదీ అరేబియాలోని మక్కా యాత్రకు వస్తారట. ఇరాక్‌లోని షియా ముస్లింలు మహ్మద్ ప్రవక్త మనుమడి పండుగకు నాలుగు కోట్లు వస్తారట. ఇక భారతదేశంలో జరిగే కుంభమేళాకు పదికోట్లు, గోదావరి పుష్కరాలకు నాలుగుకోట్లు, మేడారం జాతరకు ఒకకోటి,

శబరిమలైలోని అయ్యప్ప యాత్రకు నాలుగు కోట్లు, ఇంకా దుర్గామాత, గుణదల మాత, తిరుపతి బ్రహ్మోత్సవాలు, రోమ్, యెరూషలేం యాత్ర, క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు ఇలా చెప్పుకుంటూ పోతే అసలు ఈ భక్తుల సంఖ్యకు మితిలేదు.

అయినా నేరాలు పెరుగుతున్నాయి, భక్తుల సంఖ్య కూడా పెరుగుతుంది అంటే ఇందలో ఏదో ఒకటి తప్పనిసరిగా తప్పు అయి తీరాలి. నేరాల సంఖ్య పెరగడం నిజం ఎందుకంటే ప్రభుత్వాలు లేకా అధికారుల దగ్గర పేపరుమీద ఖచ్చితమైన ఆధారాలు (ఎఫ్.ఐ.ఆర్) ఉన్నాయి. కాబట్టి భక్తుల సంఖ్య పెరగడమే తప్పు అయి ఉండి తీరాలి. అంటే వీరి భక్తి, లేదా భయం అంతా ఉత్తుత్తి నటన అన్నమాట. అనగా మనం చర్చిల్లోను, దేవాలయాల్లోను ఇంకా ఇతర ప్రార్ధనా మందిరాలలోనూ చేసే ప్రార్థనలన్నీ కేవలం నటనే? మనం అంతా ఎంతో భక్తులుగా మారినట్లు నటిస్తున్నామన్నమాట. ఇలా ఎందుకు జరుగుతోందని ఒక్కసారి ఎవరైనా ఆలోచిస్తున్నారా? దానికి పరిష్కారం కనుగొనే పనిలో ఉన్నారా? పైగా లోకం అంతా చెడిపోయిందని, రోజులు బాగా లేవండీ అని అంటున్నారు ప్రతి ఒక్కరు. అంటే అలా చెబుతున్నవాడు నేను కూడా చెడిపోయినవానినే సుమా అని ఆలోచించడము లేదు కదా! ఇదే మానవ నైజము.

మన ఆంధ్రప్రదేశ్‌లో అన్ని పట్టణాలు, పల్లెలో ఎటు చూసినా, అంతెందుకు హైదరాబాదు మహానగరంలోని నిజాంకళాశాల మైదానంలో కానివ్వండి, సికింద్రాబాద్ జింఖానా మైదానంలోకాని, లేక మిగతా కాలేజి గ్రౌండ్స్ మరియు ప్రతి చర్చిమైదానాలలో కాని జరిగే సువార్త, స్వస్థత పండుగలు, మహాసభలకు ఒకసారి వెళ్ళిచూడండి విపరీతమైన జనం అక్కడ కనపడతారు. అంతమంది నిజంగా క్రీస్తుశిష్యులైన క్రైస్తవులైతే హైదరాబాదు నగరం లేదా ఆంధ్రప్రదేశ్/ ప్రపంచం లేక ఈ లోకం ఎపుడో యేసుక్రీస్తు ఆశించి, స్థాపించిన సమాజముగా మారిపోయి ఉండేదికాదా? అలా లేదుకదా! అంటే దాదాపు 2000సం॥ నుండి ఈలోకంలో సువార్త ప్రకటింపబడుతున్నా, ఎన్నో చర్చీలు రోజురోజుకు స్థాపించబడుతున్నా లక్షల్లో బాప్తిస్మాలు తీసుకొని క్రైస్తవులు సంఖ్య విపరీతంగా పెరుగుతున్నా, వందల వేల ఆరాధనలు, సువార్త సభలకెళ్ళి ఎన్నో వందల వేల ప్రసంగాలు విన్నవాళ్ళంతా ఎందుకు నటిస్తున్నారు. అలా వినుటయే నిజమైన భక్తి అనుకుంటూ మాయలో ఉన్నారా? తమకు నిజమైన క్రీస్తు వెలుగు వచ్చింది అని చెబుతూ ఇంకా చీకటిలోనే

ఉన్నారంటే తమవద్ద కొచ్చిన వెలుగు లేకా క్రీస్తు సువార్త నిజమైనదేనా? అని ఆలోచించడం లేదు. రోజురోజుకు మన క్రైస్తవుల ద్వారానే క్రీస్తుకు అవమానం కలుగుతుందంటే ఇంతకీ మనకు క్రీస్తుగాని, దేవుడు గాని అర్థం అయ్యాడా? వారిని గూర్చి ఆనాటి ప్రవక్తలు, అపోస్తలులను ప్రేరేపించి, పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌ను వ్రాయించిన పరిశుద్ధాత్ముడు కూడా అర్థం అయ్యాడా?

వాస్తవాన్ని మరియు వాక్యాన్ని బట్టి ఆలోచిస్తే నేటి వరకు కూడా దేవుడు క్రైస్తవులకే అర్థంకాలేదు అంటాను. ఎందుకంటే అందరికీ (ప్రపంచ మానవులందరికీ) తండ్రియైన దేవుడు ఒక్కడేనని బైబిల్ చెబుతుంటే, మా దేవుడు మంచివాడు, మీదేవుడు తప్పు అంటారు. చాలామంది అంటే అవతలి వారికి వేరే దేవుడున్నాడని, వీరి దేవుడు వేరేనని వీరు కూడా ఒప్పుకొన్నట్లేకదా! **కులానికి, మతానికి, దేశానికో దేవుడు లేడు కాబట్టి ఎవరైనా మన దేవుడు అనాలి.** దేవుడు – గాడ్ – అల్లా – పరమేశ్వర్ – పర్వర్థిగార్ ఇంకా **సబ్‌కామాలిక్ ఏక్** అనేది నిజమా? కాదా? ఆలోచించండి. నేటి మనుషులలో పాపభీతి పెరిగినా పాపం మాత్రం ఏ మాత్రం తగ్గకుండా విపరీతంగా పెరిగిపోతుంది. హుండీలలో, కానుకల పెట్టెలలో డబ్బులు ఎక్కువగా పడుతున్నా మనుషులలో ధనదాహం, దోపిడీ మనస్థత్వం తగ్గడంలేదు. ప్రతివారి సభలకు విపరీతంగా మనుషులు వస్తున్నా, దేవుని మాటలు వింటున్నా దేవుడి గూర్చిన దైవత్వం ఏమాత్రం తలకెక్కడం లేదు. ఆరాధనలకెళ్ళి కూర్చున్నా, అపరాధభారం పెరుగుతుందంటే ఆరాధన అంటేనే అర్థంగాలేదు. ఆరాధింపబడేవాడు అసలు అర్థంగాలేదన్నమాటేకదా! దేవుడంటే విశ్వాసంగాని, భక్తిగాని,భయంగాని పెరుగకపోవడానికి కారణం ఆయనను గూర్చి వివరించే గ్రంథం అర్థమైందా! అనేది అతి ప్రాముఖ్యమైన విషయం.దేవుని గూర్చి ఆయన ఆరాధను గూర్చి ఎంతగా చెప్పినా ఎవరూ వినటానికి ఇష్టపడటం లేదని చాలామంది బోధకులంటున్నారు. కాని వారు వినగలిగే రీతిలో మేం బోధించ గలుగుతున్నామా? అని కూడా అందరు బోధకులు ఆలోచించాలి కదా! ఇంతకీ అసలు వీరికి (బోధకులకు) దేవుడు, దేవునిగ్రంథం అయిన బైబిల్‌లో ఆయనను ఆరాధించే విధానం అర్థంఅయ్యిందా? అర్థంకాలేదనే నాకర్థమయింది గనుకనే ఈసంగతి చెప్పడానికి నేను ఎంతో కష్టపడి ఈ పుస్తకాన్ని వ్రాశాను. ఇంకా కొన్ని వాస్తవాలను వాక్యాను సారంగా చర్చిస్తేనే అసలు సంగతి సులువుగా అర్థం అవుతుంది గనుక కొద్దిక్షణాలు ఓపికపట్టగలరు.

# 2

## విశ్వాసము - పరీక్ష

క్రైస్తవేతర జనాంగము యొక్క నమ్మకాలు, భక్తి తదితర విషయముల మీద చర్చ మనకవసరము మరియు ప్రస్తుత చట్టప్రకారం అదినేరం కూడా! అయినా వారికి దేవుడంటే ఉన్న భక్తిని ప్రశంసించకుండా ఉండలేకపోతున్నాను. వారిలో ఎవరైనా ఒక క్రొత్త ఊరికివెళ్ళినపుడు గమనించండి ఆ ఊరిలో వారి ఏ దేవుని గుడి కనపడినా, ఏదేవతైనా పర్వాలేదనుకుని దండంపెట్టి, భక్తిశ్రద్ధలతో పూజించివస్తాడు. ఏభజన జరిగినా వెళ్ళి ఆనందించి వస్తాడు. అదే మన క్రైస్తవుల భక్తి ఎంత మూర్ఖత్వపు అంచుకు చేరిందంటే, ఓ క్రైస్తవుడు వేరే ఊరెళితే మొదట ఆ ఊళ్ళో అతని సంఘముందా అని ఆలోచిస్తాడు. వేరే డినామినేషన్ చర్చి కనిపించిందంటే ఎట్టి పరిస్థితిలో వెళ్ళడు. అలా వెళ్ళేవారిని బహుశా వేళ్ళమీద లెక్కించవచ్చు. ఈమధ్య కులానికోచర్చి, ఉపకులానికోచర్చి, అలాగే వారి స్వంతకులపువాడు ప్రసంగీకుడు అయితేనే ఆకులము వాళ్ళు హాజరయ్యే దశకు చేరుకున్నారు. ఈనాడు కులానికో సంఘం, కులాలపేరుతో సంస్థలు, వారికి నచ్చిన బోధకులెక్కువ వుతున్నారు. కాబట్టి మన క్రైస్తవుల భక్తి, పారవశ్యాలను పరీక్షించి, పరిశోధించడమే న్యాయంగా కన్పిస్తుంది. అయితే చాలామంది మనకెందుకండీ ఈ పరీక్షలు, పరిశోధనలు

అంటూ, ఏదో నలుగురితోపాటు అలా రోజులు గడిపేస్తే పోలా అంటారు. ఇలా అంటున్నది సాతాను మాయలోనే అనే విషయం కూడా వారికి ఏమాత్రం తెలియదు. మన దేశంలో కులగజ్జి, విదేశాలలో జాతి / రంగు పిచ్చి ఎక్కువుతుంది.

అందరి మనుషుల మనుగడకోసం దేవుడు ముందుగానే వ్రాయించిన జీవగ్రంథంలోని 2కొరింథీ 13:5-6 వచనాలను జాగ్రత్తగా చదివితే దేవుడు మనయెడల ఎంత ముందుచూపును కలిగియున్నాడో అర్థం అవుతుంది. **"మీరు విశ్వాసము గలవారై ఉన్నారో లేరో మిమ్మును మీరే శోధించి చూచుకొనుడి, మిమ్ము మీరే పరీక్షించి చూసుకొనుడి. మీరు భ్రష్టులు కాని యెడల యేసుక్రీస్తు మీలో మిమ్మును గూర్చి మీరే యెరుగరా?"** ఇక్కడ మన విశ్వాసాన్ని మనమే పరీక్షించుకోమంటున్నాడు. దేవుడు బయలు పరిచాడనో, కనపడి చెప్పాడనో, లేకా చాలా గొప్ప దైవజనుడు చెప్పాడనో, ఎవరైనా మనల్ని తప్పుడు విశ్వాసంలోనికి నడిపించారనుకోండి దానికి బాధ్యులంమనమే కాని దేవుడు కాదు. నీ బోధకులే మిమ్మల్ని మోసం చేశారని ఆయన వద్ద మనం ఎంత ఏడ్చినా ప్రయోజనం ఉండదు. అందుకే దేవుడు ముందే మనల్ని మనమే శోధించుకొని అనగా ప్రశ్నించుకుని చూసుకోమంటున్నాడు. ఇదే దేవుని అద్భుతమైన ఆజ్ఞలేక హెచ్చరిక. ఈ ఆజ్ఞ అర్థంకాక, బైబిల్‌చదివి బోధించే విధానం తెలియక, విశ్వాసం యొక్క పునాది యెరగకతాము నాశనమవుతూ, అనేకమందిని తెలియకనే నాశనములోనికి నడిపిస్తున్నారు, అనేకమంది బోధకులు, దేవుడెందుకు అలా హెచ్చరిస్తున్నాడో ఒకసారి ఆలోచిద్దాం. మన ఊరిలో లేక కాలనీలో ఉండే కరెంటు ట్రాన్స్‌ఫార్మర్ మీద ఎలక్ట్రిసిటీ బోర్డు వారు ఒక హెచ్చరిక పెడతారు. దాని మీద ఒక పుర్రె, రెండు ఎముకలువేసి డేంజర్ అని వ్రాస్తారు.దాని అర్థం తెలుసా? కరెంటును గూర్చిన పూర్తి విషయాలు తెలుసుకోకుండా అడ్డదిడ్డంగా స్క్రూడ్రైవర్‌నో లేక కటింగ్‌ప్లేయర్‌నో అందులో పెట్టి కెలికావో మరో క్షణంలో నీఆకారం కూడా అలాగే తయారవుతుందని అర్థం. ఆ హెచ్చరికలో ఉన్నది ఎవరి ఫోటో అనుకుంటున్నారు. ఆసుపత్రికెళ్ళి ఎక్స్-రే తీసుకుంటే మన అందరిఫోటో అలాగే వస్తుంది గదా.

అలాగే పరలోక మార్గమైన గ్రంథం అనగా ఈ బైబిల్ మీద పూర్తి అవగాహన లేకుండా దానిని వాడటం, చెప్పడం మొదలుపెడితే మనగతి కూడా అదేనని దేవుడు

పై హెచ్చరిక వ్రాయించాడు. ఇప్పటికయినా వాక్యంపై పరిశోధన అవసరమంటారా? లేకపోతే మరో ఉదా॥ లోనికెళదాం. మనం ఈ లోకంలో ఓ రోడ్డు మీద ప్రయాణం చేసేటపుడు మనం వెళ్ళే ఊరు యొక్క దూరం, ఆ రోడ్డుపై ఎక్కడెంత స్పీడ్‌లో వెళ్ళాలి. ఎక్కడ భయంకర మలుపులున్నాయి. ఇరుకైనబ్రిడ్జిలు, స్పీడ్‌బ్రేకర్లు ఇలా ఎన్నో విషయాలు వ్రాయిస్తారు. అవిలేకపోతే మన ప్రయాణం అగమ్యగోచరం, అనుక్షణం ప్రమాదభరితం అవుతుంది. గనుక వాటిని పాటించకపోతే అసలు గమ్యాన్ని క్షేమంగా చేరలేముకదా. ఈ లోకంలోని మట్టిజ్ఞానం ఉన్న మనుషులకే ఈలోక ప్రయాణంమీద ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటే దానికన్నా అత్యంత విలువైన అద్భుత మార్గాన్ని వేసిన దేవుడు ఇంకెన్ని హెచ్చరికలు వ్రాయిస్తాడో వేరే చెప్పాలా? మనము ఈ లోక ప్రయాణంలో ఆక్సిడెంటయ్యో లేక గల్లంతయ్యో దారి తప్పినా ఎలాగో కష్టపడి మన ఇంటికి తిరిగి రావచ్చుగాని పరలోక మార్గంలో వెలుతూనే గల్లంతయితే తిరిగి నీ ఒంట్లోకి రావడానికే మాత్రం ఛాన్సులేదుగదా. అందుకే ఆయనమాట ప్రకారం ప్రతిక్షణం మన విశ్వాసాన్ని మనమే పరీక్షించుకోవాలి అంటే ముందు బైబిల్ చదవడం రావాలి. ఆ తర్వాత పరిశోధించడం రావాలి అంటాను. బైబిల్‌ను ఎలా చదువాలో, ఎలా చదివితే బైబిల్ ప్రకారం సరియైనదో నాకు బైబిలో క్రీస్తు, అపోస్తులులు చెప్పినవే దొరికాయి. అవే మీ ముందు ఉంచబోతున్నాను. మీరు చదివాక నాకు తెలిసిన విధానం రైటో రాంగో మీరు మరోసారి సరి చూచుకొని సరిచేసుకోండి.

ఇక్కడొక విచిత్రమైన వాస్తవాన్ని మీకు జ్ఞాపకం చేయాలని ఆశిస్తున్నాను. మన చేతుల్లో ఉన్న పరిశుద్ధ గ్రంధాన్ని నేటి మన బైబిల్ పండితులు, చరిత్రకారుల అంచనాల ప్రకారం సుమారు 40మంది మనుష్యులు దాదాపు 1600సం॥రాల కాల వ్యవధిలో వేర్వేరు వృత్తులు కలిగి, ఆయా ప్రాంతాలలో, ఆయా పరిస్థితులలో జీవించి వ్రాసారు. కాని వారిలో ఏ ఒక్కరుకూడా మరొక్కరిని తప్పుపట్టడంగాని, వారికి విరోధంగా మాట్లాడడంగాని చేయలేదు. ఎందుకంటే అందరినీ ప్రేరేపించింది ఒకే పరిశుద్ధాత్మ మరియు ఒకే దేవుడు కనుక. కాని నేడు ఒకే దేశం, రాష్ట్రం,ఊరు, ఒకే భాష కలిగి ఒకే వాడలో వేర్వేరు చర్చ్‌లు కట్టినవారు బోధించే విధానం, ఒకే దేవున్ని ఒకే బైబిల్ ద్వారా ఆరాధించే విధానం ఎంత బద్ధవిరోధంతో కూడుకుని యున్నది

అని ఒకసారి అన్ని చర్చ్‌లు తిరిగి పరిశోధించి ఓపికగా ఆలోచిస్తే అందరికీ అసలు సంగతి అర్ధం అవుతుంది. నేటికి అందరూ అదే బైబిల్ చదువుతారు, (రోమన్ కాథలిక్ వారు తప్ప) అదే దేవుడు, అదే క్రీస్తు, అదే ఆత్మ అంటారు. కాని ఒకడంటే ఒకడికి పడదు. మార్కెట్లో ఉన్న మామూలు దుకాణాలకు ఉన్న నీతికూడా లేదువీరికి. హైద్రాబాద్‌లోగాని ఎక్కడైనా ఒక ప్రాంతంలో (పేటలో) ఉన్నబట్టల షాపులు ప్రక్కనున్న బట్టల షాపులు మంచివిగావు. వాడు మంచివాడు కాదు, అక్కడికి వెళ్ళకండి, అని ప్రచారం చేయరు. కాని మన వాళ్ళను గట్టిగా అడిగితే ఎవరి విశ్వాసం వారిదండి అంటారు.

ఆమధ్య సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ముందున్న బస్టాప్‌లో నేను నిల్చున్నాను. ఒక సోదరుడు ప్రెయిజ్ ద లార్డ్ బ్రదర్ అన్నాడు. నేను వందనాలండీ అన్నాను. అతను దగ్గరకొచ్చి మీరెవరు బ్రదర్ అని అన్నాడు. నేను క్రైస్తవుడను బ్రదర్ అని అన్నాను. మీరు భలేవారే చేతిలో బైబిల్‌ఉందికదా అది వేరే చెప్పాలా. కానీ ఇంతకీ మీరెవరండీ అంటాడు మళ్ళీ మళ్ళీ ఈపాటికి మీకే అర్ధం అయిందనుకొంటాను. మీరు హెబ్రొనా? పెంతెకొస్తా? బాప్టిస్టా, లూథరన్ ఇలా... అని అతని (అందరి) అర్ధం అన్నమాట. నా సమాధానం మాత్రం అదే చెప్పాను. అప్పుడతడు అందరూ అలాగే అంటారు కాని ఎవరి విశ్వాసంవారిదండి అన్నాడు. అప్పుడు మళ్ళీ నేనన్నాను బైబిల్‌లో విశ్వాసమొక్కటే అని **"అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికి పైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు"** (ఎఫెసి 4:6) ఉంది గదా? ఇది ఎవరు చెప్పారు నీకు అని గట్టిగా అన్నాను. అంతే అతను నోరు విప్పలేదు. ప్రెయిజ్ ద లార్డ్ అనే వాడంటే హల్లెలూయ అనేవాడికి పడదు, వీళ్ళిద్దరికి వందనాలండీ అన్నవాడంటే పడదు, ఇంకొకడు మరనాత అంటాడు, మరొకడు జైక్రీస్తు అంటున్నాడు, ఇలా ఒకరికొకరు ఎదురైతే పలకరించే విధానంలోనే ఒకడంటే మరొకడికి పడటంలేదు. అందుకే ఈరోజు బైబిల్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా, పిచ్చోడిచేతిలో పిస్తోలులా మారి పోయిందనడంలో ఆశ్చర్యంలేదు. అందుకే అన్యులముందు క్రీస్తు నిందించబడుతున్నాడు. విశ్వాసం అంటే ఏమిటో వాక్యాధారంలో పసిగట్టాలంటే మనం బైబిల్‌ను పరిశోధించడమొక్కటే మార్గం. ఇదే సాతాను తంత్రాన్ని వాడి అనుచరుల బోధను తరిమి కొట్టే మార్గము.

# 3

## విశ్వాసమంటే ఏమిటి?

విశ్వాసమంటే నమ్మకం లేదా దేవున్ని నమ్మడమే గదండి అంటారు అందరు. ఇంతకు దేన్నినమ్మాలి? ఎవరిని ఏమని నమ్మి విశ్వాసులయ్యారు మీరు అని అడిగితే నోరెళ్ళబెడుతున్నారు చాలా మంది. మాకు రోగం బాగా అయితేనో, వ్యాపారం అభివృద్ధి అయితేనో, పెళ్ళిఅయిందనో, పిల్లలు పుట్టారనో, ఉద్యోగం వచ్చిందనో,కోర్టులో కేసు గెలిచి ఆస్తి వచ్చిందనో ఇలా ఎన్నో రకాలుగా లాబంపొందితేనే విశ్వాసులమయ్యామని చెప్పేవాళ్ళు చాలామంది. వీరు చెప్పిన ఏవిషయం కూడా బైబిల్‌లో లేదు చాలా మంది దేవున్నినమ్ముకున్నామన్న వాళ్ళే తప్ప ఏ ఒక్కరు డైరెక్టుగా యేసు ప్రభువును నమ్మాము అని చెప్పడం లేదు. పైగా శరీర, లోకావసరాల కోసమే నమ్మమని చెప్పేవారే ఎక్కువయ్యారు, అలాగే అని నమ్మేవారు కూడా ఎక్కువ అయ్యారు, కాని **“ఈ జీవితకాలము మట్టుకు (అనగా శరీర అవసరాలకోసం లోకంలో బ్రతికి ఉన్నంత మట్టుకు మాత్రమే అని అర్థం) మనము క్రీస్తునందు నిరీక్షించితే మనుష్యులందరికంటే దౌర్భాగ్యులము”** (1కొరంధీ 15:19) అని బైబిల్‌లో ఉన్న సంగతి మరచిపోతున్నారు.

అతి కొందరు మాత్రమే అనగావేళ్ళమీద లెక్కబెట్టగలిగిన వారు మాత్రమే **"పాప క్షమాపణ కోసం మారు మనస్సుపొంది యేసు క్రీస్తును (దేవుని కుమారుడని) నమ్మి (యేసు క్రీస్తులోనికి) బాప్తిస్మం పొందాము"** (అపోకా 2:38) అని అంటున్నారు. ఇందులో యేసును ఏమని నమ్మారు అంటే నీళ్ళునములుతూ యేసే దేవుడని అందరు, దేవుని కుమారుడని కొందరు చెబుతున్నారు. క్రైస్తవ జీవితానికి అతి ప్రాముఖ్యమైన మొదటి మెట్టు అయిన విశ్వాసవిషయిములోనే స్థిరమైన పునాది వేయిబడలేదంటే సాతాను ఎంతగా పనిచేస్తున్నాడో ఆలోచిస్తె చాలా భయమేస్తుంది కదూ. కొంతమంది విశ్వాసానికి నిర్వచనము (క్రైస్తవ పండితులు) బైబిల్ లోనే ఉందికదా అని హెబ్రిపత్రిక 11:1 వచనం చూపెడుతున్నారు అదే **"విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి నిజస్వరూపమును అదృశ్యమైనది ఉన్నవనుటకు రుజువునైయిన్నది. దీనిని బట్టి యే పెద్దలు సాక్షము పొందిరి"** అని చెప్పిఉప్పోంగిపోతున్నారు ఈ అజ్ఞానులు. అనాటి పెద్దలు దేని కొరకు నిరీక్షించారో, దేనిని బట్టి సాక్షంపొందారో తెలియక ఈనాటి శాస్త్రాన్ని ఆధారంచేసుకొని కనబడనిది ఉన్నదని శాస్త్రం గూడచెబుతుందని నీరు యొక్క సూత్రాన్ని అనగా $H_2+O$ ఫార్ములాను చూపించి మేము శాస్త్రవేత్తలను గూడా సవాల్ చేస్తున్నాం అంటున్నారు. ఇది ఈ శతాబ్దములోని అతిభయంకర మైన మూర్ఖత్వము,పరమ అజ్ఞానం అని తెలుసు కోలేకపోతున్నారు.

ఆనాటి పెద్దలు కనబడని దేవుడున్నాడని నమ్మారు కనబడని పరలోకం ఉందని, ఈలోకం శాశ్వతంకాదని నమ్మారు (హెబ్రి 11:3-23 ,రోమా 4:17-18). ఆతర్వాత మోషె నుండి ఇశ్రాయేలీయులు తమకివ్వబడిన ధర్మశాస్త్రకాలంలో క్రీస్తు (మెస్సయ్య) కొరకు నిరక్షించారని అదే అధ్యాయంలో వివరించబడినది (23-40). ఇదీ ఆ రోజుల్లోని పెద్దలు ఆయా కాలాలలో తమ విశ్వాసం ద్వారా సాక్ష్యం పొందారే తప్ప. నేటి సైన్సునుబట్టో, చరిత్రలో దొరికిన ఆధారాలను బట్టో సాక్షం పొందలేదు. నిరీక్షణ అంటే జరుగబోయే (రాబోయే) దానికోసం ఎదురుచూడటం అలా ఎదురుచూసిన తర్వాత అది వచ్చాక నిరీక్షణకు అర్థం ఉండదు. ఇంతకు వారు నిరిక్షించినది వారి రక్షకుడైన మెస్సయ్య కోసం కదా. క్రీస్తు అనబడిన మెస్సయ్య వచ్చిన తర్వాత విశ్వాసానికి, నిరిక్షణకు అర్థం లేదా నిర్వచనం మారిపోతుందిగదా. కాబట్టి మళ్ళీ మనం బైబిల్లో దానిని వెతుక్కోవాలి పై నుండి దిగి వచ్చినటు వంటి యేసుక్రీస్తును దేవుని కుమారుడని విశ్వసించడమే మరియు ఆయన రెండవ రాకడ

కోసం కని పెట్టడం లేదా నిరిక్షించడమే మన పని లేదా మన విశ్వాసం తప్ప మరోకటి కాదు. మనం రక్షింపబడాలంటే ఏంచేయాలో లేక ఎంనమ్మాలో ఆ వాక్యమే చెబుతుంది చూద్దాం తీయండి మనచేతుల్లో మన జీవగ్రంధాన్ని అనగా బైబిల్‌ను చదువుదాం.

సువార్తలలో యేసుక్రీస్తును గూర్చి దేవుడు ఎన్నో రకాలుగా అనగా వాక్యము దేవుడై ఉండెననియు, వాక్యమే శరీరధారియై యేసుక్రీస్తుగా పిలువబడుతున్నాడు. నన్ను చూచినవాడు తండ్రిని చూచియున్నాడనియు, నేను తండ్రి ఏకమై ఉన్నామనియు, నన్ను ఎరిగితే తండ్రియైన దేవున్ని ఎరిగినట్లేననియు (మన ఆలోచనలు ప్రకారంగా కాక) చెప్పినా యోహాను సువార్త చివర్లో మాత్రం యేసును దేవుని కుమారుడని నమ్మిన వారికే నిత్యజీవమని, చెప్పాడు (యెహను 20:30,31). ఆ తర్వాత సిలువ వేయబడిన క్రీస్తుబోధలో యేసుదేవుని కుమారుడని, ఆయన మరణించి సమాధిచేయబడి, మూడవ దినమున దేవునిచేత లేపబడినాడని (2 కొరింథీ 15:1-3) మన హృదయమందు విశ్వసించినపుడే మనం రక్షింపబడతామని ఖచ్చితంగా చెప్పాడు (రోమా 10:1-11) ఇదే నేడు మన విశ్వాసానికి మూలం లేదా నిర్వచనం. దీనిని నమ్మినవారు అనగా ఇలా విశ్వసించినవారే నిజమైన విశ్వాసులు, వారే క్రైస్తవులుగా పిలువబడ్డారు (అపో.కా. 11:26). సర్వలోకానికి అనగా అన్యులతో సహా అందరికీ దేవుడు తన సంకల్పాన్నంతా పౌలు ద్వారానే తెలియజేశాడు. ఆయన ద్వారానే విశ్వాసము వెల్లడయ్యింది కనుక (గలతీ 3:22-29, ఏఫెస్సి 3:3-11) మనం క్రీస్తు దేవుని కుమారుడని నమ్మి విశ్వాసులమయ్యాము.

అబ్రహాముగారిని విశ్వాసులకు తండ్రిగా చెప్పాడు. అయితే యేసుక్రీస్తు ప్రభువు విశ్వాసమునకు కర్తగా చెప్పబడ్డాడు. (హెబ్రీ 12:1-2). యోహాను వ్రాసిన పత్రికలలో కూడా యేసును దేవుని కుమారుడని, నమ్మాలని అనగా ఒప్పుకుని తీరాలని అలా నమ్మినవారే దేవుని కుమారులని (1యోహాను 2:18-29, 4:7-15) అలా విశ్వసించి ఒప్పుకొనకపోతే అతడే క్రీస్తు విరోధి అని కూడా వ్రాయబడింది (1యోహాను 2:22,4:1-6) ఇదే క్రైస్తవులందరికీ ఉండి తీరాల్సిన ఒకే ఒక్క విశ్వాసము(ఎఫెసీ 4:4-5) నేడు నేను వ్రాసిన ఈ విశ్వాస పరీక్షను మీరు కూడా మరోసారి వాక్యానుసారంగా ఉందో లేదో సరిచూసుకోగలరు. అలా అనగా బైబిల్ ప్రకారంగా లేకపోతే దయచేసి నన్ను సరిచేయగలరు.

# 4

## లేఖనాల పరిశోధన అవసరం ఉందా!

ఈనాడు ఎంతోమంది క్రైస్తవులు చాలా శ్రద్దతో ప్రసంగం వినడం, వెంటనే ఆరోజు చెప్పిన రెఫరెన్సులు ఒక చిన్న పేపరుమీద వ్రాసుకోవడం, తర్వాత ఇంకికెళ్ళి తిని హాయిగా పడుకోవడం, మళ్ళీ ఆదివారం రాగానే అలమారలో నుండో, సూట్‌కేస్‌లో నుండో తమ తలగడ క్రిందనుండో తమ బైబిల్ తీసి దుమ్ముదులిపి మళ్ళీ మరో ప్రసంగం వినడం, ఆనాటి వాక్యాలు కూడా శ్రద్ధగా వ్రాసుకోవడం, షరా మామూలుగానేగాని ఏనాడైనా వారు వ్రాసుకున్న రిఫరెన్సులు తిరిగి బైబిల్‌తో గాని ఆరోజు విన్న ప్రసంగంతో గాని సరిచూసుకొన్నారా? అంటే జవాబురాదు. వారు విన్నది వారికి, ఎదుటి వారు చెప్పింది ఎంతవరకు బైబిల్‌లో అలాగే ఉన్నదా? లేదా? అని చూడరు. అలా చూడాలనే ఆలోచనరాదు. నిజానికి అందరికీ అలా చూడమని చెప్పేవారేరి. స్కూల్‌లో చెప్పిన పాఠాలను మళ్ళీ తిరిగి వ్రాయాలని తమ పిల్లలకు హోంవర్కు లేక ట్యూషన్ చెప్పించే జ్ఞానం ఉన్నదిగాని, అదే పరలోకం చేరే దేవుని జ్ఞానం మీద 'హోం'వర్కు చేయాలని

కూడా బైబిల్ చెబుతుందని ఏనాడైనా ఆలోచిస్తేగదా! అపో.కా. 17:11 వచనంలో బెరయ పట్టణంలో ఉన్న క్రైస్తవులు థెస్సలోనికయలో ఉన్న (క్రైస్తవుల కంటే) వారికంటే ఘనులు (అనగా దేవుడే వారిని గొప్పవారు అంటున్నాడు) ఎలా అయ్యారంటే పౌలు, సీల లాంటి గొప్పదైవజనులు బోధచేయగానే ఇంటికెళ్ళి అదేరోజుననే వారు చెప్పిన సంగతులు అలాగున్నవో? లేవో? నని ప్రతీదినం వారి చేతిలో ఉన్న లేఖనాలను (బైబిల్‌ను) పరిశోధించారు. నేడు మన బ్రతుకులో ఏనాడైనా ఇలాచేశామా? మనకెవరైనా ఇలా చేయమని చెప్పారా? ఆనాటి ఘనులు మాత్రం ఎవరు ఎన్ని అద్భుతాలు చేసినా, అతడు పౌలు అయినా, సీలనైనా వారు చెప్పింది వారి బైబిల్‌లో ఉందా? లేక వారేమైనా కల్పించి వారికిష్టమైనది కలిపి చెప్పారా అని హోంవర్కు చేసారు.

మరినేడు ఎంతో గొప్పభక్తులుగా ఎంచబడినవారు చెప్పినా అనగా సాధుసుందర్ సింగ్‌గారు అయినా, బిల్లీగ్రహంగారు అయినా, భక్తసింగ్, జాషువాడానియేల్, సైలాస్‌ఫాక్స్, పరంజ్యోతి, పాల్‌యాంగిచోగార్లు అయినా ఇంకా దినాకరన్, దేవదాస్ అయ్యగారు లాంటి మహామహులుగా పిలువబడిన వారెంత మందైనా, అంగబలం అర్థబలం లేని నాలాంటివారైనా లేక పెద్దగా పేరులేని చిన్న సంఘపు బోధకులైనా ఎవరు ప్రసంగం చేసినా వాటిని విని, వ్రాసుకొని ఇంటికెళ్ళి వారుచెప్పిన వాటితో బైబిల్‌ను సరిచూసుకొంటున్నారా? ఈనాటి బోధకులు ఆనాడు జీవగ్రంథాన్ని వ్రాసి అందులో పేరు సంపాదించుకొన్న పౌలులాంటి వారి కంటే గొప్పవారా? వీరులేదే. గుడ్డిఎద్దు చేనులోపడ్డట్టు ఎవరు జైకొట్టమంటే వారికే జైకొట్టి తప్పుదారిలో పడిపోతున్నారు. అందుకే క్రైస్తవులైనవారంతా ప్రతిదినం బైబిల్‌ను పరిశోధించి చదువుకొని ప్రతివారు చెప్పింది, బైబిల్‌లో ఉందా? ఒకవేళ ఉన్నా అలాగే ఉందా? లేదా వారేమైనా తమస్వంత అభిప్రాయాన్ని ఆబోధలో కలిపారా? అని ఆలోచించాలి. అది బైబిల్ ప్రకారంగా లేకపోతే రెండవసారి అతనిబోధవినకూడదు. ఇది ముందుచూపుతో మన మేలుకోసమే దేవుడు చేసిన హెచ్చరిక. అలాంటి వారి మీటింగ్‌కుకాని సంఘానికి కాని మీరెన్నడు కూడా మరోసారి వెళ్ళకూడదు.

**ఎందుకంటే ఇది నామాటకాదు యేసుప్రభువు స్వయంగా చెప్పినమాట. మార్కుసువార్త 4:24లో మీరేమి వినుచున్నారో జాగ్రత్తగా చూచుకొనుడి అంటున్నాడు. "ఆయన మీరేమి వినుచున్నారో జాగ్రత్తగా చూసుకొనుడి. మీరెట్టి కొలతతో కొలుతురో మీకును అట్టి కొలతతోనే కొలువబడును. మరి ఎక్కువగా మీకియ్యబడును." ఆయన (క్రీస్తు) బోధను నేటి దొంగబోధకులు కల్తీ చేస్తారని ఆయనకు ముందే తెలుసుకాబట్టి ఈ హెచ్చరిక చేశాడు. సాధారంణంగా మనం ఏది చెప్పినా జాగ్రత్తగా వినండి, వినపడుతుందా? బాగా విన్నారా? అని అంటాం! కాని యేసుప్రభువు ఏం అంటున్నాడో తెలుసా? మీరు విన్నదానిని జాగ్రత్తగా చూచుకొనుడి అంటున్నాడు. అదీ స్పెషల్ ఇక్కడ. చూసుకోవాలి అంటే మనం విన్నది ఎక్కడో వ్రాయబడి ఉంటేనే చూసుకొంటాం కదా! అందుకే మనం ఏది విన్నా, ఎంత గొప్పవారు చెప్పినా, దానిని వ్రాయబడిన లేఖనంతో సరిచూసుకోవాలి అంటున్నాడు. మనం వింటేనే విశ్వాసం వచ్చినా(రోమా 10:17) ఆ విశ్వాసం బలపడాలన్నా, నిలబడాలన్నా విన్నదానిని బైబిల్‌తోసరి చూసుకోవాలన్నా మనకు ఖచ్చితంగా చదువురావాలన్న మాటే గాదా. యేసు – "మృతుల పునరుత్థానమును గూర్చి – నేను అబ్రహాము దేవుడను, ఇస్సాకు దేవుడను, యాకోబు దేవుడనైయున్నానని దేవుడు మీతో చెప్పిన మాట మీరు చదవలేదా?"** (మత్తయి 22:31–32) అని అంటున్నాడు. అంటే క్రైస్తవులైన ప్రతివారికి చదువు తప్పనిసరి అని గుర్తించుకోండి. లోకం చదువు ఎంత చదివినా బైబిల్ చదివే విధానం తెలియకపోతే కూడా దండగేకదా! అందుకే బైబిల్‌ను ఎలా చదువాలో ముందు నేర్చుకుందాం.

# 5

## బైబిల్ ఎలా చదవాలి?

ఈరోజుల్లో ఎవ్వరినోట విన్నా బైబిల్ బాగా చదవండి అంటున్నారు. ప్రతిచర్చిలో వారానికొక్కసారి బైబిల్‌స్టడీ కూడా ఉంటుంది. ఇంకా క్విజ్‌లు పేరిట క్లాసులు జరుపుతున్నారు. అలాగే వారి మాటలు విని రోజుకు ఎన్ని పేజీలు చదివినా ఏమి అర్థంకాలేదండి అని అదే బోధకునితో చెప్పేవారున్నారు. ఆయనగారు మరోసారి భక్తిశ్రద్ధలతో, ఏకాగ్రతతో మోకాళ్ళూని, ప్రార్థించి దేవునిని అడగండి, గోజాడండి ఆయనే (దేవుడే) ఎలా చదవాలో చెబుతాడు అంటాడు. ఉదయం (ప్రాత:కాలం) చదవాలనిఒకరు, రాత్రిచదవాలని మరొకరు దేవుడే స్వయంగా మెల్లనైన స్వరంతో చెబుతాడని ఇంకొకరు ఇలా ఎవరికితోచినది వారు చెప్పగా విన్న క్రైస్తవ భక్తునిపరిస్థితి అగమ్యగోచరమై, ఇంకా భయంకరమై, మళ్ళీ అడిగితే చులకనైపోతానేమోనని అర్థంకాకున్న అర్థం అయిందని తలూపి తమ బ్రతుకు వ్యర్థం చేసుకొంటున్నారు చాలామంది. అందుకే ప్రతివారి పరిస్థితి

ఎక్కడవేసిన గొంగళి అక్కడనే అన్నట్లుగా ఉన్నది. అయితే ఆ గొంగళి అలాగే ఉన్నా పర్వాలేదు దులిపి మరోచోట వేసుకోవచ్చు, కాని దానికి చెదలు పట్టి, చీకిపోయి ఎందుకు పనికిరానిదయిపోయింది.

ప్రార్థన చేస్తే దేవుడే చెబుతాడు లేక అర్థం చేయిస్తాడు అని చాలామంది బోధకులు నేడు కూడా చెబుతున్నారు. కాని అదితప్పని బైబిల్ వ్రాసిన ఆనాటి బోధకులే చెప్పారు. ఇప్పటికీ అదే వాక్యం చెబుతూనే ఉన్నారు. ఎట్లనగా ***క్రీస్తు మర్మము, దైవదర్శనము వలన నాకు తెలియపరచబడినదను సంగతిని గూర్చి మునుపు సంక్షేపముగా వ్రాసితిని. మీరు దానిని చదివినయెడల దానిని బట్టి ఆ క్రీస్తుమర్మమును (వాక్యములోని అర్థాలన్నీ) గూర్చి నాకు కలిగిన జ్ఞానమును మీరు కూడా గ్రహించుకొనగలరు.*** (ఎఫెసి 3:3-5, మత్తయి 21:16-42, 22:31-32).

అనగా బైబిల్‌ను అంతా ముఖ్యంగా పౌలు వ్రాసిన పత్రికలు ఆయన ఆలోచించినట్లుగా చదివితేనే పౌలుకు వచ్చినంత జ్ఞానం మనకుకూడా వస్తుందని దేవుడే పౌలు చేత వ్రాయించాడు. అపుడు నేను అంతగా చదవకపోవుట వలన పౌలు వ్రాసిన వాటిలో కొన్నింటిని నాకుకూడా గ్రహించుటకు కష్టమైనవి అవి ఆనాడే అన్నాడు పేతురు. **"మరియు మన ప్రభుయొక్క దీర్ఘశాతము రక్షణార్థమైనదని ఎంచుకొనుడి. ఆలాగు మన ప్రియ సహోదరుడైన పౌలు కూడా తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసి యున్నాడు. వీటిని గూర్చి తన పత్రికలన్నిటిలో బోధించుచున్నాడు. అయితే వాటిలో కొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవి. వీటిని విద్యావిహీనులు అస్థిరులైనవారును తక్కిన లేఖనమును అపార్థము చేసినట్లు తమ స్వకీయ నాశనానికి అపార్థము చేయదురు."** (2పేతురు 3:15-17). అలాగే చదువులేని **విద్యా విహీనులతో** చాలా ప్రమాదం అని కూడా హెచ్చరిస్తున్నాడు. అనగా బైబిల్‌ను దేవుని ఆలోచనలతో చదివితేనే విశ్వాసంలో, దేవునిపనిలో నిలకడగా ఉంటారన్నమాట. అలాగుననే సువార్తపనిలో గట్టిగా పనిచేయాలంటే సకల విధములైన అనుభవ జ్ఞానం ఉండాలి అని కూడా చెప్పాడు. **"మీరు శ్రేష్టమైన కార్యములను వివేచింపగల కారగుటకు, మీ ప్రేమ తెలివితోను, సకల విధములైన అనుభవ జ్ఞానముతోనూ కూడినదై అంతకంతకూ అభివృద్ధి పొందవలెననియు, ఇందువలన దేవునికి మహిమయు, స్తోత్రము కలుగునట్లు"** (1 ఫిలిప్పీ 1:9)లో చెబుతున్నాడు.

కాబట్టి ప్రతి మనిషికి చదువు తప్పనిసరిగా రావాలి. అనిదేవుడు ఆనాటి నుండే చెబుతున్నాడు. అందుకే నేటి ప్రభుత్వాలు కూడ విద్యమీద చాలా ఖర్చుచేసి వయోజనులకు, పిల్లలకు ఇలా అన్ని తరగతుల వారికి చదువు నేర్పుతుంది. విద్యలేనివాడు వింత పశువు అనే సామెత ఉంది గదా! మామూలుగా లోకంలో మంచిగా బ్రతకాలన్నా చదువు నేర్చుకొని తీరాలి.

మనదేశ చరిత్రను పరిశీలిస్తే ముఖ్యంగా చదువురాని, దళితులు, వెనుకబడినవర్గాల వారిని, ఆనాడు చదువుకున్న అగ్రవర్ణాలవారు , భూస్వామ్యవర్గాలు వేలిముద్రలు వేయించుకొని వారి ఆస్తులను కాజేసి బానిసలుగా చేసుకొన్నది జ్ఞాపకం చేసుకోండి. ఇప్పుడు దేవుని వాక్యంను కూడా చదువురాని వారినుండి పరలోకమనే ఆస్తిని (స్వాస్థ్యమును) కాజేసి వారిని నరకానికి పంపుతున్నారీ దొంగబోధకులు. ఇంకనూ దేవుని రాజ్యం లేదా సంఘంలో చదువురాని వారుండబట్టే నేటి మాయబోధకులు ఆడింది ఆట, పాడింది పాట అవుతుంది. వారి మాయలను ఆపాలంటే ప్రతీ క్రైస్తవుడు చదువు నేర్చుకుని, కనీసం బైబిల్అయినా ప్రతినిత్యం చదవాలని దేవుని ఆజ్ఞ **(ఎఫెసి 3:3-5. అపోకా.17:11).** పల్లెటూళ్ళలో చాలామంది మాకు చదువు రాదుగదయ్యా ముసలివాళ్ళంగదా అన్నారు నాతోచాలామంది. చదువు రాకపోయినా ఊరెళ్ళేటప్పుడు ఆ బస్సెక్కడికిపోతుంది అని కంట్రోలర్ను, డ్రైవర్ను, కండెక్టర్ను, తోటిప్రయాణికుడిని అడిగి తెలుసుకొని ఎలా ఈ భూమి మీద ప్రయాణం చేస్తున్నారో అలాగే ఇంట్లో మీ పిల్లలు లేదా మనవడో, మనవరాలితోనైనా ప్రతిరోజు చదివించుకోమన్నాను. లేదా వయోజన విద్యలకో, లేక అక్షర సంక్రాంతులకో హాజరవ్వండి అన్నాను. రూపాయలు, నాణెములను గూర్చినేర్చుకోనే ఆసక్తి, మన పర్మనెంటు జీవితాన్ని గూర్చి పరలోక ప్రయాణంను గూర్చి చెప్పే బైబిల్ మీద లేకపోవడం బహువిచారకరం. ఏకాలంలోనైనా అందరూ చదవాలని ఈ లోకంకన్న ముందు నుండి బైబిల్కోరుతున్నది అనేది నిర్వివాదమైన అంశం.

ఇక్కడ ఒక మంచి సంగతి చెబుతున్నాను. ప్రతి క్రైస్తవుడికి చదువురావాలని, బైబిల్ చదవాలని దేవుడు చెబుతుంటే అనేకమంది నేడు చదువురాని వాళ్ళు బోధకులుగా చలామణి అవుతున్నారు. ఎవరో చెప్పినవి విని బట్టీపట్టి చెబుతూ, మాతో దేవుడు మాట్లాడాడు, నన్ను పరిశుద్ధాత్మతో నింపాడు. దేవుడే మమ్మల్ని

ఎన్నుకొన్నాడు అంటున్నారు. దీనికి వారు **1కొరింథీ 1:27-29** లోని "ఏ శరీరియు దేవుని యెదుట అతిశయింపకుండునట్లు జ్ఞానులను సిగ్గు పరుచుటకు లోకములోనుండి వెఱ్ఱి వారిని దేవుడు ఏర్పరచుకొన్నాడు. బలవంతులైన వారిని సిగ్గు పరచుటకు బలహీనులైన వారిని దేవుడు ఎర్పరచుకొన్నాడు. ఎన్నికైన వారిని వ్యర్థము చేయుటకు లోకములో తృణీకరించినవారిని, నీచులను, ఎన్నికలేని వారిని దేవుడు ఏర్పాటు చేసుకొన్నాడు." అనే ఈ వచనాలు చూపుచున్నారు. కాని వాటిని జాగ్రత్తగా చదివితే ఆనాటి జ్ఞానులైన వారిని సిగ్గుపరుచుకొనుటకు **(చదువురాని వారిని అనలేదు అపోస్తులలో చాలామంది చదువువచ్చినవారే ఎందుకంటే వారు సువార్తలు, పత్రికలు వ్రాశారు గదా!)** ఎన్నికలేని వారిని, వెర్రివారిని, బలహీనులను, లోకంలో నీచులుగా ఎంచబడినవారు, తృణీకరించబడినవారిని ఎంచుకొనియున్నాడు అని వ్రాయించాడు. కాని ముందుముందుగూడా ఇలాంటి వారినే ఎంచుకొంటాను అని మాత్రం వ్రాయించలేదని ముందుగా గ్రహించాలి.

క్రీస్తుతర్వాత దేవుడు సర్వసత్యాన్ని ప్రకటించుటకు సకల శాస్త్ర ప్రవీణుడైన పౌలుగారిని ఆ తర్వాత పౌలుద్వారా వైద్యుడైన, విద్యావంతుడైన లూకాను, తిమోతిని, తీతును ఇంకా చాలామందిని ఎంచుకొన్నాడని ఈ దొంగ బోధకులు మరిచిపోతున్నారు. ఇపుడైతే బలహీనుల్ని ఎంచుకోవచ్చు, బలవంతుల్ని ఎన్నుకోవచ్చు, ధనవంతున్ని, దౌర్భాగ్యుడిని కూడా ఎన్నుకోవచ్చు. ఎవరినైనా ఎన్నుకోవచ్చును గదా! ఇపుడు దేవుడికి అందరూ కావాలి కదా అని చాలామంది అనవచ్చును. ఇది సత్యమేకాదనను అయినా చదువులేనివారిని ఎన్నుకొంటానని మాత్రం ఎక్కడా చెప్పలేదు. పైగా **2పేతురు 3:15-17లో విద్యావిహీనులే దేవుని వాక్యాన్ని వక్రీకరించెదరు అంటున్నాడంటే ఎట్టి పరిస్థితులోనైనా చదువులేనివాడు అసలు నేడు బైబిల్‌ను బోధించకూడదు అన్నమాట.** ఇంత ఖచ్చితంగా ఆనాడే ఎందుకు వ్రాయించాడు. అంటే రాబోయే కాలంలో వచ్చే తప్పుడు బోధలను తన పిల్లలైన వారు ఎదిరించాలి అంటే వ్రాయబడిన గ్రంధములను చాలా జాగ్రత్తగా చదవగలగాలి అని దేవుడు ముందుగానే చెబుతున్నాడు **"ప్రియులారా మనకందరి కలిగెడు రక్షణను గూర్చి మీకు వ్రాయవలెనని విశేషాక్తి గలవాడనై ప్రయత్నపడుచుండగా, పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును**

**వేడుకొనుచూ మీకు వ్రాయవలసివచ్చెను"** (యూదా3) కాబట్టి ప్రియులారా! చదువురాని వారెవరైనా మీవాళ్ళలో ఉంటే వారికి త్వరగా చదువు నేర్పించండి అని ప్రభువు పక్షమున మిమ్మును బ్రతిమిలాడుకొనుచున్నాను. చెప్పేవారికి, వినేవారికి కూడా చదువు వచ్చి తీరాలి. ఎందుకనగా అలా విన్న వారే మరోచోట బైబిల్‌ను బట్టి చెప్పాలి గదా! తప్పును విన్నాక అసలైన సత్యము ఎలా చెప్పగలరో ఒకసారి ఆలోచనచేయండి. మాయా బోధకుల మాటలు వినకండి, వాటినే మళ్ళీ చెప్పకండి. బైబిల్‌లోని తర్జుమా, ప్రింట్ తప్పులను సరిదిద్దాలన్నా చదువుకోవాలి **"దైవజనుడుసన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనమును, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజకరమైయున్నది"** (2తిమోతి 3:16,17).

చదువు వచ్చిన వారికి కూడా ఎంత చదివినా ఎన్నిసార్లు చదివినా కూడా బైబిల్ సంగతులు అస్సలు అర్థంకావటం లేదుగదా! చదువుకొన్న (MA.,B.Ed., M.Phil, MBBS, M.Tech,) అనేకమంది లెక్చర్లతో సహా ఎంతోమంది తప్పుడు బోధనే బోధిస్తున్నారుగదా! ఇంకా పేరెన్నికగల క్రైస్తవవేదాంత కళాశాలలోని బోధలో (B.Th., M.Th, B.D., D.D....) ప్రవీణులైన వారే ఎక్కువమంది ఉన్నారు గాని బైబిల్‌ప్రశ్నలకు బైబిలే సమాధానం అనే ఆలోచనతో బైబిల్ చదివే విధానంలోలేరు. మరి ఎలా చదవాలి? అన్న దానిని గూడా బైబిల్ ముందుగానే చెప్పింది. **మీకు కలుగు కృపనుగూర్చి ప్రవచించిన ప్రవక్తలు ఈ రక్షణను గూర్చి పరిశీలించుచూ తమయందున్న క్రీస్తుఆత్మ క్రీస్తు విషయమైన శ్రమలను గూర్చియూ వాటి తరువాత కలుగబోవు మహిమలను గూర్చియు ముందుగా సాక్ష్యమిచ్చునపుడు ఆ ఆత్మఏకాలమును, ఎట్టి కాలమును సూచించుచూ వచ్చెనో దానిని విచారించి పరిశోధించిరి (1పేతురు 1:10-11)**

అనగా దేవుడే కాలాన్నిబట్టి బైబిల్‌ను పరిశీలించి, పరిశోధించి చదవమంటున్నాడు. అనగా ఆ వాక్యము వ్రాయబడినకాలము, సందర్భము, అది ఎవరికొరకు వ్రాయబడింది? ఎప్పుడు నెరవేరుతుంది? అనే ఆలోచనలతో చదవాలి. అప్పుడే బైబిల్ చాలా బాగా అర్థం అవుతుంది అంటున్నాడు దేవుడు. ఆనాటి ప్రవక్తలు,

అపోస్తలులు, శిష్యులు వారి లేఖనాలను అలాగే చదివారని చెప్పుచున్నాడు. ముఖ్యంగా పాత నిబంధన కేవలం ఇశ్రాయేలీయులకు మాత్రమే ఇవ్వబడినదని, కొత్తనిబంధన క్రీస్తుతర్వాత సర్వలోకానికి ఇవ్వబడిందని గుర్తించుకోవాలి. ఉదా॥ మన చేతుల్లో ఉన్న బైబిల్‌లో **"కన్యక గర్భవతియై కుమారుని కనును"** (యెషయా 7:14) అని ఉంది. బైబిల్‌లో ఉందికదా అని ఈ వాక్యంతో దేవుడు నాతో కూడా ఇప్పుడు మాట్లాడాడని నేడు ఓ కన్యక గర్భవతియై పరిశుద్ధాత్మ వలననే ఇది జరిగిందంటే ఎలా ఉంటుందో ఆలోచించండి. ఆ ప్రవచనం 2000సం॥ క్రితమేకన్య మరియమ్మ విషయంలో **బెత్లెహేములో** ఒకసారి నెరవేరింది. అది మళ్ళీ మళ్ళీ నెరవేరదు అని గుర్తించుకోవాలి. బైబిల్‌లోని **"అంతట ఆయన–మోషే ధర్మ శాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేరవలెనని నేను మీ యొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటలు నెరవేరినవని వారితో చెప్పెను".** (లూకా 24:44)

**అలాగే ప్రాణానికి ప్రాణం, కంటికి కన్ను, పంటికి పన్ను, చేతికి చేయి, కాలుకి కాలు, వాతకివాత, దెబ్బకుదెబ్బయు నియమింపవలెను అని (నిర్గమా 21:24–25లో)** ఉంది. అయితే యేసుక్రీస్తు కంటికి కన్ను పంటికి పన్ను అని చెప్పబడిన మాట మీరు విన్నారుకదా! నేను **మీతో చెప్పునదేమనగా దుష్టుని ఎదిరింపక నీ కుడి చెంప మీద కొట్టువాని వైపునకు నీయెడమ చెంపకూడా త్రిప్పుము (మత్తయి 5:38–39) అన్నాడు**. ఈ రెండు వాక్యాలు బైబిల్‌లోనే ఉన్నాయి. ఇపుడు ఏది మనం తీసుకోవాలి. పాతనిబంధనలోని చాలా వాటిని ఆనాడే దేవుడే క్రీస్తుద్వారా కొండమీద ప్రసంగంలో మార్చేసాడు. అనగా ఆకాలము వారికి ఇచ్చిన ఆజ్ఞలువేరు ఈ కాలంలో ఉన్న వారికి ఆజ్ఞలు వేరు అని జాగ్రత్తగా చదివితేనే అద్భుతంగా అర్థం అవుతుంది. ఇంకా ఇలాంటివి ఎన్నో చెప్పవచ్చు. మరో కొత్తనిబంధన పుస్తకంగా వ్రాయవచ్చు. ప్రస్తుతం ఇది అర్థమైతే చాలు.

ఈనాడు చదువురాని జనం ఎలా మోసపోతున్నారో మరో చక్కని ఉదా॥ చేత బైబిల్‌ను మీతో చదించాలని ఆశిస్తున్నాను. ఈరోజు కొందరు బోధకులు తమ మీటింగ్స్ కరపత్రాలలో ఒక మూల వాక్యము వ్రాయించుచున్నారు. "గ్రుడ్డివారు చూపుపొందుచున్నారు, కుంటివారు నడుస్తున్నారు, మూగవారు మాట్లాడుతున్నారు,

బీదలకు సువార్త ప్రకటించబడుతున్నది...” **(యెషయా 61:1-3)** అని వ్రాసుకొని ఇందుకే **దేవుడు నన్ను** అభిషేకించి తన సేవలో బలముగా వాడుకుంటున్నాడు, నా ద్వారా ఇవన్నీ చేయిస్తున్నాడు అని ప్రకటిస్తున్నారు. ఇవి నమ్మిన చదువురాని వారు, **చదువొచ్చినా చదివే విధానం తెలియని అనేకులు** గుడ్డిగా నమ్మి వారివెంట పరుగెడుతున్నారు. ఇంతకీ పై వచనాలు ఎవరిని గూర్చి దేవుడు వ్రాయించాడు అనియు అవి ఎప్పుడు నెరవేరినాయి?అవి ఏకాలానికి సంబంధించినవి అని విచారించి పరిశోదిద్దాం.

యెషయా గ్రంథం వ్రాసింది యెషయా అయినా పలికించింది లేక పలికింది దేవుని ఆత్మద్వారా అని మరువకూడదు. యెషయా 42:1-4వచనాలలో యేసును గూర్చి ఇశ్రాయేలీయులతో మాట్లాడిన దేవుడు **“ఇదిగో నేను ఆదుకొను నా సేవకుడు. నేను ఏర్పరచుకొనివాడు, నా ప్రాణమునకు ప్రియుడు. అతనియందు నా ఆత్మను ఉంచియున్నాను. అతడు అన్యజనులకు న్యాయము కనపరుచును. అతడు కేకలు వేయడు, అరువడు, తన కంఠస్వరము వీధిలో వినబడనియ్యడు. నలిగిన రెల్లును అతడు విడువడు. మక మకలాడుచున్న జునుపనార వత్తిని ఆర్పడు. అతడు సత్యముననుసరించి న్యాయము కనుపరుచును. భూలోకమున న్యాయము స్థాపించువరకు అతడు మందగిలడు, నలుగుడుపడడు, ద్వీపములు అతని బోధకొరకు కనిపెట్టును”** 5-7వ వచనంలో డైరెక్టుగా యేసుతోనే **“నిన్ను పిలిచి నీచేయిపట్టుకున్నాను”** అంటున్నాడు. ఇది యేసుతో పలికిందని మీరెలా చెప్పగలిగారు అనడిగితే ప్రభువు శిలువలో “నాదేవా! నాదేవా! నాచేయి ఎందుకు విడిచావన్నది **(కీర్తన 20:1, మత్తయి 27:46)** జ్ఞాపకం చేసుకోవాలిగా మరి. ఆ తర్వాత జాగ్రత్తగా బైబిల్‌లోని **యెషయా 61:1-3** వచనాలు చదివితే ఇక్కడ మాట్లాడింది యెషయాగాదు, దేవుడూకాదు, పరిశుద్ధాత్మకూడా కాదు, డైరెక్టుగా యేసే మాట్లాడాడు. ఇదెలా అంటే మనం **లూకా సువార్త 4:17-21** వరకు ఈనాడు చదివితే ఆనాడు యెషయా ద్వారా మాట్లాడిన వాక్యమైన యేసుకే ఇక్కడికి (భూలోకానికి) శరీరధారియై వచ్చాక సమాజమందిరంలో చదువడానికి ఆయన చేతికి అదే లేఖనభాగంరాగా దానిని చదివి మీ వినికిడిలో ఈ లేఖనం ఇప్పుడే నెరవేరింది అంటున్నాడు యేసు.

అనగా ఆ వాక్యం పాతనిబంధనలో నా గూర్చి వ్రాయబడిన ప్రవచనం. ఇపుడు దానినే నేను వచ్చి నెరవేర్చాను అన్నాడు. ఒకసారి నెరవేర్చిన ప్రవచనం మళ్ళీమళ్ళీ నెరవేరదు కదా. **మత్తయిసువార్త 11:5-6**లో ఇదే వాక్యాలను అనుమానించిన యోహాను అతని శిష్యులతో చెపుతూ ఈరోజుల్లో ఇవినేనే చేస్తున్నాను, ఆలేఖనం నాగూర్చే వ్రాయబడింది, ఇప్పటికే అవి జరుగుతున్నాయి. అప్పుడే నా విషయమై అభ్యంతరపడని వాడు ధన్యుడు అని అన్నాడంటే ఈ కాలంలో ఈ వాక్యాన్ని ఏ నరుడు లేక క్రైస్తవుడు ఈ వచనం ద్వారా దేవుడు నాతో మాట్లాడాడని లేక ఇవి నాగురించి వ్రాయబడినవి అని అన్నాడో వాడు చదువురాక, చదువువచ్చినా చదివే విధానం తెలియక, ఏవడో చెప్పింది విని అదే నిజమని నమ్మి సాతాను బోధలో ఉన్నాడని అర్ధం. ఇక అలాంటివారి పరిస్థితి తెలియక వారి బోధను గుడ్డిగా నమ్మి వెంబడిస్తూ జీవిస్తున్న అమాయక క్రైస్తవుల స్థితి ఇంకా ఎంత భయంకరమో ఆలోచించండి. ఇ

టికే చాలా ఉదా॥ఇచ్చాను. ఇక ఆలస్యం చేయక అసలు విషయమైన దేవ ని “ఆరాధన” లోనికి వెళదాం. ఈనాడు ప్రతీ క్రైస్తవుడి మనసులో “ఆరాధన” మరి ుఖ దాని క్రమం యొక్క అర్ధం తెలియకపోయినా ఆ పదం వారి నరనరాన జీర్ణించుకొనిపోయింది. దాదాపు 1940సం॥రాలుగా మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిల్లుతున్న ఈ తప్పుడు బోధలను “తలక్రిందులు చేయాలంటే అసలైన దేవుని వాక్యాన్ని మీచేత ఆత్మద్వారా పరిశోధనాత్మకంగా ఇంతవరకు చదివించాను. ఇప్పటికైనా పైన వ్రాయబడిన సంగతులు అర్ధంఅయితేనే ఇకముందు రాబోయే సంగతులు అర్ధం అవుతాయి. ఇంకా సంపూర్ణంగా అర్ధంకావాలంటే ముందు మన సంఘాలలో ఉన్న ఆరాధనా క్రమాలనుగూర్చి కూడా ఒకసారి పరిశీలిద్దాం. ఇదంతా నేను పర్సనల్‌గా వెళ్ళి చాలా చర్చీలు వారి ఆరాధనలు చూసిన అనుభవంతో వ్రాస్తున్నాను. నేను వినని, నేను వెళ్లనివి, చూడనివి చాలా చర్చీలు, వారి క్రమాలు ఉండి ఉండవచ్చు, ఉదా॥ కొన్ని ముఖ్యమైన వాటినే వ్రాయుచున్నాను. మీరు కూడా మీ, మీ చర్చీలలో ఉన్న క్రమాలను ఒకసారి జ్ఞాపకం చేసుకోండి. ఇది విమర్శకాదు మనకు మనమే పెట్టుకొంటున్న ఆత్మీయ పరిశోధన !

6

# నేటి సంఘాల ఆరాధన పద్ధతులు

ప్రస్తుత క్రైస్తవ సమాజంలో చాలా దేశాలలో మెజారిటీ క్రైస్తవులు ఆదివారంను ఆరాధన దినంగా ఎంచుకొన్నారు. అయితే మరికొందరు ఇది బైబిల్ ప్రకారం తప్పు, ఆజ్ఞల ప్రకారం ఏడవదినం అనగా శనివారమే కరెక్టుఅని శనివారంనాడు ఆరాధించే వారున్నారు. మరికొందరేమో ఈరెండు తప్పే మనకు వీలున్నప్పుడు వారంలో ఏరోజైనా పర్వాలేదు అని సోమవారం మరియు శుక్రవారం కూడుకొంటున్నారు. అంటే ఆరాధించే దినం నుండే మనకు భిన్నాభిప్రాయం కలదు అని మరిచిపోకండి. ఇక ఈ క్రమాలు లేక పద్ధతులను గూర్చి చూస్తే చాలా విచిత్రంగా ఉంటుంది.

**1. రోమన్‌కాథలిక్ సమాజం :** వీరు ముందుగానే ముద్రించిన ప్రసంగం, రెండవ ప్రసంగం, జపం, పాటలు, కానుకలు, రొట్టె, ద్రాక్షారసం, ఆశీర్వాదం, చివరిగా ఫాదర్ చెవిలో భక్తులు ఆవారం చేసిన పాపాలు, గూర్చి చెప్పడం, ఆశీర్వాదం ఇంటికెళ్ళడం. ఈమధ్యనే కొంచెం బైబిల్‌చదివించడం, ప్రసంగించడం మొ॥వి చేస్తున్నారు. నేడు చాలా వరకు వీరిలో చాలా మర్పువస్తున్నది.

**2. ప్రొటెస్టెంట్ సమాజం :(ఎ)** ఇందులో కొన్ని పెద్దపెద్ద బైబిల్‌ను గ్రూపులవారికి సం॥అంతా చదివి ఎలా, ఏ వాక్యాలతో ఏరోజు వారి సంఘాలన్నిటిలో ఆరాధించాలో చెప్పే ఒక పుస్తకం ఉంటుంది. దాంట్లోనే ఉన్న జపం, పాపం ఒప్పుకోలు, పాతనిబంధన, కొత్తనిబంధన, సువార్తపాఠాలుచదవడం, పాటలు పాడటం,ప్రసంగంవినడం, కానుకలుఎత్తడం, రెడీమేడ్ రొట్టెద్రాక్షారసం, తీసుకొని ప్రార్థన ఆశీర్వాదం, ఆమేన్అని ఇంటికెళ్ళడం.

(బి) మరికొన్ని ప్రొటెస్టెంటు గ్రూపులవారు ముందుగా పాటలు తర్వాత కీర్తనలు ఉత్తర ప్రత్యుత్తరరీతిలో చదివించి దానిమీద ప్రసంగించి, ఆ తర్వాత కానుకలు ఎత్తి, ఆ తర్వాత ముఖ్య ప్రసంగం చేయడం ఆ తర్వాత ఆశీర్వాదం-గీతం, నెలలో మొదటివారమో, చివరి వారమో ఆరాధనలో ముందుగా గాని, వెనుకగాని, ప్రభువుబల్ల ఆరాధన పేరుతో సిద్ధపడిన వారు మాత్రమే ఆచరిస్తారు. ఆతర్వాత పరలోకప్రార్థన ఆశీర్వాదం, ఆమేన్ అని ఇంటికెళ్ళడం.

(సి) పైన పాతవాటిలోనుండే చీలిపోయి, ఉజ్జీవం పేరుతో ఆరాధన , మధ్యలో ప్రత్యేకస్తుతి చెల్లిద్దాం అని పాటలతో అందరినీ లేపి డాన్సులు, ఎగురుట, ఒళ్ళుమీద అనగా బట్టలమీద గూడా ద్యాసలేకుండా ఎవరికీ అర్ధంగాని భాషలతో, వాయిద్యాల హోరులో ఓ రకమైన ఉన్మాదస్థితిలోకి వెళతారు. అయితే వాయిద్యాలు, డ్రమ్ములు ఆగితే అన్ని ఆరాధనలు ఆగిపోతాయి. మిగతా క్రమం అంతా మామూలే ఆఖరున పాస్టర్‌గారి పిలుపు, చేతులెత్తుట, స్వస్థత కోసం ప్రత్యేకంగా ప్రార్థన, ఆశీర్వాదం, ఆమేన్ అనడం ఇంటికెళ్ళడం. ఇదోక వింత తంతుగా ఉంటుంది.

(డి) ఇంకొక శరీరానుసారులు పరిశుద్దత పేరుతో, తగ్గింపు అని క్రింద కూర్చుని మొదటి ప్రసంగం తర్వాత ప్రత్యేకంగా స్తుతి ఆరాధన పేరుతో వచ్చిన వారందరితో ప్రార్దన చేయించి (మధ్యలో కొందరు తమవంతు వచ్చేదాక నిద్రపోయినాసరే) తర్వాత రెండవ ప్రసంగం. ఆ తర్వాత మూడవ ప్రసంగం ఇలా ఎక్కువసేపు మందిరంలోనే గడపాలనే నియమంతో ఉండి, కానుకలు, బల్లఆరాధన, ఆమేన్, అని ఇంటికెళ్ళిపోతారు. దీనిని ఎవరైనా అతిక్రమిస్తే ఆ సేవకుడు వచ్చేవారం గతవారం క్రమంపాటించనందుకు వారిని తిట్లతో ప్రసంగం చేస్తాడు.

(ఇ) ఇంకొక సహోదరుల గుంపు ఆడవారు మాత్రం సంఘములో మౌనంగా ఉండి ఆరాధించాలని, ఆరాధనలో వాయిద్యాలు అసలు వాడకూడదని, చప్పట్లు కూడా కొట్టొద్దని కొందరు, మరికొందరేమో మరో రూల్స్ ఇలా ఎవరికివారు, వారికి నచ్చిన విదానంలో తమ తమ ఆరాధనలు చేసుకుంటున్నారు. అలాగే చేసుకొన్నా బాగుండేది కాని మాదే కరెక్టు పద్దతి, అవతలవారిది ఖచ్చితంగా తప్పు ఆసంఘంలో క్రమం సరిగ్గా లేదు, ఉజ్జీవంలేదు, అందులో ఉంటే పైకి ఎత్తబడరు, మా సంఘంలోనికి వస్తేనే పరలోకానికి ఎత్తబడతారు అని అంటారు. **ఇదే అన్నింటికన్నా భయంకరమైన విషయం. దేవుడొక్కడే , ఆత్మ ఒక్కటే, ఆయనను చేరే మార్గం కూడా ఒక్కటేనని చెప్పే మనమే ఇన్ని భిన్నమైన పద్ధతులలో దేవుని యొద్దకు వెళుతున్నామే అనే కనీసజ్ఞానం కరువైంది. మరికొందరు ప్రత్యేకంగా ఉపవాస ఆరాధనలు, అభిషేక ఆరాధనలు, సంగీత ఆరాధనలు అని కొత్త కొత్త పేర్లతో సభలు జరిగించి సంతోషపడుతున్నారు. కాని అవి వాక్యానుసారమా? కాదా? అని ఆలోచించడములేదు.**

అంతేకాకుండా వీరిలో కొందరు ప్రతీ ఆదివారం నాడు ప్రభుబల్ల అనో, ప్రభురాత్రి భోజన సంస్కారం అనో, బల్లఆరాధననో ఆచరిస్తే, కొందరు నెలలో మొదటి ఆదివారం మరియు ఆఖరు ఆదివారం ఆచరిస్తారు. మరికొందరు నెలకు ఒక్కసారే ఆచరిస్తారు. ఇంకా కొందరు మాత్రం ప్రభువు అప్పగింపబడిన రాత్రి గాబట్టి సం॥నికి ఒక్కసారి అనగా శుభ శుక్రవారం ముందు రాత్రి మాత్రమే ఆచరిస్తారు. అలాగే ఒకడు వాయిద్యాలు, వాయించకూడదంటాడు, వాయిద్యాలు తప్పకుండా ఉండి తీరాలంటాడు మరొకడు, ఆడవాళ్ళువాక్యం చెప్పకూడదని మరొకడు, ఇలా భయంకరమైన మానసిక ఆత్మరోగంతో చాలా సంఘాలవారు కుళ్ళిపోతున్నారు. ప్రతీవారు మాదే కరెక్టు అనడానికి బైబిల్ నుండి ఏదోక రిఫరెన్సు చూపించడం గొప్ప ఆశ్చర్యం. ఇలా ఎవరిష్టమొచ్చినట్లు వారు చేస్తూమేం బాగా ఆరాధించామంటే, మేం ఇంకా చాలా బాగా ఆరాధించామని సంబరపడి పోతున్నారు. **ఆదివారం ఆరాధనకు రాకపోతే నరకానికి పోతారని ప్రసంగించిన అమాయకులైన వారిని చాలా మందినికూడా చూశాను.**

అలాగే ఆరోజు దేవునికివ్వకపోతే ఆశీర్వాదములరావని అదీ చిల్లరనాణెములు కాదు శబ్దముచేయని నోట్లు మాత్రమే వేయాలని చెప్పేవాడు

మరొకడు. ఇంకొందరు ఆరాధనకు రాకపోయినా ఫర్వాలేదుకాని నెలకానుక, మొక్కుబడి కానుక పంపితే చాలు దేవుడు వారిని బహుగా ఆశీర్వదిస్తాడని చెబుతున్నారు. ఏదోకారణం వల్ల ఓ ఆదివారం రాలేకపోయినా లేదా క్రమాన్ని సరిగ్గా పాటించకపోయినా ఆవారం అంతా తెగ బాధపడిపోయే భక్తులు కూడా చాలా మంది ఉన్నారు. దేవుని సన్నిధికి లేదా మందిరానికి పరిశుద్ధంగా రండి అంటే శరీర పరిశుద్ధతను గూర్చి ఆలోచిస్తూ స్నానం చేయలేదనో, ఉతికిన బట్టలు లేవనో, ఉతికినా ఇస్త్రీచేయలేదనో అనుకొని అవన్నీ చేసుకుని నీట్‌గా బయలుదేరి చర్చిలో సేవకుడు /పాస్టర్‌గారు ఆశీర్వాదం , ఆమేన్ అనే సరికి వచ్చే ప్రబుద్ధులు కోకొల్లలు, ఆరాధనను టైంకి ముగించాలని  చెప్పి ఐదునిముషాలు లేటైతే నానా హైరానా పడిపోయి అయిపోగానే బయటికి వచ్చాక మాత్రం గంటలకొద్దీ ముసలమ్మ ముచ్చట్లు, పనికిమాలిన రాజకీయాలు చేసే దౌర్భాగ్యులు కూడా చాలా మందే ఉన్నారీ రోజుల్లో.

ఇంతకీ ఈ సంఘాలన్నీ చేస్తున్న ఆరాధనా క్రమములలో ఏది సరియైనదని ఆలోచిస్తే బైబిల్‌ప్రకారం వీటిలో ఏది సరైనదికాదు. ఎందుకంటే **యేసుబోధలోని క్రమంలో నేడు మన సంఘాల క్రమము ఒక్కటి కూడా  బైబిల్‌లో లేదు.** ఇది వినగానే మన గుండెలు ఝల్లుమనవచ్చు. కొందరు ఒప్పుకోకపోవచ్చు, కానీ ఇదే అక్షరాలా 100% వాస్తవం నాకు ఏదో ఒక సంఘం మీద ప్రేమగాని-ద్వేషంగాని లేదు లేదా ఏదో ఒక సంఘం లేదా సంస్థ మెప్పుకోసం నేను దీనిని వ్రాయడం లేదు. కాని సార్వత్రిక సంఘంలోని ప్రతీ వ్యక్తిని దేవుని యొద్దకు చేర్చాలనే తపనతో వ్రాయుచున్నాను. ఛేదైన వాస్తవాన్ని లేక మందును స్వీకరించడానికి మనకుగుండె ధైర్యం, మంచి మనస్సు కావాలి. ఇన్ని సం॥రాల నుండి ఎంతో మంది గొప్పగొప్ప భక్తులు  దేవుని పిలుపుతో, ఆత్మ నడిపింపుతో సంఘం ప్రత్యక్షత, వాక్య వాగ్ధానంతో, సంపూర్ణ సమర్పణతో, ఎన్నో సంఘాలను కట్టిన వారు కూడా చేస్తున్న ఆరాధనలన్నీ తప్పంటావా? అని నన్ను తిట్టి నేను వ్రాస్తున్న దీనిని అనేకులు ఒప్పుకోకపోవచ్చు.

నిజానికి ఈ పుస్తకం యొక్క టైటిల్ చూస్తేనే ఒళ్ళుమండినవాళ్ళు చాలా మంది ఉండి ఉంటారు. కాని నేను ఈ పుస్తకం పేరు కూడా వాక్యాన్ని ఆధారం చేసుకుని పెట్టాను. **రక్షణ పొందువారు కొద్దిమందేనా? (లూకా 13:23) అలాగే నీతిమంతుడే రక్షింపబడుట దుర్లభమైతే భక్తిహీనుడు పాపియు ఎక్కడ నిలుచును**

**(1పేతురు 4:17-18).** నూతన నిబంధనలొ క్రీస్తు గాని, అపోస్తలులుగాని, నాడు వారు నేడు మనం చేస్తున్న ఈనాటి ఆరాధనను సమర్థించలేదుకదా? నాటి ఇశ్రాయేలీయులతో కలిపి మనల్ని కూడా తిట్టినట్లుగా ఉంది. మనకు ఎప్పుడు బైబిల్‌లోని బంగారు వాక్యాలే కనబడుతాయిగాని మన బ్రతుకును మార్చే హెచ్చరికలు అస్సలు కనపడవు. కనబడ్డా మనసొప్పక దాటేస్తాము. ఇది సాతాను మాయ అని అర్థంగాని అహంభావము. బైబిల్‌లోని **1యోహాను 1:15,16** చదవండి.

నేటి ఈ అస్తవ్యస్త క్రమాలను ముందే ఎరిగిన దేవుడు క్రీస్తు పూర్వం యెషయా గ్రంథంలో ఇశ్రాయేలీయులను హెచ్చరించిన మాటలను మళ్ళీనూతన నిబంధనలో మనకకోసం కూడా వ్రాయించాడు. మీ చెంతనున్న బైబిల్‌లోని **మార్కుసువార్త 7:6-9, 13**వరకు.

**ఈ ప్రజలు పెదవులతో నన్ను ఘనపరచుదురుగాని,**
**వారి హృదయం నాకు దూరముగా ఉన్నది,**
**వారు, మానవులు కల్పించిన పద్ధతులు దేవోపదేశములని**
**బోధించుచు నన్ను వ్యర్థముగా ఆరాధించుదురు**

అని వ్రాయబడినట్లు **వేషధారులైన మిమ్మును గూర్చి** యెషయా ప్రవచించినది సరియే. **“మీరు దేవుని ఆజ్ఞను విడిచిపెట్టి మనుష్యుల పారంపర్యాచారములను గైకొనుచున్నారు. మరియు ఆయన మీరు మీ పారంపర్యాచారములను గైకొనుటకు దేవుని ఆజ్ఞను బొత్తిగా నిరాకరించుదురు” (మార్కు 7:6-9).** నేడు ప్రతి సంఘంలోని ఆరాధన పద్ధతులను గమనిస్తేదాని వ్యవస్థాపకుడో లేక పోప్‌గారో, బిషప్పుగారో, పెద్దమనుష్యులో పెట్టిన క్రమాన్ని పాటిస్తున్నారే తప్ప ఇది వాక్య ప్రకారం నిజమైనదేనా? అని ఎవరు ఆలోచించడం లేదు. వాక్యాన్ని తెలిసిన వాళ్ళెవరైనా ప్రేమతో వారిని సరిదిద్దాలనుకుని, ఎందుకండీ ఇలా చేస్తున్నారు ఇది వాక్యంలో లేదుగదా అని అంటే వారేమంటారో తెలుసా?

మా చర్చి / సంఘం స్థాపించినప్పటి నుండి తరతరాలుగా  ఈ పద్ధతినే ఆచరిస్తున్నాం. ఇప్పుడు మధ్యలో మీరెవరు మాకు చెప్పటానికి? మాకు కూడా బైబిల్‌బాగా తెలుసు, మా తాత రెవరెండు, మా ముత్తాత బిషప్పు, గుడ్డొచ్చి పిల్లనెక్కిరించిందనే సామెత చెబుతారు.  అయినా బైబిల్‌లో ఎన్నోఉన్నా అన్నీ మనం

చేయగలమా అండీ, బైబిల్ అంతా నెరవేర్చడం మనకసాధ్యం, ఏదో అప్పుడప్పుడు కొన్ని చూసి చూడనట్లు ప్రక్కన పెట్టాలని మనకే హితబోధ చేస్తారు. గట్టిగా వాదిస్తే, మీ దిక్కున్నచోట్లో చెప్పుకోండి అని గద్దిస్తారు. ఈ విషయం దేవుడు ముందే వ్రాయించినా మన కళ్ళకు గుడ్డితనం వచ్చేసింది. ఈమధ్య కాలంలో విదేశాల నుండి వచ్చిన వాడి డబ్బులకాశపడి వాడి బుర్రలో తట్టిన ప్రతీపనికిమాలిన ఆలోచనలను సిద్ధాంతాల ముసుగులో ఎంత చెత్తగా చెప్పినా వాడికే వంతపాట పాడుచున్నారు. నేడు మన భారతదేశ క్రైస్తవులు చెడిపోవడానికి కూడా కారణం ఈ విదేశీ డబ్బేనని ఖచ్చితంగా చెప్పవచ్చును.

దేవుని వాక్యాన్నిబట్టి ఆలోచిస్తే నేడు కొన్ని వేల శాఖలకు పైగా, మరియు దాదాపు లక్షల్లో సంస్థలుగా అవతారమెత్తిన ఈ సంఘాలు చేస్తున్న ఆరాధన మరియు ఆరాధన క్రమములు లేక పద్దతులు అన్నీ పై వాక్యప్రకారంగా వ్యర్ధమైనవే అని దేవుడే అన్నమాట. అవును ఇది బైబిల్లో ఉన్నమాటే కదా! దేవుని వాక్యం ఎప్పుడు తప్పుచెప్పదు. మరియు ఎన్నటికి అది నిరర్ధకము కానేరదు కదా! నిజంగా ఎంత భయంకరమైన దయనీయ స్థితి నేటి క్రైస్తవులది. మాకే నిజమైన దేవుడు తెలుసు, మేమే నిజమైన ఆరాధికులం అనుకుంటున్న వారి వారి స్థితిని తలచుకొంటే నా గుండె బాధతో బరువెక్కుతుంది. చాలా వేదన కలుగుతుంది. మరి ఎలాగయ్యా! తండ్రీ? దేవుడా! నిన్ను నిజంగా ఆరాధించే విధానమేది? అని ఆయన ఆత్మతో నే చదివి 1కొరింథీ 2:1–6 అనే వాక్యాన్ని జాగ్రత్తగా పరిశోధిస్తున్నపుడు, ఆ వాక్యమైన దేవుడే ఈ భూమి మీదకు మనిషిగా వచ్చి స్వయంగా మాట్లాడిన మాటలు ఈ బైబిల్‌లోనే కనిపించాయి.

7

## నిజమైన ఆరాధన పద్ధతి

శరీరధారియైన యేసు తన పరిచర్యలో ఒకనాడు సమరయ స్త్రీతో ఇట్లనెను "అమ్మా ఒక కాలము వచ్చుచున్నది. ఆ కాలమందు ఈ పర్వతము మీదైనను, యెరూషలేములో నైనను మీరు తండ్రిని ఆరాధింపరు. నా మాట నమ్ముము. మీరు మీకు తెలియని దానిని ఆరాధించువారు. మేము మాకు తెలిసిన దానిని ఆరాధించువారము. రక్షణ యూదులలో నుండియే కలుగుచున్నది. అయితే యథార్థముగా ఆరాధించు వారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించు కాలము వచ్చుచున్నది. అది ఇప్పుడు వచ్చేయున్నది. తన్ను (నన్నుకాదు–నా తండ్రియైన దేవునికి) ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు. ఆయనను ఆరాధించు వారు ఆత్మతోను – సత్యముతోను ఆరాధింపవలెను" **(యోహాను 4:21–24)**లో ప్రభువు పలికిన మాటలను జాగ్రత్తగా ఆలోచిస్తే.

1) మొదటి నిబంధన కాలంలో ఉన్న ఆరాధనపద్ధతిని, స్థలాన్ని (దేవాలయం లేక సియోనుకొండ ఇంకా చాలా పేర్లతో కూడిన కొండలు లేక పర్వతాలు, స్థలాలు) తీసివేస్తున్నట్లు కనపడింది. ఎందుకంటే ఆ రోజుల్లో దేవుని ధర్మశాస్త్రాన్ని చదివి, పొగిడి ఆమేన్ అంటే స్తుతించినట్లే మరియు ఒక దినం మందిరం లేదా దేవాలయంలో ఉంటే వేయి దినాలు ఉన్నట్లే అవన్నియు గతించి పోయే కాలం వచ్చింది అని ఆనాడే చెప్పాడు.

2) ఆనాటికి వారికే తెలియని దానిని ఆరాధిస్తున్నారని చెప్పిన యేసు మేము – మాకు తెలిసిన దానిని ఆరాధిస్తున్నాం అంటున్నాడు అంటే. యేసు కూడా మనలాగే దేవునిని ఆరాధించే దేవుని ప్రియ కుమారుడని, ఆరాధన అంటే మాకు (అనగా క్రీస్తుతో ఇంకొకరు లేదా అంతకన్నా ఎక్కువ మందికి) బాగా తెలుసు అన్నాడు. అంటే ఆ విధానమే మనకు కావాలిప్పుడు . మున్ముందు మనం దీనినే పరిశోధించబోతున్నాం.

3) యదార్ధముగా అనగా హృదయపూర్వకంగా ఆరాధించేవారు (ఎ) ఆత్మతోను, (బి) సత్యముతోనూ దేవునిని ఆరాధించండి అని చెబుతున్నాడు అదే దేవుని కోరిక అంటున్నాడు. నన్ను (యేసనే నన్ను) ఆరాధించ వద్దు అని కూడా అంటున్నాడు. అది ఇప్పటి కాలము నుండే ఆరంభమయ్యింది అంటే నా తోటే ఆరంభం అయింది అంటున్నాడు. అది తెలియాలంటే దీనిని పరిశోధించినప్పుడే అద్భుతంగా ఉంటుంది. ఇదే అసలుసిసలైన ఆరాధన క్రమము అని ఇంకా వేరే చెప్పాలా?

4) అదే విధంగా ఇక్కడ సమయాన్ని గురించి అసలు ప్రస్తావనే లేదు. అనగా ఏ దినము ఆరాధించాలి, దినమునకు ఎన్నిసార్లు ఆరాధించాలి అని కూడా యేసు ప్రభువు చెప్పడంలేదు. దేవుని కోరికైన “ఆరాధన” విధానాన్ని మాత్రమే ప్రస్తావించాడు.

5) మరో ముఖ్య విషయం ఏమిటంటే ఆరాధన అంటే ఏమిటో అనే అర్థం ఇంకా ఇక్కడ చెప్పలేదు గమనించండి. కాని ఆరాధించే విధానాన్ని అనగా దేవునిని ఎలా ఆరాధించాలో అని మాత్రమే చెప్పాడు అనేది మర్చిపోకూడదు.

6) యేసు ఆమెతో నా మాట నమ్ముము అంటున్నాడు. కాని వాళ్ళు ఆనాడు నమ్మలేదు. ఇప్పటికీ మనము కూడా నమ్మడం లేదు. ప్రతి ఆదివారం కానివ్వండి, ఆ సమయంలో మందిరంలో ఉన్న వాళ్ళంతా 10సం॥రాల క్రితమే క్రీస్తును నమ్మి బాప్తీస్మం తీసుకొన్నవాళ్లు. కాని ప్రతి ప్రసంగంలో  అదే బోధకుడు మళ్ళీ వారికే చెప్పుచున్నాడు. నమ్మండి నమ్మండి అని అనగా వారు నమ్మటం లేదనేగదా. జీవితాంతం వరకు నమ్మండి అనే బోధలో ఉంచితే వారు ఎప్పుడు ఇంకెప్పుడు నమ్మేది? ప్రాణం పోయాకనా? అందుకే ఆ రోజు కూడా ప్రభువు నా మాట నమ్ముము అన్నాడు. ఇకనైనా బోధకులమైన మనం క్రైస్తవులు కాని వారికి నమ్మండి అని చెప్పాలి. కానీ క్రైస్తవులైన వారికి నమ్మిన తర్వాత ఏం చెయ్యాలో చెప్పాలి.

# 8

## ఆత్మతో ఆరాధించుట

ఆత్మతో ఎలా ఆరాదించాలో తెలియాలన్నా మనం వాక్యంలో ముందుగా యేసుక్రీస్తు ఆరాధించమన్న విధానమును పరిశోధించి, తదుపరి ఆరాధనకు అర్థం, ఆ తర్వాత యేసు ఆరాధించిన విధమును కూడా తెలుసుకుందాం! అందుకే యేసే స్వయంగా చెప్పిన మాటలు చూద్దాం.

"దేవుడు ఆత్మగనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోనూ, సత్యముతోనూ ఆరాధింపవలెను'' **(యోహాను4:24)** ఈ వచనంలో ఆరాధించే విధానము లేక మార్గము కనబడుతుంది. ఆయన (దేవుడు) ఆత్మ గనుక మనం కూడా ఆత్మతోనూ అనగా కనపడే విధానంలో అనగా మోకరిల్లో, సాష్టాంగ నమస్కారమో లేక కనపడే వాటితో పూజలు, అర్పణలు కావు అని అనిపిస్తుంది. మనకు బైబిల్‌లో **ఆత్మ** అనగా దేవుని ఆత్మ లేకా పరిశుద్ధాత్మ అని ప్రత్యేకంగా కనిపిస్తుంది మరియు మనం అనగా నరుడు కూడా ఆత్మగానే కనపడుతున్నాడు. **"శరీరము కేవలం నిష్ప్రయోజనం–ఆత్మయే జీవింపజేయుచున్నది"** (యోహాను 6;63), "దేవుడైన యెహోవా

నేలమంటితో నరుని (శరీరాన్ని) నిర్మించి వాని (ఆ బొమ్మ) నాసికా రంధ్రములగుండా జీవ వాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను". **(ఆది.కాం.2;7).** అనగా మనల్ని (ఆత్మలను) తన ఆత్మతో ఆరాధించమంటున్నాడు గనుక ముందుగా మనం అనబడే ఆత్మతో (శరీరంగా కాదు) ఆరాధించమంటున్నా డన్నమాట. దీనికి రుజువు దేవుడే వ్రాయించాడు.

అందుకు యేసు "నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోనూ, నీ పూర్ణ మనస్సుతోనూ నీ దేవుడైన ప్రభువు (తండ్రి)ను ప్రేమింపవలె ననునదియే. ఇది ముఖ్యమైనదియు మొదటి ఆజ్ఞ" **(మత్తయి 22;37-38; నిర్గమా కాం. 20;4-6)** ఆయనను శోధించాలని వచ్చిన వానితో యేసే చెప్పిన మాటలివి. ఇప్పుడు మనం ఒకరోజైనా ఆరాధించుచున్నాం అనే విధానంలోనైనా మన పూర్ణ మనస్సు, పూర్ణహృదయం, పూర్ణ ఆత్మఉన్నదా? అనగా సంపూర్ణముగా దేవుని ఆధీనంలోనికి వస్తున్నామా? లేదే! స్వార్ధబుద్ధి లేకుండా వస్తున్నామా? అంతా అన్యమనస్కులే. దేవుడా ఎప్పుడు ఈ ఆరాధన అయిపోతుంది. ఇంటికెళ్ళాలనో, ఊరెళ్ళాలనో, డ్యూటీకెళ్ళాలనో ఇలా ఎన్నో ఆలోచనలు. వారంలో ఒక గంటసేపు అయినా ఏ ఆలోచనలు లేకుండా దేవునిలో గడుపుతున్నామా? ఎక్కడ రాని ఆలోచనలు చర్చిలో ప్రసంగం అవుతున్నపుడు ఇంకా ప్రార్ధన చేస్తున్నప్పుడు మాత్రమే వస్తాయి. మరియు చర్చిలోనే బాగా నిద్రవస్తుంది బయట ఎంత తిరిగినా రాదు.

ఇంతకీ ఆరాధన అని ఆయన అనగా దేవుని కోసం వస్తున్నామా? మన కోర్కెలు తీర్చమని అడగడానికొస్తున్నామా? ప్రతీ ప్రార్థనలో అన్నీ అడుక్కోవడమే. అది కావాలి, ఇది కావాలి ఇలా ఇలా ప్రతీ భూసంబంధమైన కోర్కెలు కోరడానికే ప్రార్ధనకు, వస్తున్నామే తప్ప నాకు పరలోకం మాత్రమే కావాలి అని ఎంత మంది నేటి ఆరాధనలకు వస్తున్నారో హృదయపూర్వకంగా చెప్పండి. అంతా నటన మరియు మాయ. అనుకొన్నది లేక అడిగింది జరక్కపోతే దేవుడికిస్తున్నది కూడా ఇవ్వరూ, అసలు మందిరానికేరారు, తెలుసా? కానుకలు ఇచ్చేది కూడా అనుకున్నది జరిగితేనే కదా! నిజంగా ఆలోచిస్తే మీరిచ్చే డబ్బుగాని, పంటలుగాని, పండ్లుగాని, స్థలాలుగాని ఏవైనా దేవుడు మీకిచ్చినవే తిరిగి ఆయనకు ఇస్తున్నారు గాని మన స్వంతవి ఏమిస్తున్నామొ చెప్పండి. దేవునివి దేవునికి ఇస్తూనే మన కోరిక జరిగించమనడం,

బేరసారాలాడటం ఎంత అన్యాయం. మన దేహము, ఆత్మతో సహ అన్నీ దేవుడిచ్చినవే. కాని మనస్సు, ఆలోచన, బుద్ధి మాత్రమే మనస్వంతం. అందుకే మన మనస్సును ఆయన మాటలవైపు మార్చుకోవడమే మనం చేయాల్సినపని. అందుకే దేవుడన్నాడు యదార్ధముగా అనగా హృదయపూర్వకంగా గుండె లోతుల్లోంచి, నిస్వార్ధంగా నన్ను పూజించండి లేదా ఆరాధించండి లేదా ప్రేమించండి అంటున్నాడు.

అలాగే ఆయనను ఆరాధించాలంటే ఆయన ఆత్మ సహాయంతో ఆరాధించాలని అంటున్నాడు. ఈ ఆత్మ మనకు సంచకరువుగా ఇవ్వబడిన దేవుని ఆత్మ లేకా పరిశుద్ధాత్మ **" మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్ధానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి. దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు"** (ఎఫెసీ 1:13,14). మన బ్రతుకులో ఏది చేయాలన్నా ఈయన (పరిశుద్ధాత్మ) తోడు లేకుండా ఏదీ చేయలేం **"నేను చెప్పినదేమనగా ఆత్మనుసారముగా నడుచుకొనుడి అప్పుడు మీరు శరీరేచ్ఛను నేరవేర్చరు"** (గలతీ 5:16). "శరీరమును ఆస్పదము చేసుకొనక దేవుని యొక్క ఆత్మ వలన ఆరాధించుచూ.... **(ఫిలిప్పీ 3:3)**. ఇంతెందుకు మామూలుగా ప్రార్ధన చేయాలన్నా ఆయన సహాయం కావాలి". "అటువలె ఆత్మయు మన బలహీనతను చూసి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్ధన చేయవలెనో మనకు (ఆత్మయైన మనకు) తెలియదు గాని ఉచ్చరింపశక్యముగాని మూలుగులతో ఆ ఆత్మతానే మన పక్షముగా విజ్ఞాపన చేయుచున్నాడు" **(రోమా 8:26)**, మనము దేవుని పిల్లలమని , ఆ ఆత్మతానే మన ఆత్మతో కూడా సాక్ష్యమిచ్చుచుండగా, ''అబ్బా తండ్రీ అని మొఱ్ఱపెట్టుచున్నాము."**(రోమా 8:16-15)**. కాబట్టి దేవునిని ఆరాధించాలంటే మన పూర్ణాత్మతో పాటు, పరిశుద్ధాత్మ సహాయం కూడా కావాలి. ఇక్కడ కూడా దేవున్ని ఆరాధించమన్నాడు గాని "ఆరాధన" అంటే అర్ధం ఏమిటో ఇంకాదొరకలేదు అని మనస్సులో జ్ఞాపకముంచండి.

9

# సత్యముతో ఆరాధించుట

దేవుని ఆత్మ తర్వాత, సత్యముతోనూ ఆరాధించమన్నాడు. సత్యము అంటే ఏమిటి? ఒకప్పుడు పిలాతు గూడా ఇదే ప్రశ్నవేశాడు. చాలామంది సత్యమంటే నిజమని లేదా అబద్ధంకానిదని, మంచిదని రకరకాల సమాధానాలిస్తారు. కాని బైబిల్‌లోని ప్రశ్నకు బైబిలే సమాధానం చెప్పాలి. బైబిల్ చదివితే “సత్యమందువారిని ప్రతిష్టచేయుము నీ వాక్యమే సత్యము” **(యోహాను 17:17)**. యేసు నేనే సత్యమును, మార్గమును, జీవమును నా ద్వారా తప్ప యెవడును తండ్రియెద్దకు రాడు.” **(యోహాను 14:6)** యేసంటే సత్యమని, సత్యమంటే వాక్యమని **(యోహాను 1:1-3,14)**, ఆ వాక్యము ఇప్పుడు మన చేతులలో ఉన్న నూతన నిబంధన (క్రీస్తు స్వయంగా చెప్పిన) వాక్యం అనగా పరిశుద్ధ గ్రంథం జీవగ్రంథం, జీవబాట, ప్రేమబాట

**(రోమా10:8)**.... ఏ పేరైనా దేవుడైన ప్రభువు చెప్పిన మాట. అంటే దేవునిని ఆరాధించాలంటే తప్పనిసరిగా పరిశుద్ధాత్మతో పాటు యేసుప్రభువు కూడా ఉండి తీరాలి. మన ప్రార్ధనకు ఆత్మ సహాయం చేస్తేనే ఆ ప్రార్ధన యేసు ద్వారానే తండ్రికి చేరుతుందన్నమాట. "ఆ దినమున మీరు దేని గూర్చియు నన్ను అడగరు. మీరు తండ్రిని నాపేరిట ఏమి అడిగినను ఆయన మీకు అనుగ్రహించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఇది వరకు మీరేమి (ఇశ్రాయేలీయులు) నా పేరిట అడుగలేదు (పరలోక ప్రార్ధన లేక శిష్యుల ప్రారంభ ప్రార్ధనలో) మీ సంతోషము పరిపూర్ణమగునట్లు (ఇకముందు) అడుగుడి మీకు దొరుకును." **(యోహాను 16:23,24)**.

అందుకే ఈ రోజు మన ప్రతీ ప్రార్ధనలో "పరలోకమందున్న మా తండ్రీ లేకా దేవుడా "అని ప్రారంభించి చివరన "యేసుక్రీస్తు నామమున అడుగుచున్నాము తండ్రీ" అని అంటున్నాము. కాని నేటి సంఘాలలో అనేక మంది రెవరెండ్లు, పాష్టర్లు కూడా పరలోకమందున్న మా యేసయ్యా అని ప్రారంభించి, ఆఖరున యేసు నామంలో అడుగుతున్నాం తండ్రీ అంటారు. నిజంగా ఈ ప్రార్ధన దేవునికి చేరుతుందా? అని ఎవరు ఆలోచించడం లేదు ఎందుకంటే తండ్రి అని అడ్రస్ ముందుందా? లేదే ముందుగా యేసుకే చేసి మళ్ళీ ఆయన నామములో అడగడమేమిటి? ఆ యేసు మాత్రం మన ప్రార్ధన తండ్రికే చేయమన్నాడు గదా! ఇది తెలియని అనేకమంది అమాయకులు ఆ ప్రార్ధన అయిపోగానే గట్టిగా ఆమేన్! అంటారు. అలా అన్నవారంతా ప్రార్ధించిన వారితోపాటు వీరు గుంతలోపడ్డట్టే సుమా!

ఇంకా మన బైబిల్‌లో దేవుడు మనకు ఎంత చక్కగా వ్రాయించాడంటే "సంగీతములతోనూ, కీర్తనలతోనూ ఆత్మ సంబంధమైన పద్యములతోను ఒకనికిఒకడు బోధించుచూ, బుద్ధి చెప్పుచూ కృపాసహితముగా మీ హృదయములలో దేవునిని గూర్చి గానము చేయుచూ, సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి, మరియు మాటచేతగాని, క్రియచేతగాని మీరేమి చేసినను ప్రభువైన యేసుద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన (యేసు)పేరిట చేయుడి". **(కొలస్సీ 3:16-17; ఎఫెస్సీ 5:19-21)** ఇంత విపులంగా వాక్యమే దేవునిని స్తుతించండి, ఆయనకే మొఱ్ఱపెట్టండి,

ఆయననే(దేవునినే) ఆరాధించండి అంటే నేటి సంఘాలు ఎవరికి ప్రార్థించుచున్నవో, ఎవర్ని స్తుతిస్తున్నవో ఒకసారి ఆలోచించండి. మీకే అర్థం అవుతుంది. మీరు చేసేది ఏపనైనా యేసునామములో(దేవుని కుమారుని నామం అనగా నీ ప్రియకుమారుడు అనవచ్చు, మా రక్షకుడు అనవచ్చు, క్రీస్తునామంలో అనవచ్చు) అనగా యేసుక్రీస్తు ద్వారా వెళ్ళకపోతే అది వ్యర్థమైనదన్నమాట.  అలాగే పరిశుద్ధాత్మ మన ఆరాధనలో, ప్రార్థనలో తోడుంటే (సహాయం లేక నడిపిస్తే) ఆయన (పరిశుద్ధాత్మ) ఎప్పుడు యేసును తండ్రీ అనలేదు, అనడు. ఆ ఆత్మ ఎపుడూ దేవున్ని మాత్రమే అబ్బా, తండ్రీ అంటాడేగాని, ప్రభువైన యేసును కాదు. అలా చేసే (తండ్రీ యేసయ్యా అనే) ప్రార్థన కూడా భ్రష్టాత్మ ప్రేరణేతప్ప పరిశుద్ధాత్మ ప్రేరణకాదు అని గుర్తించుకోండి. ఇప్పటికీ అసలైన ఆరాధించే విధానం లేక పద్ధతి, క్రమం అర్థం అయింది అనుకుంటున్నాను.  ఇపుడు ఆరాధన అంటే అర్థం ఏంటో వాక్య ప్రకారంగా పరిశీలించి, పరిశోదిద్దాం...

# 10

## ఆరాధన అంటే

ప్రపంచంలో నేటికి 95% మంది క్రైస్తవులకు ఈ పదానికి అర్థమే తెలియదని ప్రభువునందు ధైర్యముగా చెప్పగలుగుతున్నాను. ఎందుకంటే కొంతకాలము క్రితం నాకూ తెలియలేదు. ఎందుకనగా చాలా చోట్ల ఈ ప్రసంగాన్ని చేసే ముందు ఎంతో మంది సీనియర్ క్రైస్తవులను, పాస్టర్లను అడిగాను. వారందరు నానా రకాలుగా సమాధానం చెప్పారు. ఇంతెందుకు ఈ విషయం చదవడం ఆపి ఒక నిమిషం కళ్ళుమూసుకుని ఆరాధన అంటే మీరు కూడా ఏమి అర్థం చెబుతారో మనస్సులో అనుకుని ఆ తర్వాత దీనిని చదవండి. మీరు అనుకున్నది తప్పు అని తప్పక ఋజువు అవుతుంది. ఒకవేళ మీది కరెక్టు అయితే మీరు ధన్యులే. ఎక్కువ మంది చెప్పినది మాత్రం ఆరాధన అంటే స్తుతులు చెల్లించడం అన్నారు లేకా స్తుతించుట అన్నారు.

ఈ మాట పాత నిబంధన ప్రకారం చాలా వరకు కరెక్ట్. ఎందుకనగా 150వ కీర్తనలోనూ, చాలా చోట్ల కూడా దేవుడు గొప్పవాడని, ఆజ్ఞలను చదివి **(ద్వితి.కాం. 27:11-26, నెహెమ్యా 9, కీర్తన 103-107, 136, 146, 147 మొత్తం)**, ఆమేన్ అంటేనే స్తుతించినట్లుంది అని ఉంది. అలాగే **148వ కీర్తనను** చూస్తే సమస్త ప్రకృతిని కూడా స్తుతించండి అన్నాడు. పంచభూతములైనవి దేవదూతలు కనుక అవి ఆయన్ను నోటితో స్తుతించి తీరాలి. **"ఆయనకు పైగా సెరాపులు నిలిచియుండిరి; ఒక్కొక్కరికి ఆరేసి రెక్కలుండెను. ప్రతివాడు రెండు రెక్కలతో తన ముఖమును రెంటితో తన కాళ్లను కప్పుకొనుచు రెంటితో ఎగురుచుండెను. వారు-సైన్యముల కధిపతియగు యెహోవా, పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు, సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది అని గొప్ప స్వరముతో గాన ప్రతిగానములు చేయుచుండిరి. వారి కంఠస్వరము వలన గడప కమ్ముల పునాదులు కదులుచు మందిరము ధూమము చేత నిండగా నేను - అయ్యో, నేను అపవిత్రమైన పెదవులు గలవాడను; అపవిత్రమైన పెదవులుగల జనులు మధ్యను నివసించువాడను; నేను నశించితిని; రాజును సైన్యములకధిపతియునగు యెహోవాను నేను కన్నులారా చూచితిననుకొంటిని"** (యెషయా 6:2-5) వచనాలను గమనిస్తే దేవుని దూతలు గాన, ప్రతిగానాలతో స్తుతించారని తెలుస్తుంది. సేవకులు నోటితో, గాన ప్రతిగానాలతో తమ యజమానిని స్తుతించాలి. కాని కుమారులు నోటితో పొగిడితే లేదా పాడితే స్తుతించినట్లా? మనల్ని పెదాలతో స్తుతించమనలేదు, ఆనాడు స్తుతించడం అంటే ఆయన చెప్పిన పని చేయడం అనే ఆలోచన వారికి రాలేదు. స్తుతించనివాడు ఆయనను ఆరాధించిన వాడు కాదు. నూతన నిబందనలో ఆరాధించమంటున్నాడని మరిచిపోవద్దు. అయితే ఆరాధనకు అర్థం చెప్పాడు కూడా!

**నిర్గమా కాండం 20:4**వ వచనంలో ఎవ్వరినీ పూజింపకూడదు. నన్నే పూజించండి అన్నాడు. అదే మాటను నూతన నిబంధనలోని **మత్తయి 22:37**లో నేమో నన్నే (నేనే తండ్రిని లేక నేనే దేవుడిని కనుక) ప్రేమించండి అంటున్నాడు మరియు **యోహాను 4:24** వచనంలోనికి వచ్చేసరికి ఆత్మ యేసు ద్వారా నన్నే ఆరాధించండి అంటున్నాడు. ఈ మూడుచోట్ల వ్రాయబడిన వాటిని గమనించి లేదా ఆలోచిస్తే ఆరాధన అన్నా, పూజించుట అన్నా, ప్రేమించుట అన్నా ఒకటే అని అర్థం

అవుచున్నది. మనం కూడా మనకు నచ్చిన వారితో మిమ్మల్ని ప్రేమిస్తున్నాను లేదా ఆరాధిస్తున్నాను, మీరు తప్ప నా మనస్సులో మరొకరికి చోటు లేదు అంటాం. "పూర్ణాత్మ, పూర్ణమనస్సు, పూర్ణవివేకంతోనూ తండ్రినైన నన్ను ప్రేమింపవలెననియు, మొదటిదియునైన ఆజ్ఞ" **(మత్తయి22:37-40)** అని దేవుడు (క్రీస్తుద్వారా) అంటున్నాడు. తర్వాత రెండవ ఆజ్ఞలో కూడా నీ వలె, నీ పొరుగువారిని ప్రేమించండి అంటున్నాడు. ఆ తర్వాత వచ్చిన పరిశుద్ధాత్మ ద్వారా కూడా దేవుడు; ధర్మశాస్త్రమంతయు "నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము" **(గలతీ 5:14)** అను ఒక్క మాటలో సంపూర్ణమై ఉన్నది అన్నాడు. దేవుడు మనలను ఎంతో ప్రేమించాడు **"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను"** (యోహాను 3:16) గనుక మనల్ని కూడా ఆయనను ప్రేమించమంటున్నాడు. ఇంతకీ ఆయనెవరు? దేవుడు ప్రేమ స్వరూపి **(1యోహాను 4:8)** గదా! ఈ **1 యోహాను పత్రికలో 3,4,5** అధ్యాయములలో చాలాచోట్ల ఆయన ప్రేమ గురించే వ్రాయించాడు. కాబట్టి ఆయనను ఆరాధించుట (WORSHIP) యే అనగా ప్రేమించుట (LOVING) అని అర్థమగుచున్నది.

ఇప్పుడు ప్రేమించుట అనే పదానికి అర్థం వెతకాలి. బైబిల్‌కు బైబిలే సమాధానం చెప్పాలి అంటే "మనము ఆయన ఆజ్ఞల గైకొనుటయే దేవుని ప్రేమించుట" **(1యోహాను 5:3)**. ఆజ్ఞలను గైకొనుట అనగా ఆజ్ఞలను నెరవేర్చుట లేక చెప్పిన పని (WORK) చేయుట. "ప్రభువా!ప్రభువా!అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యమందు ప్రవేశింపడుగాని, పరలోక మందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును" **(మత్తయి 7:21)** "నేనే చెప్పు మాటల ప్రకారం మీరు చేయక (చెప్పినట్లు పని చేయక) ప్రభువా?ప్రభువా? అని నన్ను పిలుచుట ఎందుకు?" **(లూకా 6:46)**. క్రియలు లేదా పనులు (WORKS) చేసిన విశ్వాస వీరులందరూ వారి వారి (WORKS) క్రియల మూలముగానే నీతిమంతులుగా తీర్చబడ్డారు. **(హెబ్రీ 11:1-39)** అందుకే యేసుక్రీస్తు అంటున్నాడు "నేను కూడా క్రియలు చేసాను కనుక నన్ను నమ్మి (విశ్వసించి)వెంబడించువాడు కూడా నాలాంటి క్రియలు చేయును, సూచక క్రియలు కాదు. క్రియ వేరు సూచక క్రియ వేరు. కాబట్టి నాకన్నా ఎక

క్రవ క్రియలు (పనులు = WORKS) చేస్తాడు **"తండ్రియందు నేనును నా యందు తండ్రియు ఉన్నామని నీవు నమ్ముటలేదా? నేను మీతో చెప్పుచున్న మాటల నాయంతటనే నేనే చెప్పుటలేదు, తండ్రి నా యందు నివసించుచు తన క్రియలు చేయుచున్నాడు. తండ్రి యందు నేనును నా యందు తండ్రియు ఉన్నామని నమ్ముడి; లేదా యీ క్రియల నిమిత్తమైనను నన్ను నమ్ముడి. నేను తండ్రియొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయుక్రియలు నా యందు విశ్వాసముంచు వాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను"** (యోహాను 14:10-12). ఇంకా ఎన్నో చెప్పవచ్చును.

ఇలా ఎక్కడా **(2 యోహాను 6, 3 యోహాను 3,4; 1రాజులు 3:3)** వెతికినను పనిచేయుట (WORKING) లేక ఆజ్ఞల ప్రకారం నడుచుటయే ఆయనను ప్రేమించుట లేక ఆరాధించుట (WORSHIP) అని తేటతెల్లమగు చున్నది. **అందుకే పనియే పూజ్యనీయము, పనియే ఆరాధన** (WORK IS WORSHIP) ఈ బోర్డులు చాలా చోట్ల కనిపిస్తాయి కదూ! లోకంలోని పనిచేస్తే లోకాన్ని పూజించుట, కడుపు కోసమే పనిచేస్తే దానినే పూజించుట, ప్రేమించుట లేదా ఆరాధించుట అన్నట్లు. అదే దేవుని పనిచేస్తే దేవునిని పూజించుట అని అర్థం. యేసుక్రీస్తు పరలోకం వెళ్ళేటప్పుడు మనకు చెప్పిన అతి ముఖ్యమైన పని సువార్తను ప్రకటించుట **"అయితే యేసు వారి యొద్దకు వచ్చి – పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను"** (మత్తయి 28:18-20, మార్కు 16:15). ఈ పనిని సమయమందును, అసమయమందును చేయండి అంటున్నాడు పరిశుద్ధాత్ముడు **(2తిమోతి 4:1-8).**

ఇప్పుడు ఒక సంగతి జ్ఞాపకము చేస్తాను. దేవునిని (తండ్రిని) ఆరాధించుటకు సమయమెందుకు చెప్పలేదో గమనించండి ప్రియులారా! ఆయనను ఆరాధించండి అన్నాడే గాని ఏ దినమో, మాసమో, గడియో ఎందుకు చెప్పలేదు అంటే ఇందుకోసమే. పనిని (ఆరాధనను) ప్రతిక్షణం, ప్రతిదినం అనగా మన జీవితంలోని అన్ని వేళలో

ఆయన పని చేయడమే (ఆరాధనే) ముఖ్యం. అనగా మన బ్రతుకులో ప్రతిక్షణం దేవునిని ఇతరులకు చూపించాలి లేదా బ్రతికినంతకాలం దేవునిలాగ బ్రతకడమే దైవారాధన. ఇప్పుడు అర్ధమయ్యింది అనుకొంటాను. పాతనిబంధనలో కూడా పనిచేయమన్నాడు గాని వారు కేవలం పెదవులతో స్తుతించి వ్యర్ధముగా ఆరాధించారు. ఈనాడు కూడా ఇండ్లలో, చర్చిలలో, మందిరాలలో కేవలం పెదవులతో స్తుతించి లేదా చేతులతో భజనచేసి చాలా గొప్పగా ఆరాధించాం అనుకొంటున్నారీ అమాయక క్రైస్తవజనాంగం.

దేవుని పనిచేయాలంటే భయపడుతున్నారు. అమ్మో బైబిల్‌ను నెరవేర్చడం చాలా కష్టం అంటున్నారు, చాలామంది తమ మనసులో అనుకొంటున్నారీనాడు. కాని దేవుడేమంటున్నాడో తెలుసా! "నా ఆజ్ఞలు భారమైనవి కావు" **(1యోహాను 5:3)** అంటే ఆయనను ఆరాధించుట చాలా సులువు, తేలిక అన్నమాట. అందుకే మన ప్రభువైన యేసు "నాకాడి సుళువైనది, నా భారము తేలికైనది" **(మత్తయి 11:30)** అన్నాడు. ఒకసారి ఆలోచించండి మనం పిల్లల్ని కన్నాం. మన పిల్లలు మోసేటంతటి బరువు వారిమీద పెడతామా? ఎక్కువ పెడతామా? మనవాడు 10కిలోల బరువు మోసే కెపాసిటీ ఉన్నా 5కిలోల వరకే మోయిస్తాం ఎందుకూ? అమ్మో! నా కుమారుడు, నా స్వరూపం, నా రక్తం, నా కలలపంట అంటామే. మరి మనం దేవునికి పిల్లలం కాదా? ఆయన స్వరూపాలం, ఆయన కలల పంటలం కాదా? మన మట్టి బుర్రలన్నిటికీ తండ్రియైన దేవునికి మన మీద ఇంకెంత మమకారం ఉండి ఉండాలో ఒక్కసారి ఆలోచించండి.

దేవుడు మనలను ఎంతో ప్రేమించానన్నాడు. కేవలం మాటలు చెప్పి ఊరుకొన్నాడా? మనకు కావాల్సింది సమస్తం మనం అడగక ముందే అనగా మనం పుట్టకముందే సృష్టించి పెట్టినాడు. నీవు అడుగక ముందే సూర్యున్ని, చంద్రున్ని, భూమిని, నీరును ఇలా ప్రతీది నీ కోసం 5రోజులు పని చేశాడు. 6వ రోజు తన పని చేయడం కోసం నీకు శరీరాన్ని తయారు చేసే పనిలో ఉండి ఆయన పనికోసమే నిన్ను నీ శరీరంలోనికి పంపాడు. మనకు ఆహారాన్ని (శాఖాహారం–మాంసాహారం) ఇలా అన్నిటిలోనూ తను పని చేసి (WORKలో) ప్రేమను చూపాడు. ఆ ప్రేమను ఇంకా చూపిస్తూనే ఉన్నాడు. అలాగే మనకోసం ప్రకృతినీ పని చేయమని శాసించాడు.

నీవు అడిగితే వర్షం పడుతుందా? నీవు అడిగితేనే ఓ చెట్టు తన ఫలాన్నిస్తుందా? నీవు అడిగితేనే గేదె-ఆవు పాలనిస్తున్నాయా? నీ నుండి ఏమి కోరకుండానే ఈ ప్రకృతి మరియు ప్రకృతిలోని సమస్తం నీకు ఉచితంగా (నిస్వార్థంగా) పనిచేసి ఇస్తున్నాయి. ఇవన్నీ తేరగా తిని, అనగా తండ్రి ప్రేమను ఉచితంగా అనుభవిస్తున్న మనం ఆయన పని చేయమంటే మాత్రం మహా ఇబ్బంది పడుతున్నాం. మనం ప్రార్థించకపోయినా, పనిచేయకపోయినా ఆఖరుకి ఆయనే లేడు అన్నా ఆయన మాత్రం నిరంతరం (కునుకకుండా, నిద్రపోకుండా) మన కోసం పనిచేస్తున్నాడు. అనగా సృష్టిని నడిపిస్తున్నాడు. ఇదే ఆయన మనలను చాలా ప్రేమించాడనడానికి రుజువు.

భార్యభర్తలు గాని ప్రేయసీ ప్రియులుగాని మీరంటే నాకు చాలా ప్రేమండీ, మిమ్మల్నే ఆరాధిస్తున్నానండీ అని డైలాగులు చెబితే ప్రేమించినట్లా? భర్త ఆఫీసు నుండి రాగానే పాదాలో లేక ఆయన కట్టిన తాళినో కళ్ళకద్దుకొని వెళ్ళి కుర్చీలో కూర్చుని నవలనో, టీవి చూస్తూనో లేక ఏదో భక్తి గ్రంథాన్ని చదువుతూ ఉంటే ప్రేమించినట్లా? లేక అతని చెప్పులు విప్పి, బట్టలు విప్పి, స్నానానికి నీళ్ళు పెట్టి, ఈలోగా టిఫిన్ చేసి తినిపిస్తే అనగా ప్రేమను తన పనిలో (WORK) చూపిస్తే ఆరాధించినట్లా? అలాగే భర్త కూడా "I LOVE YOU" అని డైలాగు చెబితే సరిపోతుందా? ఆమె ఇష్టాన్ని అర్థంచేసుకుని ఇంట్లోకి అన్నీ వస్తువులు, వంటికి మంచి బట్టలు, పూలు తెచ్చి అలా అప్పుడప్పుడు షికార్లకు తీసికెళితే ప్రేమించినట్లా? మనమే మన ప్రేమను చేతుల్లో చూపిస్తూ అనగా పనిచేసి చూపిస్తూ ఒకరిని ఒకరం శరీరంతో ఆరాధించు కొంటుంటే మరి దేవుని ఆరాధించడంలో కూడా పని చేయాలా? వద్దా? ఊరికే డైలాగులు చెబితే సరిపోతుందా?

మనం మన కూతురికో, కుమారునికో ఒకపని అప్పజెప్పాం అనుకోండి. వాడు మనం చెప్పిన పని చేయచేయకుండా మా నాన్న మంచివాడు అని అన్నాడనుకోండి. మొదటిసారి అనుమానం రాకపోవచ్చు. కానీ ఇంకో ఐదు నిమిషాలు ఆగి ఏరా నేను చెప్పిన పనేం చేశావు అనగానే వాడు మన చుట్టూ తిరిగి మా నాన్న చాలా మంచివాడు అని అన్నాడనుకొందాం. అప్పుడు తప్పని సరిగా డౌటు వచ్చేస్తుంది. ఇంకోసారి మళ్ళీ అదే డైలాగు రిపీటు చేస్తే ఒళ్ళుమండి ఒక్కటేసి ముందు పనిచేయిరా వెధవా అంటామా? ఎత్తుకుని ముద్దాడుతామా? మన మంచిని మన పిల్లలు ప్రపంచానికి

చాటాలి, చెప్పాలి అనుకొంటాము గదా! మన గూర్చి మనకు చెప్పితే ఏమంటాము ఈ స్తుతి కాదు కాదు సుత్తి ఆపు అంటాము. అలాగే దేవుడంటే! నేను మంచి నాన్నని అని అదే పనిగా స్తుతి ఆరాధన అని నాకు సుత్తిగొట్టకుండా నా మంచిని ప్రపంచానికి ప్రకటించే పనిలొ ఉండండి అనడంలో ఎంత న్యాయం ఉందో ఆలోచించండి. కాబట్టి **ఆయన చెప్పిన పనిచేయడమే ఆయనను ఆరాధించుట లేక ప్రేమించుట.**

బైబిల్ నుండి కూడా ఒక్క చక్కని ఉదాహరణ చెబుతాను అద్భుతంగా ఉంటుంది. చాలామంది భక్తులు ఈ రోజుల్లోని ఆరాధనలలో, సువార్త సభలలో అందరికీ కనిపించాలని, అందరిచేత గొప్ప భక్తుడనిపించుకోవాలని చాలా మంది దృష్టిలో ముఖ్యంగా సేవకులు, పాస్టరుగారి దృష్టలో మొదటి వ్యక్తిగా కనిపించాలని ఆరాటపడుతుంటారు. అలాంటిదే మన సంఘస్థాపకుడు అయిన దుడుకు పేతురుగారు అప్పుడప్పుడు ప్రవర్తిస్తూంటారు. ఒకనాడు యేసుప్రభువు అంటాడు. "పేతురూ అందరికన్నా నీవు నన్ను ఎక్కువగా ప్రేమిస్తున్నావా?" **(యోహాను 21:15)** అందుకు పేతురు అవును ప్రభువా, నీకు తెలుసుగదా ప్రభువా అంటాడు. అప్పుడు శభాష్ పేతురు నీ ప్రేమ నాకు బాగా తెలుసు అన్నాడా? లేదా నా గొఱ్ఱెలను మేపుము, కాయుము అన్నాడా? ఇలా ఆయన 3 సార్లు చెబుతున్నాడు అంటే ఆయనను ప్రేమించుటకు గుర్తు ఆయన పని చేయడం అన్నట్లే గదా! ఆయన పనంటే మనకోసమే ఆ పని మన క్షేమం కోసమే చేయమంటున్నాడు అని మరచిపోవద్దు సుమా!

ఈ కాలంలో చాలా మందిమి చర్చికి వెళ్ళి యేసుప్రభువు ఫోటోకో లేక బొమ్మకో లేక సిలువకో రెండు చేతులతో నమస్కరించి, మోకరిల్లి అవసరమైతే సాష్టాంగపడిపోయి మేము మాగా పూజించాము లేక మ్రొక్కాము లేదా ఆరాధించాము అనుకొంటాము. సంఘంలో మోకరిల్లడము, క్రింద కూర్చోవడమే, భక్తి అనుకొంటారు మరికొందరు. కానీ దేవుడు ఏమంటున్నాడో మరొకసారి చదవండి.

"ఆయన అందరికినీ జీవమును, ఊపిరిని సమస్తమును దయచేయువాడు గనుక తనకు ఏదైనను కొదువయున్నట్లు మనుష్యుల చేతులతో సేవింపబడువాడుకాదు **(అపో.కా. 17:25)**. ఈ వాక్యంలో చేతులతో కాదు అంటున్నాడు అంటే ఖచ్చితంగా మన 'చేతలతో' అనగా క్రియలతో లేక చేతి పనులతో సేవించండి అంటున్నాడు. అందుకే "క్రియలు లేని విశ్వాసం (నమ్మకం–భక్తి) మృతం అనగా చచ్చినదే **(యాకోబు**

**2:14-26)** అని వ్రాయించాడు. ఇక్కడ అబ్రహాముగారు క్రియారూపకంగా తన విశ్వాసాన్ని ప్రదర్శించి దేవునిని మహిమపరచి ఆయన మెప్పునుపొందాడు. నీకు ఒక్కడైయున్న నీ కుమారుని నాకియ్య వెనుతీయలేదు గనుక నీకు దేవునికి భయపడువాడవని ఇందువలన నాకు కనబడుచున్నదనెను **(ఆది.కా. 22:12)**. ఇక్కడ జాగ్రత్తగా గమనించి ఆలోచిస్తే అబ్రహాము పనిచేస్తాడని దేవునికి ముందే తెలిసినా, పనిచేసిన తర్వాతనే ఇందువలన నాకు కనపడుచున్నది అని అబ్రహాము పని చేసిన తర్వాత అన్నాడు. **హెబ్రీ పత్రిక 11**వ అధ్యాయంలోని విశ్వాస వీరులందరు తమ క్రియల చేతనే సాక్ష్యం పొందినవారు అని వ్రాయబడి ఉన్నది. **మత్తయి సువార్త 21వ అధ్యాయం 28నుండి 30**వ వచనాలలో పనిచేసిన వాడే నా తండ్రి ఇష్టాన్ని నెరవేర్చినవాడు అని యేసుప్రభువు చెప్పాడు. ఒకసారి క్రీస్తుకు తెలిసిన ఆరాధన విధానంను గూర్చి చదివి నేర్చుకొందాం. ముందుగా దానిని లోతును గ్రహించి ఆ తర్వాత ఆయనలా దేవుని పనిచేసి నిజమైన ఆరాధకులమవుదాము.

# 11

## యేసుక్రీస్తు దేవున్ని ఆరాధించిన విధానం

క్రీస్తు–మీరు మీకు తెలియని దానిని ఆరాధించువారు. మేము మాకు తెలిసిన దానిని ఆరాధించు వారము **(యోహాను 4:22)**. ఇక్కడ యేసు క్రీస్తు మేము+మాకు అంటున్నాడంటే వారితోపాటు ఆయన (క్రీస్తు) కూడా దేవునిని ఆరాధించాడు అని ఆయనే నిజమైన దైవారాధకుడని తెలుసుకోవాలి లేదా యెరుగాలి. ఆయన నిజంగా దేవునిని ఎలా? ఎప్పుడు? ఆరాధించాడు లేక మహిమపరిచాడు అని గనుక ఆలోచిస్తే, ఆయన సిలువలో మరణించక మునుపు ఒలీవ కొండ మీద ప్రార్థన చేస్తూ, తన తండ్రియైన దేవునితో అంటున్నాడు "అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము. చేయుటకు నీవు నాకిచ్చిన పని (క్రియ) నేను సంపూర్ణముగా నెరవేర్చి

భూమిమీద నిన్ను మహిమ పరచితిని. తండ్రీ లోకము పుట్టక మునుపు నీయొద్ద నాకు ఏ మహిమ యుండెనో ఆ మహితో నన్ను ఇప్పుడు మహిమపరచుము **(యోహాను 17:3-5)**.

క్రీస్తు శరీరధారియై మనలాగే మనిషిగా ఈ భూమిమీద జీవించనంత కాలము దేవుని పనిలో ఉన్నాడని దీనినిబట్టే మనకు అర్థమౌతుంది. తన 12వ యేటనే యేసుప్రభువు దేవాలయంలో బోధకుల మధ్య కూర్చుని వారిని ప్రశ్నలడుగుచున్నపుడు యోసేపు మరియమ్మలు మూడు రోజులు ఆయనను మరచిపోయి తరిగివచ్చి నాయనా! మేము నిన్ను వెతుకుతున్నాం అని చెప్పినపుడు ఆయన అంటున్నాడు. "మీరేల నన్ను వెదుకు చుంటిరి? నేను నా తండ్రి పనుల మీద నుండవలెనని మీరెరుగరు గదా?" **(లూకా 2:49)** ఆయన జీవితంలో ప్రతి నిమిషం పనిచేసి దేవుని మహిమ పరుచుటలోనే గడిపాడు. ఒకసారి శిష్యులు యేసుకు భోజనం గూర్చి చర్చించుచుండగా, ఆయన వారిని చూసి – నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటయు, ఆయన పని తుదముట్టించుటయు నాకు ఆహారమై ఉన్నదని చెప్పెను **(యోహాను 4:34)**. అదే మనం అయితే మనపని అనగా తిండి ముందు, తర్వాతనే దేవుని పని అంటాము కానీ, మన యేసు ప్రభువు అలాకాదు, దేవుని పని ముందు తర్వాతనే భోజనం అని అంటాడు. యేసు అందుకే నిజమైన ఆరాధకుడయ్యాడు మరియు భూలోకంలోను, పరలోకంలోను పుట్టిన వారందరికి ప్రభువు అయ్యాడు. అసలు ఆయన ఈ లోకములోనికి ప్రవేశించినపుడు ఏమంటున్నాడో చూడండి. "బలియు అర్పణయు నీవు కోరలేదు గాని నాకొక శరీరమును అమర్చితివి, పూర్ణహోమములు, పాప పరిహార్థ బలులును నీకిష్టమైనవి కావు. అప్పుడు నేను గ్రంథపుచుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము, దేవా నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నాను." **(హెబ్రీ 10:5-9)**.

శరీరంలో ఉన్న క్రీస్తు ఇక్కడ ఒక అద్భుతమైన సంగతి చెప్పాడు. నేడు చాలామంది దేవుని దగ్గరకు ఆదివారం నాడైనా రాకపోయినా పర్వాలేదు కానీ, చర్చీ, మందిరం కట్టేటపుడు, ఆ తర్వాత వారం,వారం దశమ భాగము లేక వారి ఆత్మ ప్రేరణబట్టో, ఎంతో కొంతిస్తే సరిపోతుందని, అది కూడా పూజే లేక ఆరాధన అని అనుకొంటున్నారు. ఇక్కడ యేసు బలి, అర్పణ నీవు కోరలేదు అని అంటున్నాడు.

నిజంగా ఆలోచిస్తే పాత నిబంధనలో చాలా చోట్ల ఇశ్రాయేలీయులు బలులు అర్పించినట్లుగా ఉన్నది. మరి పాత నిబంధనలో బలులు ఎందుకిమ్మన్నాడు? వాటిని ఆయన ఎందుకు స్వీకరించాడు? అని అనుమానం వస్తుంది కదూ! అంటే వారి హృదయకాఠిన్యమును బట్టి కనీసం ఈ పని అయినా చేస్తారా? లేదా? అని తను ఎంచుకొన్న వారిని పరీక్షించడం కోసమే స్వీకరించాడు గాని అసలు దేవుడు బలిని కోరలేదన్నమాట. కనీసం వారి పాపాలకు బదులుగా ఒక అమాయక ప్రాణి బలి అవడం, దాని ప్రాణం పోతున్నపుడు అది ఎలా విలవిలలాడుతుందో కళ్ళారా చూసి అయినా తను మారుతాడేమోనని దేవుడు ఆశించాడు. ఏ తప్పు చేయని జంతువుకు బదులు, తప్పు చేసినందుకు నిన్ను గొంతుకోస్తే ఆ జంతువులా నీవు కూడా తన్నుకుని ఎలా చస్తావో ఊహించుకొని, అయినా మారుతారేమోనని ఆశిస్తే, పాపం చేయడం బలి ఇయ్యడం అలవాటు చేసుకుని అదే ఆరాధన అనే భ్రమలో మునిగిపోయారు వారు.

నేడు కూడా చాలా మంది దేవునికి ఏదో ఒకటి లేదా ఎంతో కొంత ఇచ్చినా చాలు పరలోకం పోతాం అనుకొంటున్నారు. మనం ఇచ్చే డబ్బు, ఫలాలు, పండ్లు, పూలు ఏ అర్పణ అయినా దేవుడు మనకిచ్చినవే గదా! ఆయన ఇచ్చినవి ఆయనకే తరిగి ఇవ్వటం పూజ లేక ఆరాధనలో భాగం ఎలా అవుతుంది. కొందరు తలవెంట్రుకలిస్తారు అవి కూడా ఆయన దయ వలన వచ్చినవే పైగా అవి ఎన్నిసార్లయినా మొలుస్తాయి ఉచితంగా. అందుకే అవి ఇవ్వటం అలవాటు చేసుకున్నారు. అయితే వెంట్రుకలు ఒకసారి అర్పిస్తే మళ్ళీ మొలవవు అని చెప్పండి చూద్దాం, ఇంకెవ్వరు ఎప్పుడూ ఇవ్వరు. అదే దేవునికి ఒక కన్నో, కాలో, చెయ్యో అర్పించమనండి అప్పుడు తెలుస్తుంది నీ భక్తి, ప్రేమ. నీ చిత్తము నెరవేర్చుటయే అంటే అనగా నీ పని చేయుటయే అది కూడా మాటలతో కాదు నీవిచ్చిన మట్టి శరీరంతో, నీ చిత్తము నెరవేరుస్తాను అంటున్నాడు యేసుక్రీస్తు. క్రియలతో చెయ్యాలంటే దానికి శరీరంలోని ప్రతి అవయవంతో పనిచెయ్యాలి. అది నేను చేస్తానన్నాడు, చేసి చూపించాడు కూడా! అందుకే దేవుడున్న లోకానికి ఈ మనుష్య కుమారుడు, దేవునివలెనే తిరిగి వెళ్ళిపోయాడు. దేవుని కుడి పార్శ్వమున కూర్చొని లోకాన్ని పాలిస్తున్నాడు.

యేసు ఎంత పరిపూర్ణముగా, నిజాయితీగా దేవునిని ఆరాధించకపోతే అంత ధైర్యముగా ఎందుకు అడుగుతున్నాడో ఆలోచించండి. నీవు నాకు అప్పగించిన పనిని పూర్తిచేశాను. కాబట్టి నా మహిమను నాకిచ్చేయ్ తండ్రీ అని అది తన హక్కుగా అడుగుతున్నాడు. కుమారుడెప్పుడూ తండ్రిని బ్రతిమలాడడు తెలుసా? సేవకుడైతేనే బ్రతిమాలుతాడు. ఆయనను గూర్చి ఇంకా పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు పౌలు గారితో ఎలా సాక్ష్యమిస్తున్నాడో చదవండి "క్రీస్తు యేసుకు కలిగిన ఈ మనస్సును మీరునూ కలిగియుండండి. ఆయన దేవుని స్వరూపం కలిగినవాడై ఉండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్ట కూడని భాగ్యమని యెంచుకొనలేదుగాని, మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపం ధరించుకొని తన్నుతానే రిక్తునిగా చేసుకొనెను. మరియు ఆయన ఆకారమందు (మనలాగే) మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై(పనిచేసి లేక క్రియలతో) తన్నుతాను తగ్గించుకొనెను" **(ఫిలిప్పీ 2:5-8)**. మనం కూడా క్రీస్తులాగే దేవుని కుమారులం కాబట్టి ఆయనలాగే హక్కుగా మన ఆస్తి లేక స్వాస్థ్యము అయి ఉన్న పరలోకాన్ని ధైర్యముతో అడగాలి కాని దాసులవలే అయ్యా! నీ బానిసను, కాళ్ళు మొక్కుతా, దండం పెడుతా అని బ్రతిమాలి అడుక్కోవలసిన అవసరం లేదు.

కానీ ఈ రోజు క్రైస్తవ్యం ఆరాధన పేరుతో వారానికొకసారి ఒక గంటో లేక ఒక పూటనో, ఒక దినమో, మరీ అవసరమైతే నిరాహారదీక్షకు (ఉపవాసముండి) కూర్చుని అదే పనిగా అడుక్కోవడానికి అలవాటు పడ్డారు. అదీ కూడా పనికిమాలిన మరియు నాశనమునకు లోనయ్యే ప్రకృతి సంబంధమైన ఈ లోకపు ఆస్తులను ఆరోగ్యాలను అడుక్కొంటున్నారు. అంతేకానీ ఎంతమంది మాకు పరలోకం కావాలని అడుగుతున్నారో! మరోసారి ఆలోచించండి. మిమ్మును మీరే ఆత్మ విమర్శ చేసుకోండి. అదే యేసుప్రభువు అయితే పగలంతా సువార్త ప్రకటన చేసి, రాత్రి అంత ప్రార్థన చేశాడు. ఆయన గూర్చి మాత్రమే కాదు మనందరి రక్షణగూర్చి ప్రార్థన మరియు పని చేశాడు.

"ఆయన శరీరధారియై ఉన్న దినములలో మహారోధనతోనూ, కన్నీళ్ళతోనూ, తన్ను మరణములో నుండి రక్షింపగల వానికి, ప్రార్థనలను, యాచనలను సమర్పించి,

భయభక్తులు కలిగి ఉన్నందున అంగీకరింపబడెను. ఆయన కుమారుడై ఉండియూ, తాను పొందిన శ్రమల వలన విధేయత నేర్చుకొనెను. మరియు ఆయన సంపూర్ణసిద్ధి పొందినవాడై మెల్కిసెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధాన యాజకుడని దేవుని చేత పిలువబడి, తనకు విధేయులైన వారికందరికీ నిత్య రక్షకుడాయెను" **(హెబ్రీ 5:7-10)**. అనగా క్రీస్తు దేవునిని ఆరాధించిన క్రమమే లేదా విధానమే మన ఆరాధన క్రమం కావాలని మనం గ్రహించాలి. అంతేకాని మనుషులకు నచ్చినది కాదు.

క్రీస్తు ఈ పాపపు లోకంలో మనలాంటి మాములు శరీరాన్ని ధరించుకొని ఆయన పుట్టుకకు కారణాన్ని తెలుసుకుని ఆయనను గూర్చి మోషే ధర్మశాస్త్రములోనూ, ప్రవక్తల గ్రంధాలలోనూ, కీర్తనల గ్రంథములోను వ్రాయబడిన వాటన్నిటిని నెరవేర్చియున్నాడు **(లూకా 24:44)** అని వాక్యంలో వ్రాయించాడు. మాటలతో మరియు చేతులతోనే కాక చేతలతో ఆయనను గూర్చిన వాటిని నెరవేర్చియున్నాడు. కాబట్టి యేసు ఆనాటి యూదులతోనూ, నేటి మనతోనూ అంటున్నాడు మనం మనకు తెలియని దానిని ఆరాధించుచున్నామని ఆయనకు తెలిసిన ఆరాధన దేవుని పని (వర్క్) చేయడమే. కాబట్టి క్రీస్తే లోకంలో దేవుని నిజమైన ఆరాధకుడు. మన ఆరాధనకు మార్గము కూడా ఆయనలాగ మనం పనిచేసి ఆరాధించి పరిశుద్ధులుగాను, నిర్దోషులుగా జీవించి ఆయన ద్వారానే మనల్ని తన దగ్గరకు రమ్మని జగత్తు పునాది వేయబడక ముందే దేవుడు సంకల్పించాడని అదే వాక్యము చెబుతున్నది **(ఎఫెసి 1:4-6).**

# 12

## లేఖనాలలో క్రీస్తును గూర్చి వ్రాయబడినవి

నాటినుండి నేటివరకు ఎంతోమంది భక్తులు వూహించి నమ్ముతున్నట్లుగా శరీరధారియైన యేసు క్రీస్తు ప్రభువుకు తాను పరలోకములో వున్నప్పటి సంగతులన్నీ గుర్తుకులేవు. తాను మనుష్యుల దయయందును, దేవుని దయయందును దినదినము వర్ధిల్లుచున్నపుడు **(లూకా 2:51-52)** తన తల్లియైన మరియమ్మ గారి ద్వారా వినిన సంగతులు, మరియు తాను లేఖనాలను చదివి నేర్చుకొనగా గుర్తుకువచ్చిన వాటిని గూర్చి ఆలోచించి గ్రహించి ఇవన్నియు నాగురించే వ్రాయబడినవని జ్ఞాపకము చేసుకున్నాడని లేఖనాల పరంగానే గ్రహించవచ్చును **(లూకా 4:16-21)**. మానవ మాత్రుడైన తండ్రినుండి పుట్టకపోయినా ఆయన శరీరము మనలాంటి అనగా అబ్రహాము సంతాన స్వభావముగల మానవురాలైన తల్లి నుండే వచ్చినది గనుక ఆయన మన లాంటి రక్త మాంసములకున్న స్వభావమునే కలిగివున్నాడు **(హెబ్రీ 2 :14-18)**.

యేసు తన స్వశక్తితో కష్టపడి చేతి సహాయం లేని రాయి ఈయనే కదా! (దానియేలు 2:44). దేవుని పనిచేసి

మనలాంటి పాప శరీరముతోనే సాతానుపై, పాపముపై విజయాన్ని పొందాడు గనుకనే మనుషులందరికి ప్రభువుగా , తనను దేవుని కుమారుడని నమ్మిన తన రాజ్యములోని రాజులందరికినికి, లోకరాజ్యాలలోని రాజులందరికి కూడా రాజుగా, మనుషులకు దేవునికి మద్యవర్తిగా అనగా యాజకుడిగా కూడా దేవునిచేత నియమింపబడ్డాడు. ఈ లోకసంభందమైన పాప శరీరాకారముతోనే **“శరీరము ననుసరింపక ఆత్మ ననుసరించియే నడుచుకొను మనయందు ధర్మశాస్త్ర సంబంధమైన నీతివిధి నెరవేర్చబడవలెనని పాప పరిహార నిమిత్తము దేవుడు తన సొంత కుమారుని పాపశరీరాకారముతో పంపి, ఆయన శరీరమందు పాపమునకు శిక్ష విధించెను.”** (రోమా 8:4) ఈ లోకాన్ని అనగా శరీరాశ, నేత్రాశ, జీవపు డంబాన్ని జయించాడు. తన మొదటి రాకడలో మాములు మానవ శరీరంతో వచ్చినా తన రెండవ రాకడలో మాత్రం పాపములేని మహిమ శరీరముతో వచ్చి **(హెబ్రీ 9:26,27)** లోకానికి తీర్పు తీరుస్తాడు.  ఒకప్పుడు సర్వేశ్వరుడైన దేవునియొద్ద వాక్యమైన దేవుడుగా వున్నటువంటి ఈ యేసు క్రీస్తు నరుడిగా ఈ లోకములోనికి రాకముందు ఆయనను గూర్చి తన,మన తండ్రియైన దేవుడే తన ప్రవక్తలద్వారా వ్రాయించిన కొన్ని ముఖ్యమైన సంగతులను మాత్రమే క్లుప్తముగా ఆలోచిద్దాము.

నీ బాల్య దినములయందే  నీ సృష్టికర్తను స్మరించమంటే **(ప్రసంగి 12:2)** తన 12వ యేట నుండే తండ్రియైన దేవుని పనిలోవున్నాడు **(లూకా 2:40-50)**. కీర్తన గ్రంధములోని ప్రవచనాలను పలికాడు, సామెతలలో చెప్పబడిన దాని ప్రకారము నడిచాడు.... యెషయా గ్రంధములోవి చెప్పినట్లుగా రాజ్యభారాన్ని మోసి **(యెషయా 9:6)**, వధకు తేబడిన గొర్రెపిల్లవలే మౌనముగా వుండి వారి (ఇశ్రాయేలీయుల) అతిక్రమములకు బట్టి గాయపర్చబడి, ఈనాటి మనందరి పాప విమోచన కోసము తన రక్తాన్ని కార్చి అందరి కోసము విజ్ఞాపన చేశాడు. **(యెషయా 53:1-12)**. ఆయనను గూర్చి వ్రాయబడిన వాటన్నింటిని నెరవేర్చాడు (లూకా 24:44).  కాబట్టే మనలనుగూర్చి కూడా వ్రాసినవాటిని నెరవేర్చమన్నాడు. అదే మనము చేయవలసిన ఆరాధనా విధానం అని చెప్పి, తాను చేసి చూపించి, మనకు మార్గ దర్శకుడైనాడు. తాను మనిషిగా ఈ లోకానికొచ్చినా, దేవుని పని చేసి ఆయన తరములోని వారితో దేవుడనిపించుకొని (యెషయా 9:6) దేవలోకానికి అనగా పరలోకానికి తిరిగివెళ్ళాడు.

# 13

## మనిషి ఎందుకు పుట్టాడు?

నాటి నుండి నేటి వరకు కూడా చాలామంది బోధకులు, క్రైస్తవులు అనుకొన్నట్లుగా క్రీస్తు కొరకు ముందుగా వ్రాయబడింది గనుక ఆయన అలాగే చేశాడు. కాని మనం గురించి ఏమి వ్రాయలేదు గదా అని అనుకొంటున్నారు. కాని దేవుడు పక్షపాతి కాడు. మనం పుట్టక ముందే మనం ఏం చేయాలో ఒక్కొక్కరికి ఒక్కోవిధంగా వారి వారి నుదుటిమీదనో, చేతి గీతలలోనో, తలల మీదనో కాక తన పిల్లలైన మనుష్యులందరి కోసం ఒకే విధంగా ఒకే గ్రంధముగా ముందే వ్రాయించాడు. **"ఎట్లనగా! తన ప్రియుని యందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపా మహిమకు కీర్తి కలుగునట్లుగా తన చిత్త ప్రకారమైన దయా సంకల్పము చొప్పున యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులను (పిల్లలను)గా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసం నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును, నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయక మునుపే**

**ప్రేమ చేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను"** (ఎఫెసీ 1:4-6). మరియు **"వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియై ఉన్నాము."** (ఎఫెసి 2:10).

మనుషులు ఏదైనా కొనాలన్నా, కనుగొనాలన్నా, సృష్టించాలన్నా లేక తయారుచేయాలన్నా అనవసరంగా ఏదీ చేయరు. దేనినైనా తయారుచేయక ముందే దానికి కారణం లేక అవసరం గూర్చి ముందే ఆలోచిస్తారు, వ్రాసుకొంటారు. అలాగే దేవుడు మనల్ని కనాలని లేక సృష్టించాలని అనుకొన్నప్పుడు మనం ఏం చేయాలో ముందే అనుకొన్నాడు. మనం ఈ భూమిపై పుట్టకముందే వాటిని తన గ్రంధములో అనగా ఈ బైబిలోనే వ్రాయించాడు. ఆయన కారణం లేకుండా ఏ పని చేయడు. అందుకే మనం అందరం దేవుని ఇష్టానుసారంగా పుట్టినవారము. కారణ జన్ములం. ఇంతకీ ఏమిటా కారణం? (నేను వ్రాసిన **"మనిషి జన్మ ఎందుకు"** అనే పుస్తకం చదవండి, పూర్తిగా మన జన్మకు కారణాన్ని తెలుసుకోగలరు).

మనం పుట్టక మునుపే కొన్ని పనులను మన కోసం నిర్ణయించాడు. వాటియందు మనం నడుచుకోవాలని లేదా వాటిని నెరవేర్చాలని ఆయన సంకల్పం, వాటి యందు అనగా సత్క్రియలు చేయుటకై మనం క్రీస్తునందు పుట్టింపబడ్డాము అని చెప్పుచున్నాడు. సత్క్రియలు అంటే ఏమిటి? అని చాలా చోట్ల చాలామందిని అడిగాను. అందరూ మంచి పనులు లేక మంచి క్రియలు అన్నారు. ఈ జవాబులు లోకసంబంధంగా కొంతవరకు నిజంగావచ్చు గాని వాక్యపరంగా ఈ మాట నిజంకాదు. ఎందుకంటే మంచి అనేదానికి ఒక స్టాండర్డ్ అనగా కొలమానం ఉంటుంది. అయినా ఈ లోకంలో ఒకరి మంచి మరొకరికి చెడుగా అనిపించవచ్చు. అలాగే ఈ లోకంలో ఉన్న ఇప్పటి మంచి రేపటికి చెడుగా మారిపోవచ్చును గదా. ఆలోచించండి ఈ లోకంలోని నీతి న్యాయం ఎప్పటికప్పుడు మార్పులకు చేర్పులకు లోనైపోతున్నాయి. పదిమంది కలిసి అన్యాయాన్ని న్యాయంగా కూడా చేస్తున్నారు. కాబట్టి మనుషుల భాషల్లో, భావాల్లోని మంచి అసలు మంచేకాదు ఎందుకంటే నేడు ఏ మనిషి అయినా మంచివాడిగా ఉన్నాడా? మీరే చెప్పండి.

**అందరికీ నచ్చినది అందరూ మెచ్చేది దేవుడు చెప్పిన క్రియలు లేదా పనులే గనుక సత్‌క్రియలు అనగా సత్+క్రియలు అని భావం. సత్ అనగా సత్యము అని, క్రియలు అనగా పనులని అర్ధం గదా! సత్యము అనగా అబద్దముకానిది లేక నిజము అని చెప్పకూడదు. ఎందుకనగా బైబిల్‌కు బైబిలే సమాధానంగా క్రైస్తవులు ఆలోచించాలి కానీ మానవ బుఃర్రతో ఆలోచించరాదు. సత్యము అనగా వాక్యము(యెహాను 17:17). అంటే సత్‌క్రియలు అనగా వాక్యసంబంధమైన క్రియలు లేక వాక్యములోని క్రియలు (పనులు) చేయుటకే మనం పుట్టాం. ఈ పనులన్నీ మనం పుట్టక ముందే పుట్టాయి ఎందుకంటే సృష్టికన్నా ముందే పుట్టింది వాక్యము (సత్యం-క్రీస్తు)అని మర్చిపోకూడదు.**

ఈ లోకంలో చాలా మంది క్రైస్తవులు, క్రైస్తవేతరులు అనుకొంటున్నారు మాకు ఏ పాపము తెలియదు. మేం ఏమి తప్పు చేయడంలేదు పైగా ఈ లోకంలో చాలా దానధర్మాలు, మంచి పనులు చేస్తున్నాం గనుక తప్పక స్వర్గం లేక పరలోకం పోతాం అని నమ్ముతున్నారు. తప్పు చేయనంత మాత్రాన మంచివాడివా? తాగక, తినక, వ్యభిచారం చేయలేదనుకో నీ వల్ల దేవునికేం లాభం. తప్పుడు పనులు చేయకుండా ఉంటే నీకు లాభం. ఎవరికీ అన్యాయం చేయనంత మాత్రాన న్యాయవంతుడివా లేక పుణ్యాత్ముడవవుతావా? పుణ్యం (మేలు) చేస్తే పుణ్యాత్ముడవవుతావా? ఆలోచించు. మనం చేస్తున్న దానం, ధర్మం అన్నీ ఈ లోకంలో జీవించే శరీరానికే గదా! నాశనం అయ్యే లోకంలోను నుండి పుట్టిన ఈ శరీరం కేవలం నిష్ప్రయోజనం **(యోహాను 6:63)** అనియు శరీరాన్ని దానికి కావలసినవైన నీవు ఇచ్చే దానం, ధర్మం అయిన భోజనపదార్థములను కూడా నాశనం చేస్తాను అంటున్నాడు దేవుడు. **(1కొరింథీ 6:11,12)** అంటే నీవు చేసే మేలు లేక పుణ్యం ఈ లోకంలో బ్రతకటానికి ఉపయోగపడుతుందే తప్ప నీవు నేను పరలోకం చేరటానికి ఉపయోగపడుతుందా?చెప్పండి. అందుకే ఈ లోకన్యాయం ప్రకారం చెడుపనులు చేయనంత మాత్రాన లేక మానినంత మాత్రాన మనం పరలోకం చేరలేం గాని దేవుడు వ్రాయించిన సత్‌క్రియలు చేస్తేనే అనగా దేవుని పని చేస్తేనే పరలోకం వెళ్ళగలం. **అంటే మనం పుట్టిందే దేవుని పని చేయటానికి అనగా ఆయనను**

**ఆరాధించడానికి లేక ప్రేమించడానికి అన్నమాట. చెడు చేయకుండా ఉండేవాక్యానుసారమైన మంచి క్రియలు చేయడమే సత్క్రియలు చేయడం (ఎఫెసి 4:25-32).**

ఇంతకీ మనం ఏం పనులు చేయాలని తన వాక్యం (బైబిల్)లో వ్రాయించాడు. బైబిల్‌లో అంతా ఆయన చెప్పిన పనులే ఉన్నాయి. ముఖ్యంగా క్రీస్తు సత్యము చెప్పి వెళ్ళితే ఆయన తర్వాత వచ్చిన పరిశుద్ధాత్ముడు మనల్ని సర్వసత్యములోనికి నడిపించాడు. అపోస్తులుల కార్యములనుండి యూదా పత్రిక వరకు మనం అనగా క్రైస్తవులు చేయవలసిన పనులెన్నో ఉన్నాయి. అందులో మొదటిది సర్వలోకంలో ఉన్న ఈ ప్రజలకు సువార్తను ప్రకటించి వారిని వెలుగునొద్దకు నడిపించి మనం పొందిన మేలు (పరలోక రాజ్యం) అందరికీ అందించాలి. "నిన్నువలే నీ పొరుగువారిని ప్రేమించుము" **(యోహాను 13:34-35, గలతీ 5:14)** అనే మాటనే ఆత్మీయంగా ఆలోచించితే మనం అనగా మన ఆత్మను పరలోకం వెళ్ళేంతగా ప్రేమించుకొన్నట్లు మన సహోదరుడు గూడా దైవ స్వరూపియైన ఆత్మయే గనుక అతను గూడా పరలోకంలో చేరేంతగా అతనినిగూడా ప్రేమించాలి. అనగా అతనికి నిజమైన వాక్యం సువార్త చెప్పాలి. అది విని విశ్వసించితేనే అతడు పరలోకం చేరుతాడు.

అందుకే పౌలుగారు "కొండలు పెకలించే విశ్వాసమున్నా, బీదల పోషణకై నా ఆస్తి అంతా ఇచ్చినా, కాల్చబడుటకు నా శరీరాన్ని ఇచ్చినా ప్రేమ (ఆరాధన ) లేని వాడనైతే నేను వ్యర్ధుడను అన్నాడు **(1కొరింథీ 13:1-3)**. (నేను రచించిన **"మానవ మేధస్సుకందని ప్రేమ"** అను పుస్తకం చదవండి. పూర్తిగా ప్రేమ అంటే ఏమిటో అర్థం అవుతుంది). మన అందరి ఆలోచన ప్రకారంగా ప్రేమ ఉంటేనే కదా తన ఆస్తిని, అవసరమైతే తన శరీరాన్ని కూడా కాల్చడానికి బీదలకోసం ఇస్తాడు. మరి ఇక్కడ ఇంత త్యాగం చేశాక కూడా ప్రేమ లేదంటాడేమిటి? అని అనకూడదు అంటే వాక్యప్రకారం ప్రవర్తించాలి, అనగా వాక్యంలో చెప్పిన పనులు చేయాలి. అప్పుడే దేవునిని ప్రేమించినట్లు మరియు నీ సహోదరున్ని ప్రేమించినట్లు అవుతుంది. కానీ నేటి క్రైస్తవ్యం వారానికొకసారి వెళ్ళి వాక్యం వినటమే దేవునిని ఆరాధించటం అనే మాయలో పడిపోయింది. మనం చర్చిలకు, మందిరాలకు, సభలకు వెళ్ళేది

వాక్యం వినటానికే కదా! అయితే ఆ వాక్యం ఏం చెబుతుందో తెలుసా? వాక్యం విని బయటికి వెళ్ళాక వాక్య ప్రకారం ప్రవర్తించమని **(యాకోబు 1:19-25)** లేక దేవుని పని చేయమని చెబుతుందిగదా!

అంటే ప్రతి ఆదివారం చర్చిలకు వెళ్ళేది దేవుని పని ఎలాచేయాలో తెలుసుకోవటం లేదా పనిని గూర్చి నేర్చుకోవటానికి వెళ్ళుతున్నాం అన్నమాట. వినడమంటే ఏంపని చెయ్యాలో నేర్చుకోవటమే కదా! కాని వినటం పని చేయటం (ఆరాధించటం) ఎలా అవుతుంది? ఓసారి ఆలోచించండి. సాతానుగాడు మన దేహమనే దేవాలయాన్ని కాదని మనం కట్టిన జీవంలేని కట్టడాన్ని (చర్చీ బిల్డింగునే) దేవాలయం అని మన చేతనే అనిపించి అక్కడ కొంచెం సేపు కూర్చుని, నీ శరీరానికి మాత్రమే కావలసినవి అడుక్కొని, కొన్ని వాక్యాలు కొంతసేపు వినటమే ఆరాధన అనే మాయలో ముంచాడు నేటి క్రైస్తవులను. అలాగని చర్చీలలోనికి వెళ్ళవద్దని కాదు అక్కడికి తప్పనిసరిగా వెళ్ళితీరాలి. పనిచేయాలంటే ట్రైనింగ్ చేయాలి గదా! వినటం అనేది పనిలో ఒక ముఖ్య భాగం మాత్రమే. “కొందరు మానుకొనుచున్నట్లుగా, సమాజముగా కూడుట మానక ఒకనికొకడు హెచ్చరించుచు, ఆ దినము (రెండవ రాకడ) సమీపించుట మీరు చూచిన కొలది మరీ ఎక్కువగా ఆలాగు చేయుచూ (కూడుకొనుచూ), ప్రేమ (పని) చూపుటకును, సత్కార్యములు చేయుటకును (దైవారాధన) ఒకరినొకరు పురికొల్పవలెనని ఆలోచింతము” **(హెబ్రీ 10:25)**. వారానికోసారికాదు గాని అవసరాన్ని బట్టి రోజుకు కొన్ని సార్లు కూడా కూడుకొని తీరాలి.

ఇంకా లోతుగా ఆలోచిస్తే చాలామంది ప్రార్థనే స్తుతి ఆరాధన అనే ముసుగులో ఉన్నారు. కేవలం మోకరించి ప్రార్థించితే చాలు అవతలివాడు మారిపోతాడు అనే నమ్మకంలో మరికొందరున్నారు. మోకరించి ప్రార్దించేది, మనం చేయబోయే పనికి (ఆరాధనకు) సహాయాన్ని అర్థించడమే కాని ఆరాధన కాదది. మనం ఏది అడుగవలెనో, ఏది అడుగకూడదో అన్నీ వాక్యంలో వ్రాయబడిఉన్నాయి. మనం జాగ్రత్తగా చదివి గ్రహించుకొని మనమే మారాలి. కేవలం ప్రార్ధనే అవతలి వారిని మార్చగలదు అనుకొంటే క్రీస్తు కూడా కేవలం ప్రార్ధన చేసుకుంటూనే గడిపేవాడు. మనం ప్రార్థించిన తర్వాత వారికి బోధచేస్తేనే అది విని అవతలివారు మారతారు.

అందుకే సర్వలోకానికి వెళ్ళి సువార్త ప్రకటించమన్నాడు మరియు “వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్ధన చేయుదురు? వినని వానిని ఎట్లు విశ్వసించెదరు? ప్రకటించువాడు లేకుండా వారెట్లు విందురు? ప్రకటించువారు పంపబడని యెడల ఎట్లు ప్రకటింతురు?” **(రోమా 10:14-15)**.

ప్రకటించడమంటే మనము పనిచేయడమే మరియు సరియైన వాక్యము చెప్పే వారి మనస్సు మారేటట్లు బోధించే బోధకులను లేదా బోధ వారికి అందించమని ప్రార్థించాలి. అదే ఆరాధనలో ఓ భాగం అంతేగాని అదేపనిగా పనిమానేసి గొలుసు ప్రార్ధన అనో ఇంకేదో అని చేసి దానినే స్తుతి ఆరాధన అనకూడదు. ప్రార్ధన వలన మనకు చాలా ఉపయోగము. ప్రార్ధన యెడల పట్టుదల కలిగి ఉండమన్నాడు. కానీ అదే పనిగా ప్రార్థించమనలేదు. యెడతెగక ప్రార్థించడమంటే పనిమానేసి (ఉద్యోగము-సువార్త) అని కాదు. పనిచేస్తూనే ప్రార్థించవచ్చును. కాని సువార్త చెప్పక కేవలం ప్రార్ధనే చేస్తే దాని వలన దేవునికేమి ఉపయోగము. నీవు ప్రార్థించి సహాయము లేక బలము పొంది దేవుని పనిచేస్తేనే దేవునికి ఉపయోగము అనగా ఆయన చెప్పిన పని చేసినపుడే, రాజ్య సువార్తను ప్రకటించితేనే దేవుని సంకల్పము నెరవేరుతుంది అని మరిచిపోకండి.

# 14

## సత్కార్యములు

సువార్త ప్రకటనతో పాటు మనం తప్పని సరిగా చేయవలసిన అతి ముఖ్యమైన సత్క్రియలను–సత్యసంబంధమైన క్రియలు అనగా వాక్య సంబంధమైన పనులు కొన్నింటిని మాత్రము మీ ముందుంచదలిచాను. రోమాపత్రిక 12వ అధ్యాయములో మనం చేయవలసిన (పనులను) ఆరాధనను గూర్చి వ్రాయించాడు దేవుడు. మిగతా పత్రికలన్నింటిలో కూడా ఉన్నవిగాని, అన్నీ వ్రాయాలంటే సమయము, స్థలం సరిపోదు. మరో బైబిల్ లాంటి పుస్తకం వ్రాయాల్సి ఉంటుంది. కాబట్టి కేవలం క్రొత్త నిబంధనలోని పత్రికలన్నీ జాగ్రత్తగా పరిశీలించి, పరిశోధించి చదువుకున్నా సరిపోతుంది. ఇక్కడ కూడా చాలా క్లుప్తంగా వ్రాయుచున్నాను.

**<u>రోమా 12 : 1 నుండి 2 :</u> "సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ యుక్తమైనది. మీరు ఈ లోకమర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి."** ఇక్కడ దేవుడు మనకిచ్చిన శరీరమును పరిశుద్ధముగాను, సజీవయాగంగా ఆయనకు అనుకూలమైన విధానంగాను సమర్పించమంటున్నాడు. మన శరీరం ఆయన స్వహస్తములతో కట్టుకొన్నాడు గనుక ఆయన (ఆత్మ) ఉండటానికి మాత్రమే ప్రత్యేకించమంటున్నాడు. ఉదా॥ మనకు దేవుడు కన్ను ఇచ్చింది మనకిష్టమొచ్చినట్లుగా చూడటానికేకాదు ఆయన కిష్టమైన దానిని కూడా చూడాలి. ఎందుకంటే ఒక కారు ఉందనుకోండి దానికి హెడ్‌లైట్లు ఉంటాయి గదా ఆ లైట్లు కారుకు అవసరమా? దానిలో కూర్చుని దానిని నడిపించే వారికవసరమా? ఒక్కసారి ఆలోచించండి అంతా అర్థం అవుతుంది. అలాగే మన శరారానికి ఉన్న కన్నులు (లైట్లు) శరీరానికి అవసరం లేదు. దానిని నడిపించే ఆత్మకు అవసరమైయున్నవి **(యోహాను 6:63)** కనుకనే ఆత్మానుసారంగా వాటిని ఉపయోగించవలసిన వారమై యున్నాము. అలాగే ప్రతి అవయవముతో ఆయన పని (ఆయనను ఆరాధించాలి) చేయాలి. గనుకనే ఈ శరీరానికి అవయవాలున్నాయని గమనించి వాటిని ఆయన కోసం ఉపయోగించాలి. అనగా మనం పరలోకం వెళ్ళటానికే మన పనే దేవుని పనిగా చేయాలని గ్రహించాలి.

**<u>రోమా 12 : 3 నుండి 8:</u>** "..... ఒక్క శరీరములో మనకు అనేక అవయములుండినను, ఈ అవయవములన్నింటికిని ఒక్కటే పనియేలాగు ఉండునో, అలాగునే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకరికొకరము ప్రత్యేకముగా అవయవములమై యున్నాము..." ఇక్కడ సంఘముగా కలిసి ఐక్యంగా ఎవరిపని వారు చెయ్యాలి. అందరము ఒక తండ్రి ఆత్మలోని భాగాలమే గనుక ఐక్యముగా ఉండాలని, విడిపోకూడదని, ఎవరినీ విభజింపకూడదని చెప్పాడు. ఎలాంటి పక్షపాతము చూపకూడదు. ఒకరికొకరు వ్యతిరేకంగా మాట్లాడి నలుగురిలో నవ్వులపాలు కాకూడదు. సంఘంలో/సమాజంలో అన్ని వృత్తులవారి అవసరం

ఉన్నది. ఎ ఒక్కరు లేకున్న మన పని జరుగదు కూడా! ఎందుకంటే మనకు భాగమై ఉన్న పరమాత్మకు ఎలాంటి పక్షపాతము లేదు గనుక. ఈ పనిని బట్టి మనకు సంఘాలు, సంస్థలు, బోర్డులు, వాటికి పేర్లు ఎన్ని ఉన్నా, వాటిలో బోధకులు ఎంతమంది ఉన్నా వారికి ఎన్నో ప్రత్యేక వరాలున్నాయని చెప్పుకొన్నా బోధమాత్రం – ఆరాధనా విధానం మాత్రం మారకూడదు కదా!

**<u>రోమా 12 : 9 :</u> "మీ ప్రేమ నిష్కపటమైనదై ఉండవలెను. చెడ్డదానిని అసహ్యించుకొని మంచి దానిని హత్తుకొని యుండుడి."** మన ప్రేమ కపటములేనిదై అనగా ఎలాంటి స్వలాభాన్ని ఆశించకూడదు. చెడ్డదానిని అసహ్యించుకుని, మంచి దానిని హత్తుకొనుడి అంటున్నాడు. అనగా ఈనాడు క్రైస్తవులలో చాలా మంది ఇతరులలోని చెడును అసహ్యించుకోవటం కన్నా దానినే హత్తుకొంటున్నారు. యేసు పాపిని ప్రేమించి వారిలోని పాపాన్ని ద్వేషించమన్నాడు. అనగా ఎదుటివారు ఏదైనా శారీరకమైన తప్పుడు పనులు (అసహ్యమైనవి) చేస్తే వాటిని అసహ్యించుకోవాలి. అనగా వారి తప్పులు కనీసం ఆలోచనలోనికి కూడా రానీయకూడదు. వాటివైపు కన్నెత్తి చూడకూడదు. కాని మనం వాటినే హత్తుకొంటున్నాం అనగా అదే పనిగా వారి పాపాలు జ్ఞాపకం చేసుకుంటూ వాటినే ప్రకటించుచున్నాం. అందుకే లోకంలో పాపం పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. మన తలంపులు దేవుని తలంపులకు భిన్నంగా ఉండి సంఘం, సమాజం రోజు రోజుకు చెడిపోతుంది. యేసుక్రీస్తునొద్దకు ఒక వ్యభిచారం చేసిన స్త్రీని తీసుకొచ్చినపుడు ఆయన ఆమెను 'అమ్మా' అన్నాడు. అదే మనమైతే! ఆలోచించండి! వ్యభిచారం అనే చెడ్డ పదాన్ని కూడా తన పెదవులతో వాడలేదాయన. పాపం చేయని వాడు రాయి వేయమని చెప్పిన ఆయన ఏ పాపం చేయనివాడుకదా! ఆయనకు రాయివేసే అవకాశం మరియు అధికారం ఉన్నా గాని ఆమెపై రాయి వేయక ఆమె పాపాన్ని జ్ఞాపకం చేసుకోక వదిలివేశాడు. అదీ మంచి దానిని హత్తు కోవడం అంటే.

అదే మన సంఘంలోని ఒకరి కూతురో/కుమారుడో తప్పు చేస్తే ఆ వార్తను అందరికీ చెప్పేదాక నిద్రపోని ఘనులు చాలా మంది ఉన్నారు. అలాగే మన సంఘంలో ఒకరి పిల్లలు లేక సంఘంలోని వారికి ఉన్నత విద్యనో/చదువులో ఫస్ట్ లేక బంగారుపతకాలు వచ్చాయి అని తెలిస్తే ఆ సంగతి ఊరంతా పనిగట్టుకొని

చెబుతామా? అందరూ వారి ఇంటికి ప్రత్యేకంగా వెళ్ళి అభినందిస్తారా? అదీ మంచిని హత్తుకోవడం అంటే. ఎదుటివారిలోని మంచిని ప్రకటిస్తే మంచి దానిని హత్తుకున్నట్లు లేక చెడును ప్రకటిస్తే చెడ్డదానిని అనగా వారి పాపాన్ని (జ్ఞాపకం చేయడం)ఆరాధించుచూ చెడ్డదానిని హత్తుకొన్నట్లు అని గమనించాలి. మనం ఏ తప్పు చేయకపోయినాగాని ఎదుటివారి పాపాన్ని ప్రకటించినా కూడా భయంకరమైన తప్పేనని, ఇది మరణకరమైన పాపం అని మాత్రం మరచిపోకండి.

**<u>రోమా 12 : 10 నుండి 11 :</u> "సహోదర ప్రేమ విషయములో ఒకనికొకడు అనురాగముగలవారై, ఘన విషయములో ఒకనికొకరు గొప్పగా ఎంచుకొనుడి. ఆసక్తి విషయంలో మాంద్యులు కాక, ఆత్మయందు తీవ్రతగలవారై ప్రభువును సేవించుడి."** ఈ రోజుల్లో ఏ ఇద్దరు సహోదరులుగాని/సోదరీమణులుగాని కలుసుకొన్నపుడు వారిలో ఒకరికన్నా, మరొకరు గొప్పగా కనిపించాలని ఎన్నో రకాలుగా ప్రయత్నిస్తున్నారు. మీకన్నా నేను ఎన్నో రెట్లు గొప్పవాన్ని అనే అహంభావం కనబరుచుచున్నారు. కాని నిజంగా క్రీస్తును నమ్మిన దేవుని కుమారులైతే నాకన్నా ఎదుటివాడే ఘణుడు అనే భావంతో అనగా సాత్వీకులుగా ఉండాలి. అప్పుడు మనం క్రీస్తులా దేవునిని సంతోషపరచిన (ఆరాధించిన) వారం అవుతాం. ప్రతి విషయంలో ఆసక్తిని కలిగి సోమరులుకాక (మాంద్యులు) ప్రతి ఒక్కరు ఆత్మయందు తీవ్రంగా ఆలోచించి అందరికన్నా నేనే ఎక్కువగా ప్రభువును సేవించాలి, అనేకులను రక్షణలోకి నడిపించాలి అనే తపన (Passion) కలిగి ఉండాలి.

**<u>రోమా 12 : 12 నుండి 13 :</u> "నిరీక్షణ గలవారై సంతోషించుచు, శ్రమ యందు ఓర్పుగలవారై, ప్రార్ధన యందు పట్టుదల కలిగి యుండుడి. పరిశుద్ధుల అవసరములలో పాలుపొందుచూ శ్రద్ధగా ఆతిధ్యమిచ్చు చుండుడి."** ఈ శరీరంలో ఉన్నంతకాలము శ్రమలు, నిందలు, రోగాలు, లాభనష్టాలు తప్పవుగదా! మనం దేవుని అడిగినా ఒకవేళ ఆయన ఈ లోక సంబంధమైన ఆశీర్వాదములను మనకు ఇవ్వకపోయినా, పరలోకసంబందమైన ఆశీర్వాదములను ఎప్పుడో మనకనుగ్రహించాడని **"మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక, ఆయన క్రీస్తు నందు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతీ ఆశీర్వాదమును మన కనుగ్రహించెను"** (ఎఫెసి 1:3) మరువక ఆయనకున్న ఓర్పును లేదా

దీర్ఘశాంతమును మనము కలిగి ఉండాలి. మనం నిరీక్షించేది ఈ శరీరములో నుండి విడుదలపొంది పరలోకం చేరాలని మాత్రమేనని నిరీక్షించాలి. యేసురాకడ వరకు లేదా మన బ్రతుకు అంతము వరకు అన్నింటిని సహించాలి **"మరియు అంతము వరకు సహించిన వాడెవడో వాడే రక్షింపబడి"** (మత్తయి 24:13). ప్రార్ధన మరువక పరిశుద్ధులయిన సోదరులకు సహాయం చెయ్యాలి. వారికి ఆథిత్యము ఇవ్వాలి. వారి నుండి ఏది ఆశింపక అనగా మనలను మళ్ళీ వారి విందులకు పిలుస్తారా? లేదా? అనే ఆరాటంతో కాక మరియు ఈరోజు మనమేదైనా కానుకవేస్తే మళ్ళీ మన ఇంట్లో కార్యము జరిగినపుడుతిరిగి కానుక వేస్తారా? అనే స్వార్ధపు ఆలోచనరాకుండా సహకరించాలి.

**<u>రోమా 12 : 14 నుండి 16 :</u> "మిమ్మును హింసించు వారిని దీవించుడి, దీవించుడి గాని శపించవద్దు. సంతోషించు వారితో సంతోషించుడి, ఏడ్చు వారితో ఏడ్చుడి, ఒకనితో ఒకడు మనస్సు కలిసి యుండుడి. హెచ్చు వాటి యందు మనస్సుంచక తగ్గువాటి యందు ఆసక్తులై ఉండుడి. మీకు మీరే బుద్ధిమంతులనుకొనవద్దు."** మన శరీరానికి నచ్చని అతి భయంకరమైన ఆజ్ఞఇది అని నేనంటాను మరి మీరేమంటారు. చాలామంది అనుకొన్నట్లు శరీరానికి దెబ్బలు తగిలితే బాధ, హింస కలిగింది అనుకొంటారు. దెబ్బలైనా లేక గాయములైనా నొప్పి, బాధ కొన్ని రోజులకు మానిపోతాయి. కానీ తిట్లు మాత్రం జీవితాంతం గుర్తుండి క్షణ క్షణం గాయం చేస్తుంటాయి గదా. మాటలతో మర్డర్ చేయవచ్చు లేక అవతలివాడు చనిపోయేటట్లు అయినా చేయవచ్చుననేది జగమెరిగిన పచ్చినిజం. రెండు దెబ్బలు కొట్టండి కానీ తిట్టకండి అని అంటారు చాలా మంది. మన శరీరానికి దాని కోరికలనే గుర్రాలకి కళ్ళెంవేసి దేవునిని మహిమ పరచడానికి ఈ లోకంలోనికి వచ్చాం. అవతలివాడు కేవలం చిన్న తప్పుచేస్తేనే తిట్టు లేక హింసించు అనే ఈ శరీరం దాన్ని హింసించిన వారిని హింసిచకుండా ఊర్కోనిస్తుందా? చాలా మంది కోర్కెలను నశింపచేయాలని లేదా శరీరాన్ని కంట్రోల్ చేయాలని చాలాసార్లు ఉపవాసముంచో, తిండి తగ్గించడమో, వేర్వేరు అభ్యాసాలు చేయడమో చేస్తుంటారు. ఆహారపు అలవాట్లు మానేస్తే కొంత వరకు మాత్రమే అదుపుచేయగలం కానీ బలహీనంగా ఉన్నా, నిద్రలో ఉన్నా నీకు కోరికలు లేదా ఆలోచనలు రావా? ఆలోచించండి.

మనవాళ్ళు ప్రతి సం॥ము 40 రోజులు ఉపవాసముండి (దేవుడు బైబిల్‌లో మనకు చెప్పకపోయినా) మహాభక్తులమై పోయాం అని సంబరపడి పోతున్నారు. 40 రోజుల ఉపవాసం కాదు దేవునికి కావాల్సింది నిన్ను తిట్టిన వాడిని తిట్టకుండా 4 (నాలుగు) క్షణాలు ఉండగలవా? అని దేవుడు కోరుచున్నాడు మరియు వారిని తిట్టకుండా లేకా శపించకుండా ఉండి దీవించాలి అంటున్నాడు. తిట్టిన వారిని తిట్టకుండా ఉండడమే చేతకావడం లేదు కదా! ఇక దీవించే కార్యక్రమమెప్పుడు మొదలుపెడతారు. అలా దీవించడమే నిజమైన దైవారాధన కాదా? ఒకసారి చివరిక్షణంలో యేసు ప్రభువు ఏం చేశాడో జ్ఞాపకం చేసుకుందాం. సిలువలో ఆయన ఉన్నపుడు ఆయనను అవమానించి, తిట్టి, బల్లెముతో పొడిచి హింసించినా, తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు, వీరిని క్షమించమన్నాడు. ఒకవేళ మన సహోదరుడే మనల్ని హింసించు చున్నాడంటే నిజంగా అతడు మనలాంటి దేవుని ఆత్మనే గదా! అతను ఎందుకలా ప్రవర్తిస్తున్నాడు అని ఆలోచిస్తే అతనిలో సాతాను దూరి తిడుతున్నాడే కాని అతడు కాదు అని ఆలోచించిన నాడు, నిజంగా మనం మనల్ని హింసంచిన వారిని హింసించక దీవించగలం కూడా. అంతేగాని, నా కులం,బలం,ఆస్థి, అంతస్తు, పలుకుబడి ఏమవ్వాలి అని ఎంత మాత్రం ఆలోచించక మనం ఎంత గొప్పవారమైనా, మనకు ఎంత గొప్ప పలుకుబడి ఉన్నా మనల్ని మనం తగ్గించుకోవాలి "తను తాను హెచ్చించుకొను వాడు తగ్గించబడును. **"తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చించబడునని చెప్పెను."** (లూకా 18:14). అందుకే అదీ నిజమైన దేవుని "ఆరాధన".

తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును. ఎక్కడ! దేవుని దృష్టిలో, ఆయన రాజ్యంలో సుమా! ఈ లోకం మనల్ని చేతకాని వాడనవచ్చు. ఇంకా హింసించవచ్చును గూడా! మనమెందుకు తగ్గించుకొన్నామో, అతడెందుకు హింసించాడో తెలుసుకొన్నపుడు మాత్రం మనల్ని తప్పకుండా హెచ్చిస్తాడు. ఏది ఏమైనా మనుషుల కోసం కాకుండా దేవుని మెప్పుకోసం తగ్గించుకోవాలి అదే అసలు సిసలైన భక్తి, భయం. ఒకరు సంతోషంలో ఉన్నపుడు వారి సంతోషంలో పాలుపంచుకుంటే మనకూ సంతోషం, మరియు అతని సంతోషం రెండింతలు అవుతుందని అంటారు పెద్దలు. అతడు కూడా దేవుని ఆత్మయే కనుక దేవునిని సంతోషపరచినట్లే అవుతుంది. అతడు

ఏడ్చునపుడు  మనం వారి ఏడ్పులో పాలుపంచుకుంటే అనగా మనం ఏడ్వకపోయినా కనీసం వారి ఏడ్పును ఆపే ప్రయత్నం చేసి అతని బాధలను పంచుకుంటే (వింటే) అతని భారం సగం అవుతుంది. అప్పుడు దేవుని స్వరూపుడైన ఆ ఆత్మబాధలో నీవూ పాలుపంచుకొన్నవాడివి అవుతావు. అలాకాకుండ **"తన సహోదరుని ద్వేషించువాడు నరహంతకుడు"** (1యోహాను 3:15). మాటతోకాక, క్రియలతో ప్రేమించుదాం అంటున్నాడు. వారు కేవలం చెప్పుదురేకాని ఏ మాత్రం పని చేయరు అని ఇశ్రాయేలీయులు, బోధకులు దేవునితో అనిపించుకొన్నట్లు మనం అనిపించుకొనవద్దు. మన శత్రువును కూడా ప్రేమించి వారిని దీవించండి అనే మాటలోని అద్భుతమైన దేవుని ఆలోచన, ప్రేమ నెరిగి, క్రీస్తువలె ప్రవర్తించుదాం. ఇలా చేసినపుడే అసలుసిసలైన దైవారాధకులము  పరలోకపట్టణవాసులము.

**<u>రోమా 12 : 17 నుండి 18 :</u>** **"మనుషులందరి దృష్టికి యోగ్యమైన వాటిని గూర్చి ఆలోచన కలిగియుండుడి.  శక్యమైతే చేతనైనంతమట్టుకు సమస్త మనుష్యులతో సమాధానము కలిగి యుండుడి."** ఈరోజుల్లో ప్రతీవారు నా అంత మంచివాడు, బుద్ధిమంతుడు మరొకడు లేడు అనే వాళ్ళే ఎక్కువగా కన్పిస్తున్నారు. ఎవ్వరినైనా పలకరిస్తే లోకం అంతా చెడిపోయింది బ్రదర్ అంటాడు. ఇతనేదో చాలా మంచివాడయినట్లుగా మాట్లాడటానికి ప్రయత్నిస్తాడు. ఒకడు దొంగగానో/ వ్యభిచారిగానో పట్టుపడ్డా అప్పటికీ ఒప్పుకోకుండా, వాడు దొంగ వీడుదొంగ అని అంటాడే గాని తాను దొంగనని మాత్రం ఎట్టి పరిస్థితిలో ఒప్పుకోడు సుమా! ఇక్కడ దేవుడు చెబుతున్న మాటలను ఆలోచిస్తే అందరితో సమాధానంగా ఉండమంటున్నాడు. అవతలివాడు నాతో సమాధానంగా ఉంటేనే నేను ఉంటాను అనకూడదు. అతడు ఎలాంటివాడైనా మనం మాత్రం సమాధానంగా ఉండటానికి ప్రయత్నించాలి ఇదీ దైవాజ్ఞ. నా చిన్నప్పుడు స్కూల్‌లో మా మాష్టారు చెప్పిన ఓ సంగతి చెబుతాను. "ఒక వ్యక్తి మన ముందునుండి పరుగెడుతున్నాడనుకోండి. మనకు సాధ్యమైతే అతని భుజం తట్టి ప్రోత్సహిస్తే ఇంకా వేగంగా పరుగెడుతాడు. సాధ్యంకాకపోతే అలాగే ఊరికే చూస్తూ, ఊరుకోవాలి కాని మన కాలు అతనికి అడ్డంగా పెట్టకూడదు" అని చెప్పారు. కాబట్టి సాధ్యమైనంత వరకు అందరితో సమాధానపడి దేవుని దృష్టిలో మంచివాడిగా పేరు తెచ్చుకోవాలి. లోకం మెప్పుతో పాటు ఆయన మెప్పు కూడా

పొందినపుడు మాత్రమే ఆయనకు నిజమైన ఆరాధికులం అవుతాం.

<u>**రోమా 12 : 19 నుండి 21 :**</u> **“ప్రియులారా మీకు మీరే పగ తీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి. పగతీర్చుట నా పని. నేనే ప్రతిఫలమునిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడి ఉన్నది. కాబట్టి నీ శత్రువు ఆకలిగొనియుంటే అతనికి భోజనము పెట్టుము. దప్పిగొనియుంటే దాహమిమ్ము. ఆలాగు చేయుట వలన అతని తలమీద నిప్పులు కుప్పగా పోయుదువు. కీడువలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము.”** ఇందులో ఉన్న ఆజ్ఞకూడా మన శరీరానికి నచ్చని మరో అతి భయంకరమైనది. ఈరోజుల్లో మనతో చిన్న పంచాయతీ పెట్టుకొన్న వాడితో లేకా మనం చెప్పిన మాట వినకుండా ఎదురు చెప్పిన వ్యక్తికి వందనాలు చెప్పి పలకరించడానికి కూడా మనం ఇష్టపడడం లేదు. అలాంటిది ఏకంగా శత్రువును ఇంటికి పిలిచి భోజనం పెట్టడమే! కానీ నేటికీ దేవుడెందుకు ఈ మాట చెబుతున్నాడో ఒకసారి జాగ్రత్తగా ఆలోచిస్తే అద్భుతంగా ఉంటుంది కాని అంతటి ఓపిక, సహనం ఎక్కడుంది మరియు భిన్నమైన బోధలో ఎదిగిన ఈ క్రైస్తవుడికి. ఈరోజు క్రైస్తవుడెలా ఉన్నాడంటే! సంఘం/సమాజంలో అబ్రహాము మరియు ఇస్సాకు అనే ఇద్దరు వ్యక్తులకు అస్సలు పడక శత్రుత్వం పెరిగిపోయింది అనుకుందాం! వారి పాస్టర్ కాదు గదా సాక్ష్యాత్తు ఆ యేసుప్రభువే స్వయంగా వచ్చి ఒరే! ఇస్సాకు, అబ్రహాము చాలా మంచివాడురా, వాడిని క్షమించి వాడితో కలిసి ప్రేమతో నా పనిచేయి అన్నాడనుకోండి, అప్పుడు ఇస్సాకు ఏమంటాడో తెలుసా? అయ్యో ప్రభువా! నీవు చాలా అమాయకుడవు అబ్రహాము సంగతి నీకన్నా నాకే బాగా తెలుసు, నీవు తప్పుకో అయ్యా! అనే స్థితికి ఎదిగి పోయాడు నేటి నవనాగరిక క్రైస్తవుడు.

చాలామంది పగవెంటనే తీర్చేయ్యాలి లేకపోతే అవతలివాడికి లోకువ అవుతాం అనుకొంటారు. మరి దేవుడు నాకొదిలివేయమన్నాడెందుకో అని ఎపుడైనా కొంచెం ఆలోచించారా? పగ తీర్చుకోవటానికి మానవుడు ఎంతటివాడు! ఈ మనిషి ఇంతలో కనపడి అంతలో మాయమయ్యే ఆవిరిలాంటివాడు కాదా? పగతీర్చుకోవాలనే ప్లాన్ వేసేలోగానే నీవు పోవచ్చుగదా? లేదా నీవు ప్లాన్ వేసి టెన్షన్‌లో దానిని అమలు చేసేలోగా అతడైనా ఈ లోకం ఒదిలి పోవచ్చును గదా! ఈ లోగా వారి ధనం, ఆరోగ్యం పాడు కాదా! లేకపోతే అదే ప్లాన్ ఫెయిలయ్యి నీవు జైల్‌కి

వెళ్ళవచ్చుకదా! అలాకాకుండా ఆ పనిని దేవునికే అప్పగించామనుకో నీవు చనిపోయినా, నీ పగవాడు చనిపోయేంత వరకు మరియు నిరంతరం ఉండేవాడు దేవుడు గనుక అతడే మన పగవాడిపై పగతీర్చుకొని వానికి బుద్ధిచెబుతాడు. ఒకవేళ మనం బ్రతికియున్నా మనం పగతీర్చుకోలేక పోవచ్చు. ఆబాధలో మనకు బ్లడ్‌ప్రెషర్, డయాబెటిస్, గుండెపోటు ఇంకా మెదడు నరాలు చిట్లి చావురావచ్చును. ఆ టెన్షన్‌తో పక్షవాతం రావచ్చు మరెన్నో రకాల వ్యాధులు కూడా రావచ్చు.

అంటే ఏరకంగా చూసినా ఈ ఆజ్ఞను మన మంచికోసమే చెబుతున్నాడు దేవుడు. పగతీర్చుకొనుట మనవల్లకాదు అని దేవుడు ఖచ్చితంగా అంటున్నాడు. దేవుడు కాదు అంటే మనం అవుతుంది అని అతనిని హత్య చేశామనుకో మనకు ఈ లోకంలో జైలుశిక్షతో పాటు చనిపోయాక నరకంలో కూడా శిక్ష తప్పకుండా ప్రాప్తిస్తుంది. కాబట్టి దేవుని ఆజ్ఞ మేరకు అతనిని దేవునికే అప్పగించి, అతనికి పిలిచి భోజనం పెడితే నీలోని క్షమాగుణాన్ని (దైవత్వాన్ని) చూసి అతడు గూడా దేవునిలోనికి వస్తే నీవు-అతడు పరలోక రాజ్యానికి వారసులైతే పరలోకంలో ఎంతో సంబరం **"అటువలె మారు మనస్సు అక్కరలేని తొంబది తొమ్మిది మంది నీతి మంతుల విషయమై కలుగు సంతోషం కంటే మారుమనస్సు పొందు ఒక్కపాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును."**(లూకా 15:7-10) అని ప్రభువు చెప్పాడు. అలా కనీసం ఒక్కరికైనా మనక్రియల ద్వారా దేవునిని చూపించి అతని మనస్సును మార్చగలగడమే నిజంగా దేవుడు కోరుతున్న, నిజమైన ఆరాధన కాదంటారా?. ఒక్కసారి దేవుని ఆలోచనతో ఆలోచించగలరని మనవి.

ఈరోజుల్లో చాలామంది కాలానుగుణంగా మారాలండీ. బైబిల్లో ఆనాడు చెప్పినట్లు నీకుడి చెంపమీద కొట్టువానికి, ఎడమ చెంపను గూడా త్రిప్పుము **"కంటికి కన్ను పంటికి పల్లు, అని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా! నేను మీతో చెప్పునదేమనగా దుష్టుని ఎదిరింపక, నిన్ను కుడి చెంపమీద కొట్టువానికి నీ ఎడమ చెంపను కూడా తిప్పుము."** (మత్తయి 5:39) అన్నది ఈనాడుకూడా చేస్తే వాడు మన రెండో చెంపమీద గూడా వాయిస్తాడు బ్రదర్ అంటున్నారు. అలా అన్న వారితో ఒకసారి నీవు నీ చెంప అప్పగించి అనుభవపూర్వకంగా చేసి చెప్పమనండి. ఒకదెబ్బ వేయగానే ఏమి అనకుండా నిలబడండి అప్పుడు అవతలివాడి స్పందన చూడండి

అతనిలో కొంచెం మార్పు ఉంటుంది. మొదటి దెబ్బంత వాడిగా రెండవది ఉండదు. దేవుడు చెప్పాడు అంటే అది తప్పక నెరవేరుతుంది. లేఖనం నిరర్థకం కానేరదు కదా! దానిలోని శక్తిని లోతుగా అర్థం చేసుకోకుండానే లోకంతో పాటు లోకస్తుల వలే క్రైస్తవుడు కూడా మాట్లాడకూడదు అనేది దేవుని చిత్తం. కావాలంటే భార్యాభర్తలు దెబ్బలాడుకొన్నపుడు ప్రాక్టికల్ అనగా అనుభవంతో తెలుస్తుంది. భర్త ఒక దెబ్బ కొట్టినపుడు భార్య ఏమనలేదనుకో చూడండి. లేక ఎదురు తిరిగితే ఏమవుతుందో ఓసారి చూడండి. కాబట్టి దెబ్బకు దెబ్బ అనే పాత మాటను మరిచిపోవాలి. పాత నిబంధనలో ఇచ్చిన ఆ ఆజ్ఞను దేవుడే వెనకకు తీసుకొన్నాడు.

అది ఆనాడు కూడా ఆచరణలో విఫలం అయింది. అందుకే అతనికి కూడా పగతీర్చుకొనుట మీ వలన కాదు, అది నాకొదిలివేయండి అనటం దేవునికే చెల్లింది. మనం ఆయనకు వదలివేయక మనమే పగతీర్చుకోవాలనుకుంటే నీ శత్రువుకు మేలు జరుగుతుంది. ఒకసారి నీవు (మనం) నిర్ణయం తీసుకోగానే దేవుడు చేతులు దులుపేసుకుని వాడిని, మనల్ని వదిలించుకుని ప్రక్కకు తప్పుకుంటాడు. అలాగే మన శత్రువు పడినపుడుగాని, అతనికి దెబ్బ తగిలినపుడుగాని మనం సంతోషంగా ఉండి దుర్మార్గునికి చాలా బాగా జరిగింది అని అనకూడదు అని వాక్యం చెబుతుంది. " నీ శత్రువు పడినపుడు సంతోషింపకుము, వాడు తొట్రిల్లినపుడు నీవు మనస్సున ఉల్లసింపకుము, దేవుడు (యెహోవా), అది చూచి (నిన్ను) అసహ్యించుకొని వానిమీద నుండి తన కోపము త్రిప్పుకొనునేమో" **(సామెతలు 24:17-18)**.

# 15

## క్షమాపనలో క్రీస్తు చూపిన మార్గము

పగతీర్చుట మనపని కాదు అది దేవుని పని అనిచెప్పిన యేసు దానిని తన చేతలతో చేసి చూపించాడు. ఆయనను శిలువవేసేటపుడు నానా హింసలపాలు చేసి,ముఖముపై వుమ్మివేసి, కొరడాలతో కొట్టి, కల్వరికొండపైకి తీసుకెళ్లి శిలువలలో మేకులుకొట్టి నిలబెట్టినాక చివరి రక్తపుబొట్టు కారిపోయే పరిస్థితిలో కూడా శాస్త్రులు మరియు దారినపోయే వారు ఆయనను ఎగతాళిచేస్తు, " నీవు దేవుని కుమారుడవైతే కిందికిరా " అని అంటే నిజముగా ఆయన దేవుని కుమారుడే అయినా వారిని ఏమియు అనలేదు. పైగా తండ్రి వీరేమీ చేయుచున్నారో వీరు ఎరుగరు గనుక వీరిని క్షమించుమన్నాడు. (లూకా 23:34) అదే మనమైతే ఏరా?నేనెవరనుకొన్నావురా? కావాలంటే నేనిప్పుడే దిగివచ్చి నీ అంతు చూస్తానురా అని అంటాము గదా .సమాధి లో నుండి లేచాకనైనా నీ అంతు చూస్తానని కూడా అనలేదు తెలుసుగదా. అదీ దేవుని ఆజ్ఞ ప్రకారం శత్రువును క్షమించుట అంటే.

ఆయన జీవించివున్నకాలములో ఎవరు ఎంతగా రెచ్చగొట్టినా, ఎలాంటి బలహీనమైన స్థితిలోనైనా తన ఆహాన్ని

చూపకుండా సహనముతో దేవుడే నీ అంతు చూస్తాడులే అనే మాటకుడా మాట్లాడలేదు సుమా!. ఆయనకు (యుదుడిగా) శిక్ష విదించే అధికారమున్నా, శపించే అవకాశము కూడా వున్నా క్షమించాడు, పైగా దీవించాడు. ఇప్పటికీ మనకళ్ళముందే ఎంతో సూపర్ పవర్ అయిన అమెరికా తాలిబాన్ లాంటి ఇస్లామిక్ వుగ్రవాదాన్ని ఏమిచేయలేకపోతున్నది కదా! దెబ్బకు దెబ్బ, కంటికి కన్ను, పంటికి పన్ను అని అమెరికా వారు ఇప్పటికీ అంటున్నారే గాని దేవుని ఉగ్రతకు, చోటివ్వడములేదు. అందుకే ఇప్పటికి ఎన్నో రకాలుగా (ధన, మాన, ప్రాణాలను పోగొట్టుకొని) నష్టపోతుంది. ఎన్నో దేశాలలో ఎదురు దెబ్బలు తింటూనే ఉంది. దేశము యూదుల నుండి క్రైస్తవుల చేతిలోనికి ఇంకా రాలేదు. ఇతరులను క్షమించి దేవుని ప్రేమను చూపిన యేసులాంటి మానవుడు ఈలోకములో ఇంతవరకు పుట్టలేదు ఇకముందు కూడా పుట్టడు.క్రీస్తు చూపిన మార్గములో ప్రయాణిస్తేనే కచ్చితముగా విజయం ఎల్లప్పుడూ మనదేనని మరచిపోవద్దు. **(2 కొరింథీ 2:13-17, 6:3-10, 1కొరింథి 4:9-13)**

మన శతృవులు మనకు అపకారము చేసినను మనం వారికి మేలు చేయుట దేవుడు చూసినపుడు మన పనికి (ఆరాధనకు)మెచ్చి అతనికి దేవుడు కీడు(నరకానికి పంపుతాడు) చేస్తాడు. మనం ఏమి చేయనవసరం లేదు. అతను కీడు చేస్తే మనం గూడా అతనికి కీడు చేయాలి అనుకోవడం లోకం దృష్ట్యా, శరీరకోరిక ప్రకారం న్యాయం కావచ్చు గాని దేవుడి దృష్టిలో అన్యాయం కాబట్టి మనకు దేవుని ద్వారా కీడు(నరకం) కలుగుతుంది. ఎందుకంటే ఆయన ఆజ్ఞను అతిక్రమిస్తున్నాం గదా. కాబట్టి మన శతృవుకు మేలు చేసి మన మీద పడబోయే కీడును జయించాలి. అయితే దేవుని నుండి వచ్చే ఫలితం కొంచెం ఆలస్యంగానే ఉంటుంది ఎందుకనగా మనల్నే ఓర్పు, దీర్ఘశాంతం కలిగి ఉండమన్నవాడు ఆయన ఇంకెంత దీర్ఘశాంతం కలిగియున్నాడో ఆలోచించండి. మనం చేసిన మేలు ద్వారా అనగా భోజనం పెట్టి, నీళ్ళిచ్చిన కార్యాన్ని చూసి అయినా వాడిలోని పాపం దహింపబడి(మనం పోసే అదృశ్యమైన నిప్పుల వలన) మారు మనస్సుపొందుతాడేమోనని దేవుడు ఎదురు చూస్తు అతనికి కొంచెం సమయమిస్తాడు. కాబట్టి పైన వ్రాయబడిన సంగతులను అందరం మొదట మన నుండే ప్రారంభిస్తేనే దేవుని అసలుసిసలైన ఆరాధకులమయితీరుతాం. మన దేశయే ఓ దేవాలయం అవుతుంది.

16

## ప్రభురాత్రి భోజనం సంస్కారం

ఆనాటి ఇశ్రాయేలీయులను ఐగుప్తుదాసత్వము అనే చీకటి నుండి కనాను(వెలుగు)లోనికి నడిపించిన దినానికి గుర్తుగా వారి మెదటినెల14వ దినాన్న పస్కాబలిపశువును వధించి పండగచేసుకుని తినమని చెప్పాడు (నిర్గమ 12:1–14) **"ఇది యెహోవా నియామక కాలములు, నియమించిన కాలములనుబట్టి మీరు చాటింపవలసిన పరిశుద్ధ సంఘపు దినములు ఇవి మొదటి నెల 14వ దినము సాయంకాలము యెహోవా పస్కా పండుగ జరుగును."** (లేవి 23:4,5). కాని పండుగలు చేసన్తానే, బలులు అర్పినన్తానే పాపం చేస్తూపోతూనేఉన్నారు. ధర్మశాస్త్రప్రకారము ఎవడును నీతిమంతుడుగా తీర్చబడలేదు. దేవుడు తన సంకల్పానుసారంగా మచ్చలేని గొర్రెపిల్ల అనగా నీతిమంతుడైన యేసును బలిపశువుగా వధిస్తానని క్రీస్తు పూర్వమే వాగ్దానం చేశాడు. **"నరపుత్రుడా, ప్రభువగు యెహోవా సెలవిచ్చునదేమనగా, సకల జాతుల పక్షులకు, భూ మృగములన్నిటికి ఈ సమాచారము తెలియజేయుము. నేను**

**మీ కొరకు వధించుబలికి నలు దిక్కుల నుండి కూడిరండి. ఇశ్రాయేలీయుల పర్వతముల మీద నొక గొప్ప బలి జరుగును. మీరు మాంసము తిందురు, రక్తము తాగుదురు... నేను మీ కొరకు బలి వధింపబోవుచున్నాను. మీరు కడుపాగ కొవ్వు తిందురు. రక్తము తాగుదురు. నేనేర్పరచిన పంక్తిని కూర్చుండి గుఱ్ఱములను, రౌతులను, బలాఢ్యులను, ఆయుధస్తులకు మీరు కడుపార భక్షింతురు. ఇదే యెహోవా వాక్కు"** (యెహెజ్కెలు 39:17-20). **"ఈ పర్వతముల మీద సైన్యముల కధిపతియగు ప్రభువగు యెహోవా సమస్త జనుల నిమిత్తము కొవ్విన వాటితో విందు చేయును. మడ్డిమీద నున్న ద్రాక్షారసముతో విందుచేయును. మూలుగు గల కొవ్విన వాటితో విందు చేయును. మడ్డిమీద నిర్మలమైన ద్రాక్షారసముతో విందు చేయును. సమస్త జనముల ముఖములను కప్పుచున్న ముసుకును, సమస్త జనముల మీద పరచబడిన తెరను ఈ పర్వతము మీద ఆయన తీసివేయును"** (యెషయా 25:6-8). ప్రపంచంలోని అన్యజనులందరు, శేషించిన ఇశ్రాయేలీయులందరు పాపము నుండి విడుదల పొందుటకు గుర్తుగా వారి మీద పరచిన తెరను, మనుష్యులకు ఉంచిన ముసుగును తొలగించిన దానికి జ్ఞాపకార్ధముగా యేసుక్రీస్తు మరణ-సమాధి -పునరుత్ధానాలను గుర్తుచేసుకొని మన ప్రతి ప్రతి పాపము నుండి విడుదల పొందడానికి జ్ఞాపకార్ధముగా ఏర్పాటు చేసిన కార్యక్రమమే ఈ ప్రభువు వల్ల లేకా ప్రభురాత్రి భోజన సంస్కారము **"కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ అమావాస్య, విశ్రాంతి దినము అను వాటి విషయములలోనైను మీకు తీర్పు తీర్చనెవనికిని అవకాశమియ్యకుడి. ఇవి రాబోవు వాటి ఛాయయేగాని నిజ స్వరూపము క్రీస్తులో ఉన్నది"**(కొలస్సీ 2:16,17). ఈ విషయంలో నేటి సంఘాలన్ని ఎలా వాక్యానికి, క్రీస్తుకు భిన్నంగా ఉన్నాయో ఒకసారి మనల్నిమనమే పరిశీలించి , పరిశోదించి చూచుకొని మనకు మనమే సరిచేసుకొందాం.

ఈనాడు మెజారిటీ క్రైస్తవులు దీనిని ప్రభువు బల్ల అనో బల్లఆరాధన అనో ఇంకా ఎన్నో రకాలుగా పిలుస్తూ దీనిని కూడా "ఆరాధన"లో ఒక భాగంగా ఆచరిస్తున్నారు. ఇంతకు ముందుగానే చెప్పినట్లు దీనిని ఆచరించే విధానంలో, అనగా ఈ రొట్టె విరచడం ఏ రోజు చేయాలి, ఎలా చేయాలి, ఏసమయంలో చేయాలి మరియు రొట్టె ఎలా చేయాలి? ద్రాక్షా రసం ఎలా చేయాలి? ఇంకా రొట్టె,

ద్రాక్షారసం ఒక చిన్న రెడీమేడ్ ముక్కలోనే ఉంచుకోవాలా? వాటిని ఎవరు తయారు చేయాలి? దానినెవరు పంచాలి? ఇలా అనేకమైన వాటిని గూర్చి భిన్నమైన అభిప్రాయాలతో, అనేకమైన వితండ వాదాలతో కొట్టుమిట్టాడుచున్నారు. అందరూ మాదే కరెక్టు అవతలివారిది తప్పుఅని అంటున్నారు. పరిశుద్దుత తయారు చేసి, పరిశుద్దుత పంచి, పరిశుద్దుత దీనిలో పాల్గొంటే వారికి యేసు రక్తం ఎందుకో ఆలోచించడం లేదు.

అయితే దీనిని ఎలా చెయ్యాలి, ఎప్పుడు చెయ్యాలి అనే విషయం మాత్రం బైబిల్‌లో చెప్పబడలేదుగాని ఎందుకు చెయ్యాలో మాత్రమే చెప్పబడింది. అసలు విషయం సాతానుగాడి దయవలన మరుగున పడిపోయింది. ఈనాటి సంఘాలలో ఈ కార్యక్రమంలో చదివించే బైబిల్ వాక్యాలను ఒకసారి క్షుణ్ణంగా పరిశీలిద్దాం. సువార్తలలో క్రీస్తుపలికిన మాటలనే **"వారు భోజనము చేయుచుండగా యేసు ఒక రొట్టెను పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి మీరందరూ దీని తినుడి. ఇది నా శరీరమని చెప్పెను. మరియు ఆయన గిన్నెపట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి మీరందరూ దీనిలోనిది త్రాగుడి. ఇది నా రక్తము. అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుతున్న నిబంధన రక్తము"** (మత్తయి 26:26-29, లూకా 22:14-20; యోహాను 6:33-58) పరిశుద్ధాత్మ ప్రేరణతో దేవుడు దానినే తిరిగి పౌలుగారి ద్వారా **1కొరింథీ 11:23-30** వరకు అద్భుతంగా వ్రాయించాడు. అయితే వాటిని ప్రతీ వారానికోకసారి వాడుకగా లేక మ్రొక్కుబడిగా చదివిస్తున్నామే గాని వాటిలోని భావాన్ని అర్థంచేసుకోవటం లేదు. ఈ కట్టడ లేక ఆజ్ఞను ప్రభువు ఎందుకు తన శిష్యులకు ఇచ్చాడో జాగ్రత్తగా పరిశోదిద్దాం, గ్రహించి, దాని ప్రకారం ప్రవర్తిద్దాం.

**<u>1కొరింథీ 11 : 23 నుండి 26 :</u> "నేను మీకు అప్పగించిన దానిని ప్రభువు వలన పొందితిని. ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి ఒక రొట్టెను ఎత్తుకొని కృతజ్ఞాతా స్తుతులు చెల్లించి, దానిని విరిచి, ఇది మీ కొరకైన నా శరీరము, నన్ను జ్ఞాపకము చేసుకొనుటకై దీనిని చేయుడని చెప్పెను. ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తుకొని ఈ పాత్ర నా రక్తము వలనైన క్రొత్త నిబంధన మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్లా నన్ను జ్ఞాపకము చేసుకొనుడని చెప్పెను. మీరు**

**ఈ రొట్టెను తిని, ఈ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుచుదురు".** ఈ వచనాలను పరిశీలించినట్లైతే క్రీస్తుకు శిష్యుడు లేక క్రైస్తవుడైన ప్రతివాడు తప్పక చేయవలెననే ఆజ్ఞగా కనిపిస్తుంది. అయితే నేటి సంఘాలలో/సంస్థలలో చలామంది బోధకులే ప్రభువుబల్ల ఆచరించే సమయంలో ఒకమాట పలుకుచున్నారు. ఏమిటంటే ప్రభువుబల్ల కోసం ఆదివారంనాడు సిద్ధపడిన వారు మాత్రమే దానిని తినడానికి ముందుకు రండి అంటున్నారు. ఆమాట కాపరిగారు అనగానే వెంటనే మూడొంతుల మంది ఆ చర్చిలొ నుండి బయటకి వెళ్ళిపోతున్నారు. ప్రభువు దీనిని చేయండి అంటే ఖచ్చితంగా సంఘంగా కూడుకొన్న అందరూ చేసి తీరాలి. లేకపోతే అది ఆజ్ఞ అతిక్రమము పాపమైపోతుంది. ఇలా క్రైస్తవులు క్రీస్తు, పరిశుద్ధాత్మ చేత వ్రాయించిన లేఖనాన్ని ఎదిరించి బయటకు వెళ్ళిపోతే, ఏ యుగంలోనూ వారికి పాపక్షమాపణ లేదు **"కాబట్టి నేను మీతో చెప్పునదేమనగా, మనుష్యులు చేయు ప్రతి పాపమును దూషణయు వారికి క్షమింపబడును. కాని ఆత్మ సంబంధమైన దూషణకు పాప క్షమాపణలేదు. మనుష్య కుమారునికి విరోధముగా మాటలాడు వానికి పాక క్షమాపణ కలదుగాని, పరిశుద్ధాత్మకు విరోధముగా మాట్లాడువానికి ఈ యుగమందైనను, రాబోవు యుగమందైనను పాప క్షమాపణ లేదు"** (మత్తయి 12:31-32). ఇలా క్రైస్తవులచేత భయంకరమైన మరణకరమైన పాపం చేయిస్తున్నదికూడా నేటి సాతాను అనుకూలమైన బోధకులే.

ఆరోజు సంఘంగా కూడుకొన్నవారంతా ఖచ్చితంగా ఆయన ఆజ్ఞను పాటించితీరాలి. దీని వెనకాల ప్రభువు యొక్క గొప్ప అద్భుతమైన ఆలోచన దాగిఉన్నది. ఆ ఆలోచన నెరిగిన సాతాను తన మాయ బోధకులను రంగంలోనికి దించింది. అందరూ తమంతట తామే పరిశుద్ధంగా తమకు తామే సిద్ధపడే అవకాశమే ఉంటే ఇక యేసురక్తం యొక్క అవసరమేముంది అని ఆలోచించడం మానేసారు. బాప్తీస్మం తీసుకుని బోధకుడ వైనపుడుకూడా యేసురక్తం మనకు ప్రతిక్షణం అవసరం అని మరిచిపోయారు. ఎందుకంటే మన ప్రతీ పాపం నుండి విడుదల కోసం తప్పనిసరిగా యేసురక్తం కావాలి గదా! **"మేమాయన వలన విని మీకు ప్రకటించు వర్తమాన మేమనగా దేవుడు వెలుగైయున్నాడు. ఆయన యందు చీకటి ఎంతమాత్రమం లేదు. ఆయనతోకూడా సహవాసము గలవారమని చెప్పుకొని చీకటిలో నడిచిన యెడల**

**మనమబద్ధమాడుచూ సత్యమును జరిగింపకుందుము. అయితే ఆయన వెలుగులో నున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల, మనము అన్యోన్య సహవాసముగలవారమై ఉందుము. అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతిపాపము నుండి మనలను పవిత్రులుగా చేయును"** (యోహాను 1:5–10).

రొట్టె, ద్రాక్షారసం తీసుకునే ముందే, అనగా సంఘంలోనే అప్పుడే మన పాపాలను ఒప్పుకోమంటారు. కానీ ఇవి తీసుకునేటప్పుడు యేసుప్రభువును మాత్రమే (నన్ను జ్ఞాపకంచేసుకొనుటకై) జ్ఞాపకం చేసుకోవాలి అని బైబిల్ చెప్పింది. మన పాపములను ఆక్షణంలోనే ఒప్పుకున్నామనుకో మనల్నిమనమే జ్ఞాపకం చేసుకోవడమే అవుతుంది. కాని క్రీస్తును జ్ఞాపకం చేసుకోవడం ఎలా అవుతుంది? మనపాపాలను ఒప్పుకోవడానికి మిగతా దినాలు కాని, ఆ దినంలో వేరే సమయంలేదా? యేసును, ఆయన చేసిన త్యాగాన్ని మరియు ఆజ్ఞలను మాత్రమే జ్ఞాపకం చేసుకోవలసిన ఆ ప్రత్యేక సమయంలో గూడా ఇదే సాతాను అసలుసిసలైన తంత్రము మన పాపాలను మన చేతనే జ్ఞాపకం చేయింపజేసి, మనలను ఆజ్ఞాతిక్రమం చేయిస్తున్నాడు తెలివిగా సాతానుడు. మనపాపాలను అక్కడ మాత్రమే ఒప్పుకుని తిని, త్రాగి ఇంటికెళ్ళిపోతే అదే ఆరాధన అని నమ్మిస్తున్నాడు.

కానీ ప్రభువుబల్లలో పాలుపొందినవాడు ఆయన మరణాన్ని అనగా సువార్తను తప్పనిసరిగా ప్రకటించాలి అనే సంగతి మరిపింప జేయుచున్నాడు. సువార్త అనగా **"నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకప్పగించితిని. అదేమనగా లేఖముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను. లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను"** (1కొరింథీ 15:1–3). ప్రకటిస్తేనే ఆయనను జ్ఞాపకం చేసుకొన్నట్లు అవునో కాదో ఒకసారి మీరే ఆలోచించండి. ఆయన చెప్పినపని మాత్రం చేయక నీవు మాకు బాగా జ్ఞాపకం ఉన్నావు ప్రభువా! నీవు మా కోసం రక్తం కార్చావు నాయనా అని ఆయన మనకు బైబిల్‌లో చెప్పిందే తిరిగి ఆయనకు పెదవులతో అంటే ఎలా ఉంటుందో ఆలోచించండి. అనగా ఆరోజు ఆరాధనకు (మనభాషలో) కూడుకొన్న ప్రతీ వారు తప్పని సరిగా రొట్టె ద్రాక్షారసంలో పాలుపంచుకోవాలి మరియు దీనిలో పాలుపొందినవారు ఖచ్చితంగా సువార్తను ప్రకటించితీరాలి. ఆరాధన కోసం వచ్చినవారు తినకుండా

వెళ్ళినా పాపమే! తిని సువార్తను ప్రకటింపకపోయినా పాపమే. అనగా ఇది మనం ఎట్టి పరిస్థితులలో కూడా తప్పిపోకుండా ఆయన తీసుకొన్న ముందు జాగ్రత్తచర్యలా కనిపిస్తుందికదూ! మనం ఎప్పుడూ వాక్యంలో ఉంటూ వాక్యం కోసమే బ్రతకాలని, వాక్యప్రకారం మాత్రమే ఆయనను (దేవున్ని) ఆరాధించాలనేదే దేవుని ప్రణాళిక.

అయితే ఇది అర్ధంకాని సాతానుఅనుచరులైన అనేకమంది బోధకులు రొట్టె, ద్రాక్షారసం కోసం ప్రార్ధించేటప్పుడు లేదా కృతజ్ఞతాస్తుతులు చెల్లించేటప్పుడు తప్పనిసరిగా దేవా, తండ్రీ నీ రక్తం అని కూడా ప్రార్ధిస్తున్నారు. మన పాపముల నిమిత్తం తన రక్తాన్ని కార్చినవాడు దేవుని కుమారుడైన యేసుక్రీస్తు మాత్రమే **"యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెననియే ఆత్మ ఒప్పుకొనునో అది దేవుని సంబంధమైనది. ఏ ఆత్మ యేసును ఒప్పుకొనదో అది దేవుని సంబంధమైనదికాదు. దీనిని బట్టియే దేవుని ఆత్మను మీరెరుగుదురు. క్రీస్తు విరోధి ఆత్మ వచ్చునని మీరు వినిన సంగతి ఇదే. ఇది వరకే అది లోకములో ఉన్నది"** (1యోహాను 4:1-14) కాని ఆ తండ్రియైన దేవుడుకాదు. దేవుడు 'ఆత్మ' ఆయనకు రక్తమాంసాలు లేవు. క్రీస్తు ప్రభువు మాత్రమే శరీరాన్ని (రక్తమాంసాలను) కలిగియున్నాడు **"కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింప జేయుటకును, జీవితకాలమంతయూ మరణ భయము చేత దాస్యమునకులోబడిన వారిని విడిపించుటకును ఆయన కూడా రక్త మాంసములలో పాలివాడయెను. ఏలయనగా ఆయన ఎంత మాత్రమును దేవదూతల స్వభావమును ధరించుకొనక, అబ్రహాము సంతాన స్వభావమును ధరించుకొనియున్నాడు"** (హెబ్రీ 2:14-15). మనం కొత్తనిబంధన ప్రకారం క్రైస్తవులంతా ఏది చేసినా ప్రభువైన క్రీస్తుద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. యేసు రక్తాన్ని మనకోసం బలిచేసిన దేవునికి కృతజ్ఞతాస్తుతులు యేసుద్వారా చెల్లించుటయే వాక్యానుసారంగా సరియైన బల్లారాధన విధానం **(ఎఫెసి 5:16-21, కొలస్సీ 3:16-17)**. ఎందుకనగా యేసు ప్రభువే పస్కా పండుగనాడు తన బలి నిమిత్తము తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాడు, ఈ రోజుల్లో తండ్రీ! దేవుడా, నాయనా నీవు మా కోసం సిలువలో చనిపోయావు. నీ రక్తంతతో నన్ను లేదా మనుష్యులను కడుగుదేవా అని ప్రార్ధన చేసే ప్రతీవాడు చేసేది బల్లారాధన

కాదు, ఆజ్ఞాతిక్రమం మాత్రమే అని ఆలోచిస్తేనే మేలు.

దేవుడు ఈ కట్టడను క్రీస్తు సంఘానికివ్వడములో మరొక అద్భుతమైన రహస్యం దాగి ఉన్నది. ఆరోజు నాలుగు గోడల మధ్యన కూర్చున్న ఆయన పిల్లలందరూ అనగా ఆయన కుటుంబమంతా ఒక్కటిగా ఆయన వాక్యంలో ఏకమై **"మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు తండ్రీ, నా యందు నీవును, నీ యందు నేనును ఉన్నలాగున వారునూ మనయందు ఏకమై ఉండవలెనని వారి కొరకు ప్రార్థించుటలేదు. వారి వాక్యము వలన నా యందు విశ్వసముంచువారందరును ఏకమై ఉండవలెనని వారి కొరకు ప్రార్థించుచున్నాను"** (యోహాను 17:21) ఉండాలని ఒకే రొట్టెను ఒకే పాత్రలోనిది పంచుకొని తినమంటున్నాడు. ఒకే కుటుంబం(సంఘం)లోని వారిని ఒకే పాత్రలోనిది పంచుకొని తినమంటున్నాడు. ఇది కరెక్ట్‌కదా! సాధారణంగా ఒకే కుటుంబంలోనివారు ఒకే పాత్రలో వండినదే తింటారు. ఒకే పాత్రలోనిదే త్రాగుతారు. ఈ భూమిపై ఒకే కుటుంబంగా ఉన్నవారు ఒక్కటిగా, ఒకే భావంగా ఉంటారే గాని, ఒకరికొకరు విరోధులుగా ఉండరు కదా! మా అన్న మంచివాడు కాదని, ఆ ఇంట్లోని తమ్ముడనడు, నా కూతురు మంచిదికాదని ఏ తల్లి అనదు. తన కుమారుడు ఎంతటి దొంగ అయినా నాకుమారుడి అంత మంచివాడు ఈ ఊర్లోనే లేడు అని తండ్రి వాదించి పోలీస్‌స్టేషన్/జైల్‌కెళ్ళి బెయిల్‌పై విడిపించుకుని వస్తాడు. కాని నేడు దేవుని కుటుంబమని చెప్పుకొని,అసలైన విశ్వాసులమని గొప్పగా ఆరాధించామని డబ్బాకొట్టుకుంటున్న నేటి సంఘాలలోని సభ్యుల పరిస్థితి చూస్తే దేవునికి ఎంత విరోధంగా ఉన్నారో అర్థం అవుతుంది.

ప్రభువుబల్ల ఆరాధన అని చాలా మంది భక్తితో బ్రహ్మాండంగా చేస్తారు గాని ఆ పాస్టరు గారంటే ఆ సంఘపెద్దలకు పడదు. అందులో సెక్రటరీ అంటే ప్రెసిడెంటుకు పడదు, సంఘపెద్దలంటే ఆ సంఘసభ్యులకు పడదు. మరియు సంఘస్తులకు ఒకరంటే మరొకరికి పడదు గాని వారిదే గొప్ప సంఘమట, వారే గొప్ప ఆరాధికులట, వారే ఎత్తబడతారట, ఎంతటి భయంకరమైన పరిస్థితిలో నేటి క్రైస్తవ సంఘాలున్నాయో నని తలుచుకుంటే యేసుపలికిన మాటలు జ్ఞాపకం వస్తున్నాయి. "అయినను మనుష్య కుమారుడు భూమిమీదకు వచ్చినపుడు మనుష్యులలో విశ్వాసము కనుగొనునా?"**(లూకా 8:8)**. రొట్టె, ద్రాక్షారసం తీసుకున్న ప్రతీ

సంఘంలోని వారు ఏక మనస్సుతో, ఏక హృదయంతో ఉండాలి. అనుదినం ఎప్పుడూ విడిపోకూడదు. ఇంకా ఎక్కువమందిని చేర్చుకోవాలి. దినదినం అభివృద్ధి చెందాలి. **(1కొరింథీ 10:16-17)** ప్రకారం క్రీస్తుశరీరమైన సంఘం ఒక్కటిగా ఉండాలి. ఈ మర్మం అర్థంకాక రొట్టెను తిని, ద్రాక్షారసం త్రాగినవాడు కూడా ఆజ్ఞాతిక్రమం చేయుచున్నవాడేనని మరువకండి.

ఈ సంగతులను పరిశీలించి పరిశోధిస్తుంటే క్రీస్తు తన సంఘాన్ని ఎప్పటికప్పుడు ఐక్యంగా ఉంచుతూ, తన రాజ్యాన్ని (సంఘాన్ని) సర్వభూతలమంతటి దానిగా త్వరగా విస్తరింపజేసి, తన రాజ్యసువార్తను తన శిష్యులైన వారంతా తప్పనిసరిగా ప్రకటించి తన తనయొక్క రెండవ రాకడకు లేదా ఈ లోకాంతం కోసం **(మత్తయి 24:14)** మార్గం సుగమం చేసుకొన్నాడని చెప్పవచ్చు. ఆయన మనస్సును, ఆలోచనను తెలుసుకోకుండా, తమ హృదయాలలో క్రీస్తు విరోధియైన సాతానుకు స్థానమిచ్చి పనికిమాలిన అక్రమాలతో కొట్టుకు ఛస్తున్నామే గాని అసలు విషయం తెలుసుకోలేక పోతున్నాం. మనమే క్రీస్తురెండవ రాకడ ఆలస్యమవుటకు కారకులమవుతున్నాం. తన (దేవుని) యొక్కయు, తన కుమారుని యొక్కయూ రాజ్యమైన సంఘము లేక మనం విచ్ఛిన్నమైపోకుండా, దేవుని ప్రేమలో / ఆరాధనలో నిత్యము నిలకడగా ఒక్కటిగా ఉండటానికి దేవుడు ఏర్పాటు చేసుకున్న అద్భుతమైన ప్లాను ఇది. అందుకే దీనిని చేయుడి అని మరీ ఆజ్ఞాపించి, దానిని ఎప్పుడు, ఎక్కడ చేయాలో ఎలా చేయాలో అనేది కూడా మనకొదిలేసాడు. ఎందుకంటే ఏ దేశంలో, ఏ ప్రాంతంలో పరిస్థితి ఎలా ఉంటుందో ఆయనకు ముందే తెలుసుగనుక.

**<u>1కొరింథీ 27 నుండి 29 :</u>** "కాబట్టి ఎవడు అయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో లేక ఆయన పాత్రలోనికి త్రాగునో, వాడు ప్రభువు యొక్క శరీరమును మరియు, రక్తమును గూర్చియు అపరాధియగును. కాబట్టి ప్రతిమనిషి తన్నుతాను పరీక్షించుకొనవలెను. ఆలాగు చేసి ఆ రోట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను. ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షా విధి కలుగుటకే త్రాగుచున్నాడు". ప్రభువుబల్ల ఆరాధనగా మనం పిలుచుకొంటున్న ఈ కార్యక్రమాన్ని ఆచరించుటకు మనకున్న యోగ్యతను గూర్చి ఆలోచిస్తే దీనిని క్రీస్తు తన శిష్యులకు చెబితే పౌలుగారు కూడా క్రీస్తు శిష్యులైన **(అపో. 11:26-27)** క్రైస్తవులకే చెప్పాడు.

క్రీస్తు యేసులోనికి బాప్తీస్మం తీసుకొన్నపుడు పరిశుద్ధాత్మ అను వరమును సంచకరువుగా **(అపో.కా. 2:38-39, ఎఫెసి 1:12-14)** పొందినవాడే దేవుని ఆత్మ చేత వ్రాయించిన మాటలను అర్ధం చేసుకుని వాటిని ధైర్యంగా ప్రకటిస్తాడు కాబట్టి బాప్తీస్మం తీసుకొన్నవారు మాత్రమే దీనిని ఆచరించడం యోగ్యత. పైన వ్రాయబడిన సంగతులు తెలియక, తెలిసినా దాని ప్రకారం ప్రవర్తింపకపోయినా అతను అయోగ్యుడన్న మాటే. అలాగే తన్ను తాను పరీక్షించుకోమన్నాడంటే నేను ప్రభువు శరీరం, రక్తంలో పాలుపొందిన నేను సంఘం ఐక్యత కోసం ప్రయత్నిస్తున్నానా? అనియు ప్రభువు మరణాన్ని ప్రచురించానా, లేదా? అనియు అనుక్షణం ప్రభువును జ్ఞాపకం చేసుకొంటున్నానా? లేక తన ఇల్లు, సంసారం, పిల్లలు, లోకం కోసం మాత్రమే బ్రతికానా? అని కూడా పరీక్షించుకోవాలి.

ఈ బల్ల కార్యక్రమాన్ని ఆచరించాక సువార్త ప్రకటింపకపోతే దేవున్ని కోపానికి గురిఅవుతామని మరిచిపోకూడదు. ఏదో అలవాటుగానో, ఆచారంగానో కాకుండా దేవుని రాజ్యంలో ఉండటానికి మాత్రమే యదార్ధంగా చేయాలి. క్రీస్తు శరీరాన్ని తిన్న నీ శరీరం యేసు శరీరంలా పవిత్రశరీరంగా మారాలి. క్రీస్తురక్తాన్ని త్రాగిన నీరక్తం, కూడా పక్షపాతం లేనిదై అందరినీ సమానంగా ప్రేమించి క్రీస్తుదేవున్ని ఆరాధించిన విధానంలోనే నీవు నేను కూడా దేవునిని ఆరాధించాలి. అందుకోసమే దేవుడు మనకు ఈ కట్టడను నియమించాడని ఆలోచించాలి.

అయితే ప్రభువు బల్ల అనే ఈ కార్యక్రమం ఎప్పుడు చెయ్యాలో బైబిల్ ఖచ్చితంగా చెప్పలేదు. అప్పటికీ యూదుడైన యేసు మాత్రం వ్రాయబడిన ప్రకారం పస్కాబలిగా అర్పింపబడాలి. కాబట్టి తాను అప్పగింపబడిన రాత్రి పస్కాపండుగ దినం గనుక ఆయన ఆ రాత్రి చేశాడు. ధర్మశాస్త్రాన్ని కొట్టివేసి ఇశ్రాయేలీయులను, అన్యజనులను రక్షించటానికి దేవుడు ఏర్పాటు చేసిన బలి ఇది **(యెహెజ్కేలు 39:17-20)**.

మరి మనల్ని క్రైస్తవులను ఎప్పుడు చేయమన్నాడు? మొదటి శతాబ్దంలోని క్రైస్తవ్యం అపోస్తలుల కార్యముల ప్రకారం వారు ప్రతిదినం చేశారు. అయితే కొందరు మొండిగా ప్రతి ఆదివారం చేయాలని వాదిస్తున్నారు. దీనికి వారు **అపో.కా. 20:7**లోని వచనాన్ని చూపిస్తున్నారు. **అపో.కా. 2వ అధ్యాయం 43,46** వచనాలలో చేసింది

కేవలం భోజనం (రొట్టె) మాత్రమే అయితే 20:7లో చేసింది గూడా భోజనమే. ఎందుకంటే అక్కడా, ఇక్కడా కూడా కేవలం రొట్టె విరిచారు అని మాత్రమే వ్రాయబడి ఉంది. ఆ రోజు ఐతుకు అనే యౌవనస్తుని గూర్చిన అద్భుతం చెప్పడానికి మాత్రమే ఆదివారం అనే మాటను ఉపయోగించారు కానీ వారు ప్రతీ దినం కూడుకొనేవారు. ఆదివారం కూడా కూడుకొన్నారు అని చెప్పాడు అంతే. మరి ఆదివారము నాడే వాడుకచొప్పున తప్పక చేయుమంటే మిగతా దినాలు వద్దనా ప్రభువు మనస్సునెరిగినవారేరి?

ఇలా ఆలోచించి వాదిస్తేవారి దగ్గర ఎలాంటి సమాధానం దొరకదు. అయితే మీరు ఈ రొట్టెను తిని, ఈ పాత్రలోనిది త్రాగునపుడెల్ల నన్ను జ్ఞాపకం చేసుకోండి అని ఉంది. కాబట్టి ఆయనను(క్రీస్తును) జ్ఞాపకం చేసుకోవడానికి మాత్రమే చెయ్యాలి. అంటే ఆయనను (క్రీస్తును) జ్ఞాపకం చేసుకోవడానికి మాత్రమే చెయ్యాలి. అంటే క్రీస్తును జ్ఞాపకం చేసుకోవడానికి చేయాలి లేదా చేసినపుడల్లా క్రీస్తును జ్ఞాపకం చేసుకోవాలని మనకొదిలివేశాడు. మరి ప్రభువును ఎప్పుడు జ్ఞాపకం చేసుకోవాలి. నెలలో ఒక వారమా? ప్రతీ ఆదివారమా? ప్రతీ దినమా? ప్రతీ క్షణమా? ఇలా ఆలోచిస్తే ఎంత అద్భుతంగా ఉందో చూడండి. అందుకే పసలేని వాదాలు మాని మనకు యేసుక్రీస్తు రక్తం ఎప్పుడవసరమో అపుడు చెయ్యాలి. అది ప్రతిక్షణం అవసరం. మరి ప్రతిక్షణం ఇలాగే చెయ్యాలి అంటే కుదరదు గదా. అందుకే దేవుని ఆలోచనలోనికి వెళితే ఆయన క్రీస్తుశరీరం+రక్తం రెండూ వాక్యమేగదా **(యోహాను 1:14, 6:27-58)**. అదే అక్షయమైన ఆహారము అని అర్థం చేసుకోవాలి. ఇది వాక్యానుసారమైన ఆత్మీయ అర్థం ఇలా దానిని రోజూ తినాలి.

ఈ మెట్టుకు ఎదగాలంటే తప్పనిసరిగా శరీరసంబంధులైన ఇశ్రాయేలీయులకు లేక ప్రారంభ క్రైవులకు నిజంగా రొట్టెను, ద్రాక్షారసాన్ని సాదృశ్యంగా ప్రవేశపెట్టాడు. క్రీస్తులో అనగా వాక్యములో పరిపూర్ణుడై ప్రతిక్షణం అనగా సమయమందును, అసమయమందును సువార్తను ప్రకటిస్తూ అంటే ఆ వాక్యాన్నే ధరించుకుని అదే వాక్యాన్ని తింటూ దానిలోనే నిమగ్నమైనవాడు పరిపూర్ణుడన్నమాట. అతడు ప్రతిక్షణం వాక్యాన్ని (క్రీస్తుశరీరం+రక్తం) తింటూ ఆయననే (క్రీస్తు వాక్యం) జ్ఞాపకం చేస్తున్నాడని గ్రహిస్తే అద్భుతం. సువార్తను ప్రకటిస్తూ, వాక్యప్రకారం పనిచేస్తూ

జీవించడమే నిజమైన ప్రభువుబల్లను ఆచరించడం. ఈ సంగతి అర్థం అయ్యేంతవరకు మాత్రమే ప్రారంభములో క్రైస్తవులైన వారంతా దీనినివారు కూడుకొన్నప్పుడల్లా ఆచరించి తీరాలి. మనభాషలో అనగా సంఘానికి క్రొత్తగాఆరాధనకొచ్చినవారు తప్పనిసరిగా తినాలి. ఆలాగునే దానిని తిన్నవాడు తప్పక సువార్త ప్రకటించాలి. ఇది తెలియక తింటే శిక్షావిధికే కారణమవుతారు. కాబట్టి జాగ్రత్తగా యేసుశరీరాన్ని తినండీ, యేసురక్తాన్ని త్రాగండి.

<u>**1 కొరింథీ 30 :**</u> పైన వ్రాయబడిన విషయాలు తెలియనివారితో అనగా ఈవాక్యంలో ఉన్నట్లు "ఇందువలననే మీలో అనేకులు బలహీనులు, రోగులునైయున్నారు, చాలామంది నిద్రించుచున్నారు" అంటున్నాడు. దీనర్థం నేటి విద్యావిహీనులైన అనేకమంది బోధకులు చెబుతున్నట్లు శరీరబలహీనత, శరీరరోగం, నిజంగా చావు కానేకాదు. ఎందుకంటే మీలో అనగా మీ సంఘంలో బలహీనులు, రోగమొచ్చినవారు వారెవరైనా ఇంట్లోనే ఉంటారు కాని చర్చికిరారుగదా! అలాగే నిజంగా నిద్రించిన (చనిపోయిన)వారు సమాధుల్లో ఉంటారు. కానీ సంఘంలో ఆరాధనచేస్తున్నామని అనుకొని వచ్చినవారితో దేవుడు ఈ మాటలు అంటున్నాడంటే కాస్తా ఆలోచించండి. ఎంత గొప్పది దేవునిమాట. కాబట్టి ఈ కార్యక్రమం ఎందుకో తెలియకనే గుడ్డిగా ఆచరిస్తే మొదట్లో ఆత్మీయంగా బలహీనత కలుగుతుంది. వెంటనే అనగా తర్వాత వారంలో వాక్యం అనే (ఒరిజినల్) మందు వేయలేదనుకోండి, ఆ బలహీనత రోగంగా మారుతుంది. కనీసం ఈ ఆత్మ, రోగం వచ్చినప్పుడైనా ఈవాక్యం (యేసు శరీరం+రక్తం) అనే ఆత్మీయ మందు వేయలేదనుకోండి ఆ రోగంముదిరితే తర్వాత వచ్చేది చావే (నిద్ర) కదా! అంటే సంఘంలో "జీవించుచున్నావన్న పేరు మాత్రముంది కాని నీవు మృతుడవే"అన్నట్లు గదా **(ప్రకటన 3:1)**.

అనగా ఒక సంఘం / సమాజంలో 100మంది ఉన్నారనుకోండి అనేకులు అంటున్నాడంటే 60%కన్నా ఎక్కువమంది ఆత్మీయబలహీనత, రోగాలతో ఉన్నారన్నమాట. మిగతా భాగంలో కూడా చాలామంది అంటున్నాడంటే మరో 35% అనుకొంటే సంఘంలో 95% మంది ఆత్మరోగాలతో కుళ్ళిపోయి, ఆత్మీయంగా చచ్చిపోయి ఉన్నారన్నమాట. ప్రతీ ఆదివారం ప్రభువుబల్లను ఆచరించినవారి సంఘంలో ఎప్పుడు చూసినా కొట్లాటలు, పంచాయితీలు, కోర్టుకేసులు, ఇక ఎక్కడుంది

వారిలో ఏకత్వం, ఎక్కడుంది వారు యేసుప్రభువును జ్ఞాపకం చేసుకోవడం. ప్రతీవారు విశ్వాసభ్రష్టులై పోతున్నారు. సంఘాలన్నింటిలోనికి వస్తున్న వారనేకులు శారీరకంగా ఆరోగ్యంగా బాగానే బలిసి ఉన్నారు కాని ఆత్మీయంగా అనగా వ్యాకం తెలియక బల్లను తిని నిద్రించినవారే కదా! నిష్ప్రయోజనమైన మన శరీరాలనికి రోగాలు, బాధలు ఎన్ని ఉన్నా అవి బాగు అవ్వక పోయినా పరలోకం వెళతాంగాని, నీవునేను అనబడే మనమైయున్న ఆత్మకు, ఆత్మరోగం పట్టకుండా చూసుకోవాలి.

ఇప్పుడు చెప్పండి నేడు మనం చేస్తున్నది ప్రభువుబల్ల ఆరాధనా? నీ శరీర కోర్కెలు బలిఆరాధనా? కేవలం మొక్కుబడి ఆచరణమా? లేక కార్యక్రమమా? దేవునిని ఆరాధించడానికి మన ఆత్మకు కావాల్సిన బలం, శక్తికోసం ఆచరించే కార్యక్రమమే ఇది. నేడు కొన్ని సంఘాలలో దీనికొరకు ప్రత్యేక ఆరాధనసమయం, దీనికొక ప్రత్యేక ఆరాధనప్రసంగం అని కూడా ఉన్నాయి అయినా లాభంలేదు కదా! నిజంగా హృదయంతో ఆరాధించే వాడికి తప్పనిసరిగా ఈ వాక్యము తోడుకావాలి. కాబట్టి యేసు రక్తం అవసరమైనప్పుడు మాత్రం ఖచ్చితంగా ఈ రక్తం+శరీరంలో పాలుపొందండి. వాక్యంలో పరిపూర్ణులైతే ప్రతిక్షణం వాక్యప్రకారం దేవుని పనిచేసి ఆరాధన అనండి. ప్రతిరోజు పనిచేస్తూ ప్రభువును జ్ఞాపకం చేసుకొంటున్నవాడు మళ్ళీపని మధ్యలో మానేసివచ్చి తన సంఘంలోనికొచ్చి (వేరే సంఘం దగ్గరలో ఉన్నా) కూర్చొని తినడం అవసరమా? అని ఆలోచించండి. ఈ రొట్టె ద్రాక్షారసంలో పాలుపొందకపోయినా, ఆయన వాక్యాన్నే ధరించుకొని, ఆయనలా ప్రతిక్షణం దేవునిని ఆరాదిస్తూ ఉంటే కూడా యేసు రక్తం మన ప్రతి పాపాన్ని కడిగి తీరుతుంది అని జ్ఞాపకం చేసుకోండి. ప్రతి సువార్త సభ, స్వస్థత సభ, ఉజ్జీవ సభలలో ఆశీర్వాద పండుగలు, మామూలు పండుగలైన క్రిస్మస్, జనవరి, శుభశుక్రవారం, ఈస్టర్ మరియు ప్రతి కుటుంబ ఆరాధనా కార్యక్రమాలలో కూడా మనం జ్ఞాపకం చేసుకోవాల్సింది, చేసుకుంటున్నది మరియు ప్రచురము చేయుచున్నది కూడా ఆయనే గదా! అనగా ఆయన మరణాన్ని, పునరుత్థానాన్ని అనగా రాజ్య సువార్తను ప్రకటించడమే కదా! అలాంటప్పుడు ప్రతిసారి వచ్చిన అందరూ తీసుకోవడం కుదరదుగదా. మనకు మేలు జరిగినపుడు గాని, మనవాళ్ళు పుట్టినా, చనిపోయినా జరిపే కృతజ్ఞతా, స్తుతి, ఆదరణ, ఓదార్పు ఇలా ఏ కూటమైన యేసుక్రీస్తు జ్ఞాపకార్ధ కూటమేననే సంగతి

కూడా గుర్తు చేసుకోవాలి. జాగ్రత్తగా ఆలోచించి మీరే నిర్ణయంతీసుకోండి.

కాబట్టి క్రీస్తునందు ప్రియమైన ఈ నా తరంలోని క్రైస్తవ సోదర, సోదరీమణులారా... ఒకసారి మీ విశ్వాసాన్ని ఖచ్చితంగా పరీక్షించుకోండి. నాకు ఏ సంఘం/సంస్థ మీద ప్రత్యేకమైన ప్రేమగాని ద్వేషంగాని లేదు అని మరీమరీ క్రీస్తు ప్రేమతో విన్నవించుకొంటున్నాను. ఈ పుస్తకం చదువుచున్నపుడు ప్రతీవారు తమ బైబిల్‌లో అలాగుందోలేదోనని పరిశీలించి, పరిశోధించండి. మనం మన చర్చి బిల్డింగులలో ఒక ఆదివారమో, శనివారమో లేక మరేదినమో చేసేది ఆరాధన అయితే దేవుడే దానికి ఒకదినాన్ని ఖచ్చితంగా చెప్పేవాడు మరియు నూతన నిబంధనలో ఎక్కడో ఓచోట వ్రాయించేవాడు. పాతనిబంధన శరీర సంబంధమైనది కాబట్టి శరీరసంబంధంగానే ఆరురోజులు పనిచేసి, ఏడవరోజు విశ్రాంతి దినంగా పరిశుద్ధంగా పాటించండి అన్నాడు. ఆరోజుల్లో ఆ ఆజ్ఞను పాటించినవాడే ఆయనను ఆరాధించినవాడు అని దేవుడు అన్నాడు. ఇప్పుడు మనం పాటిస్తున్న రోమన్ లేక గ్రీకుక్యాలెండర్ లేక గ్రెగోరియన్ ప్రకారం ఈరోజుల్లో నెలకు, వారాలకు, దినాలకు పేర్లు వచ్చాయి.

అంతకు ముందు కీ॥శ॥ 11వ శతాబ్దం వరకు దినములకు ఆదివారమని, శనివారమని ఏరకమైన పేర్లులేవు. ఆనాటి ఇశ్రాయేలీయులకు మాత్రం క్రీ॥పూ॥ నిర్గమకాండం మొదట్లో మొదటిదినం, మొదటినెల, మొదటి సం॥రం ఇలాగే వ్రాసి ఉంటాయి. తర్వాత 11వ శతాబ్దంలో క్యాలెండర్ పుట్టాక వాటికి ఈనాటి పేర్లు వచ్చాయి. ఒకవేళ దేవుడే ఆరాధించడానికి ఒక దినాన్ని ఖచ్చితంగా నియమిస్తే ఆ ఒక్కదినమే ఆరాధిస్తే అయిపోయేది. కాని క్రొత్తనిబంధన మాత్రం దేవుని పనియే దైవా ఆరాధన అంటుంది అంటే మనం ఈ నిబంధన ప్రకారం ప్రతీదినం ప్రతీక్షణం పనిచెయ్యాలి. అందుకే పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు ఆనాటికి వారిని, ఈనాడు మనలను దినములు, మాసములు, ఉత్సవకాలములు, సంవత్సరములను ఆచరించవద్దన్నాడు **"ఆ కాలమందైతే మీరు దేవుని ఎరుగనివారై, నిజమునకు దేవుళ్ళు కానివారికి దాసులై ఉంటిరిగాని, ఇప్పుడు మీరు దేవున్ని ఎరిగినవారును, మరి విశేషముగా దేవుని చేత ఎరుగబడిన వారునైయున్నరు గనుక, బలహీనమైనవియు, నిష్ప్రయోజనమైనవియునైన మూల పాఠముల తట్టుకు మరల తిరుగనేల? మనుపటివలె మరలావాటికి దాసులైయుండగోరనేల? మీరు దినములను**

**మాసములను, ఉత్సవకాలములను, సంవత్సరములను ఆచరించుచున్నారు. మీ విషయమై నేను పడినకష్టము వ్యర్థమైపోవునేమో అని భయపడుచున్నాను"** (గలతీ 4:8-10).

ప్రపంచంలో అందరికీ తండ్రియైన దేవుడు ఒక్కడే కదా! ప్రపంచమంతా ఒకే దినంగా (విశ్రాంతి దినం-హాలిడే) ఉండాలి. మరి అలా లేదే? ఆనాటి ఇశ్రాయేలీయులు ఒకే దేశంలో వారి రాజులు, యాజకులు అందరూ ఒకేచోట ఉంటారు గనుక వారికి ఒకరోజు అని నిర్ణయించాడు. ఈ రోజుల్లో ఆయన పిల్లలు ప్రపంచమంతా ఉన్నారు. వారి రాజులు అధికారులు అన్యులు మరియు సాతాను సింహాసనమున్నచోట జీవిస్తామని గూడా దేవునికి ముందే తెలుసు గనుక, ఒకే విశ్రాంతి దినం, నియామకకాలములు, పండుగలు ఎత్తేశాడు - ఎందుకంటే , కొన్ని దేశాలలో శుక్రవారం సెలవు(విశ్రాంతి)దినం. ఆ దేశాలలో ఆరోజే మాత్రమే కూడుకొంటారు. అలా కూడుకొనేది కూడా దేవునిని ఎలా ఆరాధించాలో తెలుసుకొనేందుకే సుమా! ఇంతెందుకు మన హైదరాబాదులోనే ఒక ప్రాంతంలో ఆదివారం, మరో ప్రాంతంలో సోమవారం, మరో ప్రాంతంలో గురువారంసెలవు దినంగా ఉంది. విద్యుత్తుపంపిణీ కారణాల వలన ఇలా అంతటా ఉంది. అలాంటపుడు ఆదివారమో లేక శనివారమో గుడికనో, ఆరాధనకనో రానివారు నరకానికి పోతారని అయ్యవారు బెదిరిస్తే ఎలా? నిజమైన క్రీస్తు లేకా మెస్సయ్య శిష్యులకు ఈనాడు సమయంతో అస్సలు పని లేదు.

విశ్రాంతి దినం కేవలం ఇశ్రాయేలీలకు మాత్రమే నియమింప బడినది. ఇప్పటికీ విశ్రాంతి దినం (శనివారం) ఆచరించాలని వాదించేవారు వాక్యానుసారంగా ఖచ్చితంగా సున్నీ చేసుకోవాలి, బలులు అర్పించాలి, దేవాలయంలో దేవాలయంలో ధూపదీపనైవేధ్యాలు పెట్టాలి. ఇది కష్టమైన పని కావున అప్పుడే ఇశ్రాయేలీయులు విశ్రాంతి దినాన్ని వద్దన్నారు **(ఆమోను8:5-6)**. అందుకేవారి విశ్రాంతి దినాన్ని పండుగ దినాలను మాన్పించుతానని ప్రవచించాడు దేవుడు **"దాని (ఇశ్రాయేలు) ఉత్సవకాలములను పండుగలను, అమావాస్యలను విశ్రాంతి దినములను నియామకాలములను మాన్పింతును"** (హోషేయ 2:11). ఆ ప్రవచనం నేరవేర్చుటకొరకే యేసుక్రీస్తు భూమిమీదకొచ్చి శరీరంలో ఉన్నపుడే విశ్రాంతి దినాన్ని

ధిక్కరించి **(లూకా 13:10-17, మత్తయి 12:1-8)** తన సిలువ మరణంతో దానిని కొట్టివేశాడు. ఇప్పుడు క్రైస్తవులకు అస్సలు విశ్రాంతి దినము లేదు మరియు లోకానుసారమైన విశ్రాంతి కూడా లేదు. యేసు పొందినశాంతే, మనకుశాంతి ఆయన విశ్రాంతే మనకు విశ్రాంతి **"శాంతిని మీకనుగ్రహించి వెళ్ళుచున్నాను. నా శాంతినే మీకనుగ్రహించుచున్నాను. లోకమిచ్చునట్లుగా నేను మీకనుగ్రహించుటలేదు. మీ హృదయములను కలవరపడనియ్యకుడి. వెరవనియ్యకుడి"** (యోహాను 14:26-27)

అందుకే పరిశుద్ధాత్ముడు అపోస్తలుడైన పౌలుద్వారా ప్రతి క్రైస్తవవిశ్వాసిని, సమయమందును, అసమయమందును వాక్యమును ప్రకటించుము (పనిచేయుము) అని బోధించాడు **"దేవుని యెదుటను సజీవులకు, మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు యెదుటను, ఆయన ప్రత్యక్షతతోడు, రాజ్యముతోడు నేను ఆనబెట్టిచెప్పునదేమనగా! వాక్యమును ప్రకటించుము. సమయమందును అసమయమందును ప్రయాసపడుము. ఎందుకనగా జనులు హితబోధను సహింపక, దురద చెవులు గలవారై, తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగు చేసుకొని, సత్యమునకు చెవినియ్యక కల్పనా కథలకు తిరుగుకాలము వచ్చును. అయితే నీవు అన్ని విషయములలో మితముగా ఉండుము, శ్రమపడుము, సువార్తికునిగా పనిచేయుము... మంచి పోరాటము పోరాడితిని"** (2తిమోతి 4:1-8). **"దేవుని పని చేయటానికి, మన పనిచేయడానికి మంచి ముహూర్తమో లేక మంచి దినమో లేక కొత్త సం॥రమో చూడనక్కరలేదు. క్రైస్తవుడికి అనగా క్రీస్తు యేసు నందున్న వాడికి ఏ శిక్షా విధియు లేదు"** (రోమా 8:1) అని ఎప్పుడో చెప్పాడు. ఇప్పుడు ప్రతిదినము మంచిదినమే, ప్రతిదినం సంతోషదినమే, ప్రతీ దినం, ప్రతీ క్షణం దేవుని ఆరాధనే (పనే) ముఖ్యంకదా! ఏ మాత్రం పనిచేయకుండా కేవలం కూర్చుని పెదవులతో చేసే దానిని భజనఅంటారు కాని ఆరాధన అనరు.

ఇక్కడ ఒక అద్భుతమైన విషయాన్ని చెప్పాలని ఆశిస్తున్నాను. ఇశ్రాయేలీయులను పరీక్షించాలనే ఉద్ధేశ్యంతోనే ధర్మశాస్త్రాన్ని నేను ఆరురోజులు పనిచేసి ఏడవరోజు విశ్రాంతి తీసుకొన్నానని చెప్పాడు. అప్పటివరకు వారికి మాత్రమే అది కరెక్టు. నిజంగా ఆలోచించండి ఆరురోజులు ఈసృష్టిని సృష్టించి, ఏడవరోజు విశ్రాంతి తీసుకున్నాడంటే ఏడవరోజునాడు సృష్టికూడా విశ్రాంతి తీసుకోవాలికదా!

ఏడవరోజు కూడా తిరుగుతుంది కదా! మరి దానిని ఏడవరోజు కూడా నడిపిస్తున్నది దేవుడుకాదా! అంటే ఆయన నిరంతరం మనకోసం పనిచేస్తూనే (ఏడురోజులు) మనయెడల తన ప్రేమను చూపుచున్నాడు. మరి మనం ఒక్కరోజు మాత్రమే ఆయనపని చేయాలంటే ఎలా? ఆ ఒక్కరోజు కూడా మన అవసరం కోసం ఒకగంటో/ఒకపూటో కూర్చొని అడుక్కొని మరియు కేవలం విని **(రోమా 12:13)** వెళుతున్నామేగాని, అక్కడ (చర్చిలో) పనేంచేస్తున్నాం. అని ఆలోచించండి (ఒక్కరోజు అడ్వెంటిస్టులు కాదు దేవునికి కావలసింది, ప్రతిరోజు ప్రతీక్షణం అడ్వెంటిస్టులు కావాలి)

కాబట్టి పౌలువలెనే ఆ దేవుని పిల్లలమైన మనం కూడా ఆయనలాగే నిరంతరం పనిచేసే ఆయనను మహిమపరచాలి. ఇశ్రాయేలీయులు చిన్నపిల్లలు (జ్ఞానులుకాదు) అందుకే వారితో అలా చెప్పాడు. విపులంగా చెబితే అర్ధంచేసుకునే ఎత్తులోవారు లేరు. వారంతా అర్ధంచేసుకునే ఎత్తుకు ఎదిగినకొద్ది ఆయన తను చెప్పాలనుకొన్న సంగతులను క్రమక్రమంగా వివరంగా చెబుతూవచ్చాడు తప్ప అంతా ఒకేసారి చెప్పలేదు. వారు వినుటకు శక్తి కలిగినకొద్ది ఇలాంటి అనేకమైన ఉపమానములు చెప్పి ఆయన వారికి వాక్యము బోధించెను. **(మార్కు 4:33,34, యోహాను 16:7-15)** ఇప్పుడైతే మనకు మొత్తం పుస్తకాలన్ని ఉన్నాయి, అందుకే మరి నేటి క్రైస్తవులు పరిపూర్ణులు, ఎందుకంటే వారి చేతుల్లో ఉన్నది పరిపూర్ణమైన వాక్యం. కాబట్టి పరిపూర్ణులైన వారికే ఈ జ్ఞానమును బోధించుచున్నాము **"సహోదరులారా నేను మీ యొద్దకు వచ్చినపుడు, వాక్చాతుర్యముతోగాని, జ్ఞానాతిశయముతోగాని దేవుని మర్మమును మీకు బోధించిన వాడనుకాను. నేను, యేసుక్రీస్తును అనగా సిలువ వేయబడిన క్రీస్తును తప్ప మరి దేనిని మీ మధ్య నేరుగకుందునని నిశ్చయించుకొంటిని మరియు బలహీనతలోను, భయముతోనూ, వణుకుతోనూ మీ యొద్ద నుంటిని, మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమునాధారము చేసుకొనక దేవుని శక్తిని ఆధారము చేసుకొనియుండవలెనని, నేను మాటలాడినను, సువార్త ప్రకటించినను జ్ఞానయుక్తమైన తియ్యని మాటలు వినియోగింపక పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు కనపరచు దుష్టాంతములనే ఉపయోగించితిని. పరిపూర్ణులైన వారిమధ్య జ్ఞానమును బోధించుచున్నాము. అది ఈ లోకాధికారుల జ్ఞానముకాదు"** (1కొరింథీ 2:1-6). ఆనాటి ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు,

నిద్రపోడు అని చెప్పినా కేవలం సృష్టికార్యక్రమం నుండి విశ్రమించి నాడు వారికోసం, నేడు మనకోసం ఎల్లప్పుడు పనిచేస్తూనే ఉన్నాడు.

ఇప్పుడు చెప్పండి! పనియే ఆరాధన అయితే ఆరాధనలో పాల్గొనే స్త్రీలు మౌనంగా ఉండాలి అనడం ఎంత మూర్ఖత్వం. పనిలో ముఖ్య భాగమైన సువార్త ప్రకటనకు స్త్రీలు నోరు తెరవాలా? మూయాలా? **“కాబట్టి మీరు వెళ్ళి సమస్తజనులను (స్త్రీ–పురుష బేధములేకుండా) శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయూ నామములోనికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏ ఏ సంగతులు ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి (స్త్రీలతో సహ) బోధించుడి. ఇదిగో యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను” (మత్తయి సువార్త 28:20)** దీనిప్రకారం శిష్యుల బోధవిని బాప్తీస్మం తీసుకుని క్రీస్తుని ధరించుకొన్నవారందరూ స్త్రీ అని–పురుషుడని భేదంలేదు – **“యేసు క్రీస్తు నందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులై ఉన్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరూ క్రీస్తును ధరించుకొని యున్నారు. ఇందులో యూదుడని, గ్రీసుదేశస్తుడని, దాసుడని, స్వతంత్రుడని లేదు. పురుషుడని స్త్రీ అని లేదు. యేసుక్రీస్తు నందు మీరందరూ ఏకముగా ఉన్నారు” (గలతీ 3:27–28)**. ఆయన ఆజ్ఞలను గైకొనాలంటే స్త్రీలకు స్త్రీలు మాత్రమే బోధించాలని మరొక పనికిమాలిన రూలు పెట్టారు (సంఘంలో స్త్రీ మౌనం వేరు, సంఘంగా వ్యక్తిగా దేవునిని ఆరాధించుటలో స్త్రీల మౌనం వేరని సోదరులు తప్పక గమనించాలి) అయితే సంఘంలోను, పురుషుని మీదను స్త్రీలు అధికారం చేయవద్దు. క్రీస్తు లోకరక్షకుడని సువార్త చెప్పడానికి స్త్రీ అయితేనేం? పురుషుడైతేనేమి? ఇది ఆమెసొంత బోధకాదు గదా! పరిశుద్ధాత్ముని బోధ కావున పని (ఆరాధన) అందరూ చెయ్యాలి. అవసరమైనప్పుడు మాత్రమేకాదు ఎప్పుడైనా పురుషులు ఇచ్చిన విధంగా స్త్రీలుకూడా బాప్తిస్మమివ్వచ్చును అనే సంగతికూడా మరువద్దు. పనియే ఆరాధన అయితే పనిచేసేటపుడు అందరిని ఒక చోటికి పిలిచి వాక్యం చెప్పాలంటే ఏదో ఒక ప్రత్యేకమైన చప్పుడో, శబ్దమో! రాగమో సృష్టించాలి కనుక వాయిద్యాలు అవసరమైతే పనికోసం ముందుగా వాడాలి. సృష్టిలోని ప్రతీది ఆయనను స్తుతించాలి. **(కీర్తన 148–150)** పాటలు పాడటం అనగా నోటితో పొగడడం ఆరాధన కాదు, కేవలం భజన అవుతుంది.

కాబట్టి నేటి కూడికలలో (ఆరాధన అని చెప్పబడుతున్న వాటిలో) వాయిద్యాలు వాడినా తప్పులేదు. పనిచేసేటపుడు అనగా వాక్యం ప్రకటించేటపుడు అనగా (జిహ్వాఫలం అర్పించేటపుడు) దానిప్రకారం ప్రవర్తించేటపుడు అనగా నిజమైన ఆరాధనలో వాయిద్యాలు అసలు అవసరం లేదు కాని పాటలోని బోధను, హెచ్చరికను వాయిద్యాల హోరు మ్రింగరాదు. గాని, ఆదివారంనాడో, శనివారంనాడో గుడి లేక దేవాలయంలోనో, పర్వతాలమీదనో కూర్చుని, నిలబడి, పాడి, అరచి కాసేపు వాక్యంవినేసి, చేసేది ఆరాధన కాదు. పనిని గూర్చిన మెళకువలు లేక జ్ఞానం నేర్చుకోవడమే ఆదివారపు ఆరాధనలో ఒకే ఒక చిన్న భాగము మాత్రమే అని గుర్తించుకొనుట ఎంతో మేలు. అయితే ఆదివారంగాని, శనివారంగాని ఏదినమైనా కూడుకోవద్దనటంలేదు. కాని అదే బైబిల్ లేక దేవుని ఆజ్ఞప్రకారం రైట్ అని వాదించవద్దు. క్రీస్తుదినం (రెండవరాకడ) సమీపించినకొలది మరీ ఎక్కువగా అనగా వీలున్నప్పుడల్లా (సెలవు దొరికినపుడల్లా) లేదా సెలవు తీసుకుని కూడా కలుసుకోవాలి. ఇంకా ఎక్కువగా మాట్లాడితే వీలుచేసుకుని ఎక్కువసార్లు కలుసుకుని దేవునిని ఎలా ఆరాధించాలో తెలుసుకుని (విని) మరియు పనినేర్చుకుని, బయటికెళ్ళి ఆయన చెప్పినట్లు కష్టపడైనా పనిచేసి ఆరాధించాలి. ప్రతి దినం కొద్దిమందైనా కూడుకుని ఆ రోజు చేయాల్సిన దేవుని పనినిగూర్చి తెలుసుకోవాలి ఆ తర్వాత ఆపని తప్పకుండా చెయ్యాలి. అందుకే ఆరాధన దినంగూర్చి బైబిల్‌లోని నూతన నిబంధనలో అనగా సిలువ వేయబడిన క్రీస్తు బోధలో ఎక్కడా వ్రాయించలేదు.

మనం ఇంకా దినములు, ఆరాధన క్రమముల దగ్గరనే కొట్టుకొని ఛస్తున్నాము. ఇవన్నీ మనుషులు కల్పించిన పద్ధతులేకాని దైవోపదేశములు కావు. పాతనిబంధనలో ఒకచోట కూర్చొని స్తుతిస్తే చాలు అదే ఆరాధన అన్నాడు. వారి యాజకుడు గ్రంథం చదివి వినిపించగా అందరూ ఆమేన్ అనడం, దేవుడు గొప్పవాడు అనగా అందరూ ఆయన కృప నిరంతరముండును అని అనటం ఒకనాటి పాతనిబంధనలోని ఆరాధన విధానం **(కీర్తన 103-107-136, నెహెమ్యా 9:5)**. కాని నేటి కొత్త విధానంలో ఒకచోట కూర్చుండి అంటే పర్వతము మీదనో, గుడిలోనో, చర్చిలోనో కాక ప్రతి స్థలంలోనూ కదిలి ఆయనను గూర్చిన ప్రకటన అనే పనిని మరియు ఆయన చెప్పిన ఆ బల్లపును పాటిస్తూ ప్రతి ఒక్కరూ క్రియారూపకంగా

చేయటమే దేవునిని ఆరాధించడం అని అంటున్నాడు **(లూకా 6:46, మత్తయి 7:21, 1యోహాను 5:3, 2యోహాను 6 :9)**. అప్పుడే పనివాడు జీతము(పరలోకం)నకు పాత్రుడు. ఈలోకంలో జీతము (కడుపుకోసం) తీసుకొని సువార్తపని చేయడంకాదు. పౌలులాగా స్వహస్తములతో కష్టపడి, జీవనము చేసి సువార్తను ప్రకటించి, అప్పుడే ఎవరి వెండినైనను, బంగారమునైనను, డబ్బునైననూ, తను బ్రతకడానికి ఆశింపలేదు. చనిపోయికనే విశ్రాంతి అని చెప్పాడు. ఇంకా జీతము తీసుకోలేదు. ఎందుకంటే యేసు రెండోసారి రాలేదు గదా. మనం కూడా ఆయనలా పనిచేసి (చనిపోయాక) జీతము తీసుకుంటే మరీ బాగుంటుంది కదా!

మన పనిని(క్రియలను) మరియు ఆరాధననుబట్టి మనకు జీతం తీసుకొని క్రీస్తురాబోవుచున్నాడని మరువవద్దు **"ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను. వాని వాని క్రియల చొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది"** (ప్రకటన 21:22). ఆరోజు సమరయ స్త్రీద్వారా **(యోహాను 4:21)** ప్రభువు ఒక ప్రత్యేకమైన స్థలంలో(యెరూషలేములోని దేవాలయంలో) తండ్రిని ఆరాధింపరు అని చెప్పాడు మరియు ఈ లోకంలో ఉన్న దేవుని రాజ్యం లేక పరలోక రాజ్యానికైనా, దేవుడున్న ఆ పరలోకానికైనా "నేనే మార్గము, నేనే సత్యము, నేనే జీవము నా ద్వారా తప్ప ఎవడును ఆ దేవుని (సన్నిధికి కూడా) యొద్దకు రాడు" **(యోహను 14:1-6)** అని చెప్పాడు గదా. అయినా కాని క్రీస్తు విరోధియైన సాతాను అనుచరులు వచ్చి మీరు ఇంట్లో, ఆఫీసులో తిరిగి బ్రతికే ప్రతిచోట, ప్రతిక్షణం చేసేది ఆరాధన కాదు అని ఇశ్రాయేలీయులకు వారి ప్రవక్తలు చేసిన బోధను చూపించి మీరు ఒక ప్రత్యేకమైన పరిశుద్ధ స్థలంలో ప్రత్యేకంగా కూర్చుని నేను మీతో చెప్పిన రోజుననే మీకు నచ్చిన పద్దతిలో చేసేదే ఆరాధన అని క్రైస్తవులను కొన్ని శతాబ్దాల క్రితమే నమ్మించారు. ఇప్పటికి క్రైస్తవులు అదే నిజమని నమ్ముతున్నారు. ఇదే సాతాను ప్రత్యేకమైన తంత్రం. ఇది తెలుసుకోకపోతే మనం ఎన్నిరోజులు సంఘానికివెళ్ళి ఎంత పవిత్రంగా ఈలోక పద్ధతిలో లేక పాత నిబంధనలోలా ఆరాధించినా అది వ్యర్ధమే.

# కనుక ప్రియులారా....

మన తండ్రియైన దేవుడు మనలను ఖచ్చితముగా తనను ఆరాధించమన్నాడు అంటే ఆయనలో తన స్వార్థం ఎంత మాత్రమును లేదు. ఎందుకంటే అక్కడ, అక్కడ జరిగే చర్చలలో అందరూ అనుకొని, నమ్మి మాట్లాడుతున్నట్లుగా ఆయన మనం పూలు, పండ్లు, డబ్బులు ఇలా ఎన్నో ఇచ్చి పూజించి ఆరాధిస్తేనే మనకు మేలు చేయడం లేదు. మనుషులకున్న పక్షపాతం స్వార్థం, దేవునిలో ఉండదు, ఉండకూడదు ఎందుకంటే ఆయన నరుడు కాదు. **(సంఖ్యా 24:19). "విజ్ఞానముగల మనుషులారా నామాట ఆలకించుడి. దేవుడు అన్యాయము చేయుట అసంభము. సర్వశక్తుడు దుష్కార్యము చేయుట అసంభవము. నరుల క్రియులకు తగినట్లుగా ఫలము ఆయన వారికిచ్చును. అందరికి వారి వారి మార్గములను బట్టి ఫలమిచ్చును. దేవుడు ఏ మాత్రము దుష్కార్యము చేయును. సర్వశక్తుడు న్యాయము తప్పడు" (యోబు 34:10-12). "నేను మీ మధ్య పరిశుద్ధ దేవుడనుగాని, మనుష్యుడనుగాను" "మరియు ఇశ్రాయేలీయులకు ఆధారముగా వాడు నరుడు కాడు, ఆయన అబద్ధమాడడు, పశ్చాత్తాపబడడు" హోషేయ 11:9, 1 సమూయేలు 15:19)** ఆయన మన నుండి ఏమి ఆశించడంలేదు.

ఒక వేళ మనమిస్తున్న వేవైనా ఆయన మనకిచ్చినవేగాని మనవి మనమేమిఇవ్వడం లేదు గదా! "మనం ప్రస్తుతం నివసిస్తున్న భూలోకం (పంచభూతాలు) ఆయనదే, ఈ లోకం విడిచాక వెళ్ళాల్సిన పాతళలోకం ఆయనదే. ఆ తర్వాత చివరకు మన గమ్యస్థానము, స్థిర నివాసమైన పరలోకం కూడా ఆయనదే. మరియు మనది అనుకొని ధరించుకొన్న శరీరం ఆయనదే, మనం అనబడే ఆత్మకూడా ఆయనదే. మరి మనదేముంది అని అనుకుంటున్నారా? ఉంది అదే ఆత్మ శరీరాల కలయికతో పుట్టి వాటిని కలిపే శక్తే మనస్సు. అదొక్కటే మనది గనుక మనస్సును దేవునికివ్వాలి అనగా దేవుని వైపు తిప్పాలి. అదీ మనం పరలోకం వెళ్ళడం కోసమే అనగా ఇందులో మన స్వార్థమే ఉందిగాని దేవుని స్వార్థం లేదు. కాబట్టి మనకు ఇన్ని ఆజ్ఞలను ఎందుకిచ్చాడో తెలుసా? మన మేలుకే గాని, ఆయన కొచ్చే లాభం లేదు. మన మనస్సును మనమే మార్చుకోవాలి. దేవుడు మార్చడు. అందుకే మారు మనస్సు పొందండి అన్నాడు.

ఈ లోకంలోనూ, పరలోకంలోనూ మనం యుగయుగాలు హాయిగా జీవించాలంటే ఆయన ఆజ్ఞల ప్రకారము నడిస్తే లేక జీవిస్తే అనగా క్రీస్తులా బ్రతికితే, భూమిపై దేవుడవని అనిపించుకోగలిగితే తిరిగి దేవలోకం వెళుతాం, అంతేగదా అనగా ఆయనను ఆరాధించమనడం అంటే ఆయనలాగే లేకా క్రీస్తులాగా బ్రతుకడమే ఆయనను (దేవునిని) ఆరాధించడం. ఈ మర్మం లేదా అర్థం గ్రహించిన ఆనాటి పెద్దలు, ఇశ్రాయేలీయుల ప్రవక్తలు, క్రీస్తు ఆయన శిష్యులైన అపోస్తలులు ఆ తర్వాత హత సాక్షులైన వారందరూ ఈ లోకంలో దేవునిలా బ్రతికి నిజ దేవునికి నిజమైన ఆరాధకులైనారు. ఇదే నిజమైన దైవారాధన అని అనడంలో అతిశయోక్తి ఏమైనా ఉందా? దేవుని ఆత్మతో, పూర్ణ మనస్సుతో జాగ్రత్తగా ఆలోచించండి. మనకు క్రీస్తు ద్వారా పరలోకం ఇవ్వాలని జగత్తువు నాది వేయబడకమునుపే ఆయన నిశ్చయించుకొన్నాడని **(ఎఫెసీ 1:3-12)** చదివి, ఆలోచించి, గ్రహించి అలా ప్రవర్తించిన వారే ధన్యులు.

"అందుచేత సమస్త కల్మషమును, విఙ్ఞవీగుచున్న దుష్టత్వమును (దీనినే ఎందుకు నమ్మాలి అను మూర్ఖపు అహంభావపు వాదనలు)మాని, లోపల నాటబడి మీ ఆత్మలను (ఆత్మలైన మిమ్మల్ని, మీ నిప్ప్రయోజనమైన శరీరాలను కాదు) రక్షించుటకు శక్తిగల (దేవుని) వాక్యమును సాత్వీకముతో అంగీకరించి మీరు, వినువారు (మీ, మీ సంఘాలలో ఆదివారంనాడో, మరో రోజులోనో లేక మహా సభలలోనో ఒక గంటనో, రెండు గంటలో కూర్చుని వాక్యములేక ప్రసంగం వినటమే ఆరాధన అనే మాటలను విని అదే నిజమని నమ్ముతారు) మాత్రమైయుండి మిమ్ములను మీరు మోసపుచ్చుకోకుండా (మీరు సంఘములలో విన్నదానిని. ఈ పుస్తకంలో నేను వ్రాసినదానితో బైబిల్‌లో ఉన్నవాటితో సరిచూసుకొని) వాక్య ప్రకారం (మనుష్యులు కల్పించిన నేటి భిన్నమైన పద్ధతుల ప్రకారం కాక, దేవుని వాక్యం అయిన క్రీస్తు స్వయంగా వచ్చి బోధించిన బోధలో అపోస్తలుల ద్వారా సమస్త జనులకు చెప్పబడిన ప్రకారం పనిచేసి దేవునిని స్తుతించి, మహిమపరచి లేక ఆరాధించు వారై) ప్రవర్తించువారై యుండుడి" (యాకోబు 1:21-22)

దేవుని కృపా సమాధానములు మనకు సదాకాలము తోడై ఉందునుగాక... ఆమేన్.

## డా॥ బి. జాన్‌గారి గళం నుండి వెలువడిన
### సత్యపు వెలుగులో నడిపించే దివ్యమైన వాక్య సందేశాలు
**ఆధునిక సమాజానికి ఆధ్యాత్మిక (వాక్యానుసారమైన) ఉపదేశములు**

**ఆడియో / సి.డి.లు (ఒక్కో సి.డి.లో 5లేక 6 ప్రసంగాలు కలవు)**

**1. విశ్రాంతి దినము**
- ❖ క్రీస్తును మరల సిలువ వేయుచున్న నవీన యూదులు (వాల్. 1,2)
- ❖ దేవునికి పేరు అవసరమా?
- ❖ యెరూషలేము
- ❖ ధర్మశాస్త్రము ఎవరికి?
- ❖ విశ్రాంతి దినం నాటి ఇశ్రాయేలియులకా లేక నేటి క్రైస్తవులకా?

**2. పరలోక రాజ్యము**
- ❖ పరలోక రాజ్యంలో అల్పుడెవరు?
- ❖ పరలోక రాజ్యం బలాత్కారముగా పట్టబడుచున్నదా?
- ❖ పరలోక రాజ్యపు తాళపు చెవులు
- ❖ నాశనకరమైన హేయవస్తువు
- ❖ గొఱ్ఱెలు - మేకలు ఎవరు?
- ❖ నీతిమంతుడు ఒక్కడు లేడా?
- ❖ పరలోకరాజ్యంలో గొప్పవాడు ఎవరు?

**3. తీర్పు తీర్చు దినము**
- ❖ తీర్పు దినము (జడ్జిమెంట్ డే వాల్ - 1)
- ❖ తీర్పు దినము (జడ్జిమెంట్ డే వాల్ - 2)
- ❖ తీర్పు దినము (జడ్జిమెంట్ డే వాల్ - 3)
- ❖ తీర్పు
- ❖ క్రీస్తు రెండవ రాకడ
- ❖ అంత్య తీర్పు

**4. దైవత్వము**
- ❖ ఏది నిజమైన దైవాశీర్వాదం
- ❖ దైవత్వము
- ❖ దేవుని ప్రేమించువారికి సమస్తము సమకూడి జరుగునా?
- ❖ పరిశుద్ధత అనగా?
- ❖ యేసువైపు చూచుట ఎలా?

**5. శ్రమల దినములు**

❖ 40 రోజులు శ్రమలా?
❖ 7 మాటలు
❖ మట్టల ఆదివారము
❖ శ్రమల దినములు
❖ ఉపవాసం
❖ యేసుక్రీస్తు మూడు రాత్రులు సమాధిలో ఉన్నాడా?
❖ యేసు రాజ్య పట్టాభిషేకము

**6. జ్ఞానము**

❖ యేసు అంజూరపు చెట్టును శపించుట
❖ హనోకు ఏలియాలు మరణించలేదా?
❖ పౌలు శరీరంలో ముల్లు
❖ మోషే శరీరం కొరకు తర్కం
❖ తూర్పు దేశపు జ్ఞానులు ఎవరు?
❖ ఇద్దరు, ముగ్గురు ఎక్కడ ఉంటే అక్కడ యేసు ఉంటాడా?

**7. ప్రకటన గ్రంథంలోని విషయాలు**

❖ 666 సాతాను ముద్ర (వాల్ - 1)
❖ 666 సాతాను ముద్ర (వాల్ - 2)
❖ 666 సాతాను ముద్ర (వాల్ - 3)
❖ 144000 మంది ఎవరు?
❖ బైబిల్ అంతా దర్శన గ్రంథమే
❖ మహా బబులోను

**8. సువార్త**

❖ సువార్త అనగానేమి? దానిని ఎలా ప్రకటించాలి?
❖ సువార్త ప్రకటన ఎవరు చేయాలి?
❖ భారతదేశమునకు సువార్త ఎప్పుడు వచ్చింది?
❖ సువార్తను ప్రకటిస్తున్న ప్రేతాత్మలు
❖ బైబిల్ పూర్తిగా ఆచరించడం అసాధ్యమా?
❖ అపోస్తులుడైన తోమా ఇండియా వచ్చాడా?

**9. రక్షణ**

❖ బాప్తిస్మము
❖ పరిశుద్ధత
❖ నిరీక్షణ అనగా ఏమిటి?

❖ రక్షణ అనగా ఏమిటి?
❖ విశ్వాసము దాని పరీక్ష
❖ మారుమనస్సు

**10. సందర్భానుసారమైన వాక్యం కొరకు**

❖ కృతజ్ఞత కూటము
❖ జ్ఞాపకార్థ కూటము
❖ నామకరణమహోత్సవము
❖ శిశు ప్రసూతి
❖ ఆలయ ప్రతిష్ఠ / గృహ ప్రతిష్ఠ
❖ పుష్పావతి కార్యక్రమము
❖ సీమంతము / శ్రీమంతము

**11. వాక్యమర్మములు**

❖ జీవ వృక్షము
❖ దానియేలు గ్రంథములోని ప్రవచన నెరవేర్పు
❖ మంచి చెడ్డల తెలివినిచ్చు చెట్టు
❖ బీదలు ఎల్లప్పుడూ ఉంటారా?
❖ బైబిల్‌లోని నాటి పరిశుద్ధ స్థలములు నేటికి పవిత్రమైనవా?
❖ దీప వృక్షము
❖ యోబును గూర్చి వివరణ

**12. దేవుని ధన్యతల కొరకు**

❖ విశ్రాంతి / నెమ్మది / ఆత్మలకు
❖ ధన్యతలు / ఎప్పుడు / ఎక్కడ
❖ జ్ఞానానుసారమైన ఆసక్తి
❖ భయము / భక్తి
❖ ఆత్మానుసారంగా జీవించుట
❖ మనుష్యుల యెడల దేవుని చిత్తం
❖ నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించడమెలా?

**13. దేవుని వాక్యమైన బైబిల్**

❖ బైబిల్ దేవుని వాక్యమా?
❖ బైబిల్ దేవుని వాక్యమే!
❖ ది. డావిన్సీ కోడ్ - 1
❖ ది. డావిన్సీ కోడ్ - 2

❖ వాక్య విభజన / దేవుని యెదుట యోగ్యత
❖ పరిశుద్ధ గ్రంథం / దేవుని వాక్యమేనా?
**14. మేము సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము**
❖ సిలువ వేయబడని క్రీస్తు బోధ
❖ సిలువ వేయబడిన క్రీస్తు బోధ
❖ క్రీస్తు సిలువ వేయబడ్డాడు! జవాబులు!!
❖ సిలువకు శత్రువులు ఎవరు?
❖ అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయటకు వెళ్ళిరి!
❖ పరిశుద్ధాత్మ వరాల బోధకొరకైన హెచ్చరిక
❖ బాలయేసు / క్రిస్మస్
**15. నిబంధన తేడా నాడు - నేడు**
❖ సద్దూకయ్యులు / పరిసయ్యులు
❖ విశ్రాంతి అనువాగ్ధానము
❖ మరుగై యున్నమన్నా
❖ హర్మెగిద్దోను యుద్ధం ఎప్పుడు?
❖ నిబంధన తేడా
❖ క్రైస్తవుడు
❖ క్రైస్తవ్యం నాడు - నేడు
**16. దయ్యాలు / మంత్రాలు**
❖ నేడు మంత్రాలు, దెయ్యాలు, మానవాతీత శక్తులున్నాయా?
❖ దయ్యాలు ఇప్పుడు ఉన్నాయా?
❖ శోధన సహించువాడు ధన్యుడు
❖ జ్యోతి శాస్త్రాన్ని సవాల్ చేసిన బైబిల్
❖ భూమిని వణికిస్తున్నదెవరు?
❖ దినములు చెడ్డవా?
❖ క్రైస్తవుడికి చదువురావాలా?
**17. పునరుత్తానము**
❖ పునరుత్థానము
❖ మొదటి పునరుత్థానము / రెండవ పునరుత్థానము
❖ జీవపునరుత్థానము / తీర్పు పునరుత్థానము
❖ శరీరముతో నరకమా?
❖ ప్రకటన గ్రంథ వివరణ

❖ ధర్మశాస్త్రం / ఆచరణ
❖ శాస్త్రమెరుగని ప్రాణం పోకడ
**18. పరిశుద్ధాత్మ దేవుని కొరకు**
❖ పరిశుద్ధాత్మ / అగ్ని బాప్తిస్మం
❖ పరిశుద్ధాత్మ ప్రేరణ
❖ అభిషేకం
❖ దేవుని పిలుపు
❖ అబద్ధ ప్రవక్తలు
❖ ప్రవచనం అంటే ఏమిటి?
❖ అంత్య క్రీస్తు ఎవరు?
**19. బోధకుల జాగ్రత్తలు**
❖ సంఘము
❖ సంఘము ఎలా ఉండాలి?
❖ బోధకుల జాగ్రత్తలు
❖ సమాజంలో స్త్రీ పాత్ర
❖ బైబిల్‌ను ఎలా చదవాలి?
❖ బైబిల్‌ను అర్థం చేసుకోవడం / పాటించడం కష్టమా?
❖ యేసువైపు చూచుట
**20. యేసు / రక్షకుడైన క్రీస్తు**
❖ యేసు ఎవరు?
❖ యేసు రక్తము?
❖ క్రీస్తు స్వరూపము?
❖ క్రీస్తు శరీరము
❖ జయశాలి ఎవరు?
❖ క్రొత్త నిబంధన
❖ ప్రకటన గ్రంథ వివరణ
**21. తండ్రి కుమార, పరిశుద్ధాత్మలు**
❖ దేవుడెవరు?
❖ దేవుడెలా ఉంటాడు?
❖ యేసుక్రీస్తు ఎవరు?
❖ పరిశుద్ధాత్మ ఎవరు?
❖ దేవదూతలు ఎవరు?
❖ సాతాను ఎవరు?

❖ సాతానును ఎరుగుట ఎట్లు?
**22. మనిషి కారణజన్ముడా?**
❖ మనిషి ఎవరు?
❖ మానవుడు జీవుడా? దేవుడా?
❖ మనిషి ఎందుకు పుట్టాడు?
❖ మానవుని అంతం ఎలా ఉంటుంది?
❖ మానవుని జీవన విధానం
❖ దేవాలయం
❖ యెహోవా కట్టిన యిల్లు
**23. పాపమును గూర్చి**
❖ పాపము
❖ మరణకరమైన పాపం
❖ పాపము యొక్క ఉనికిని ఎలా గుర్తించాలి?
❖ పాపములోకి / పాపముతోకి ఉన్న తేడా
❖ ప్రకృతి / జంతువుల ద్వారా బోధ
❖ క్రైస్తవ్యం - మతమా?
**24. బైబిల్ శాస్త్రం**
❖ శాస్త్ర సాంకేతిక రంగం
❖ కరువులు భూకంపాలు
❖ కాలుష్యం
❖ మానవ క్లోనింగ్ సాధ్యమా?
❖ బూడిదయ్యే భూమితో అంతరిక్షం అంతరిస్తుందా?
❖ శాస్త్ర మెరుగని ప్రాణం పోకడ
**25. ప్రార్థన కొరకు**
❖ అడుగుడి / వెదకుడి / తట్టుడి
❖ ప్రార్థన అనగా
❖ ప్రార్థన ఎలా, ఎవరికి చెయ్యాలి?
❖ హన్నా ప్రార్థన
❖ స్తోత్రార్పుడెవరు
❖ దేవునితో / ఎవరైనా / ఎప్పుడైనా మాట్లాడారా
**26. హెచ్చరిక లేక ఆజ్ఞ / ఆచరణ**
❖ ఆచరణ ఆజ్ఞ సంస్కృతి సంప్రదాయము

❖ విశ్వాసము ప్రేమ నిరీక్షణ సువార్త
❖ యేసుక్రీస్తు ముద్రలు
❖ స్వస్థత శాలలు వాక్యానుసారమా?
❖ సత్యమును బట్టి ఆత్మ వర్ధిల్లుట
**27. క్రీస్తును, దేవుని, ఎందుకు ఎరగాలి?**
❖ దేవుని క్రీస్తును ఎరుగుట, ఎందుకు, ఎరగాలి?
❖ దేవుడు ఎవరు?
❖ సేవకై దేవుని పిలుపు అవసరమా?
❖ నిరీక్షణ
❖ రాజ్యహింస - రాజ్యాధికారము
❖ ఆత్మతోనా కట్టెతోనా కైలాసము?
**28. క్రైస్తవుని జాగ్రత్తలు**
❖ ఉపవాసము అనగా?
❖ పరిశుద్ధాత్మ ఎవరు?
❖ డిసెంబరు 25న యేసు పుట్టాడా?
❖ అన్యాయపు సిరి అనగా?
❖ ఎవరు నీ శత్రువు
❖ చెడు కనిపిస్తే చట్టానికి నేరం.... దాన్ని తలిస్తేనే దేవునికి దూరం
❖ విశ్వాస పరీక్ష
❖ అబద్ధమాడితేనే కాదు పాపం
❖ భాషలు - వరాలు
**29. క్రిస్టమస్**
❖ క్రిస్టమస్ సందేశము, క్రీస్తు జననము
❖ నూతన సంవత్సర సందేశము
❖ క్రైస్తవులు దేనియందు ఐక్యతగా ఉండాలి
❖ ఏది నూతనమైనది
❖ సమయం వాచ్‌నైట్ సర్వీసు?
❖ ఇశ్రాయేలు దేశము
**30. పండుగలు - పుణ్యక్షేత్రాలు**
❖ పండుగలు - పుణ్యక్షేత్రాలు
❖ క్రొత్తభూమి - క్రొత్త ఆకాశము
❖ మానవ మేధస్సుకందని దేవుని ప్రేమ

❖ శుభ శుక్రవారము

**31. మనిషి జీవన యానం**

❖ దేవుని నీతి - రాజ్యము
❖ జీవాత్మని ద్వారా దేవుడు కోరుచున్నది
❖ మనిషి ఆయుష్కాలము
❖ మనిషి జీవన యానం

**32. పరలోక పట్టణము**

❖ దేవునిలో పరిపూర్ణత
❖ క్రొత్త ఆకాశము - క్రొత్త భూమి
❖ పరలోక పట్టణము
❖ రక్షణ - సువార్త - దేవునిపిలుపు
❖ దేవునికి విశ్రాంతి అవసరమా

**33. కఠినమైన తీర్పు**

❖ క్రైస్తవుడు దేశ చట్టమును ఉపయోగించుకొనుట
❖ విశ్వాసమునకు నిర్వచనము
❖ కఠినమైన తీర్పు
❖ మనిషి తన పనిలో నిజాయితి
❖ మరణము - దేవుని సన్నిధి
❖ సువార్త సేవకై ఈ దేశ చట్టమును ఉపయోగించుకొనుట

**34. జీవ వృక్షఫలము**

❖ దేవదూతలు సేవకులైన ఆత్మలు
❖ దేవుని కుమారులు / మనుష్య కుమార్తెలు
❖ జీవవృక్షఫలము / యెహోవా కట్టిన ఇల్లు
❖ మర్మము మరుగు చేయబడిందా?
❖ క్రీస్తు సిలువ మీద పలికిన ఏడు మాటలు

**35. వాక్య పరిశీలన?**

❖ దేవుని సేవకు పిలుపు ఈ కాలములో ఉన్నదా?
❖ కొత్తనిబంధన ఆజ్ఞ
❖ మట్టల ఆదివారము
❖ తమకు తెలియని దానిని ఆరాధించుట
❖ విగ్రహారాధన అనగా
❖ వెలుగు, జీవపు వెలుగు

**36. భార్యా - భర్తల సంబంధము**

❖ భార్యా - భర్తల సంబంధం
❖ దుష్టత్వము నుంచి మళ్ళించి ఆశీర్వదించుట
❖ దేవుని స్తుతించుట (ఫాదర్స్‌డే)
❖ క్రైస్తవ వివాహ చట్టము - విడాకులు
❖ మనిషి జన్మలో వివాహము అవసరమా?

**37. ఏది నిజమైన దైవారాధన?**

❖ బాధపడువారిని ఆదరించేవారు
❖ నేటి క్రైస్తవుల సాక్ష్యం
❖ ఉపమాన రీతిగా యేసు ఎందుకు బోధించాడు
❖ ఏది నిజమైన దైవారాధన
❖ క్రైస్తవుడు కనిపెట్టవలసినది దేనికోసం?

**38. మానవ జ్ఞానము?**

❖ దేవుని నీతి / జ్ఞానం తప్ప భూమిపై విస్తరించుటకు దేవుని ద్వారా అన్ని నేర్చుకున్న మనిషి
❖ భూమి బూడిదవుతుందా? యుగాంతం
❖ ఈ మట్టిలోకంలో మనిషికి మరో రూపం, జీవం ఉందా?
❖ గ్రహాంతర జీవులు ఎవరు?
❖ సమాధి చెప్పిన సజీవ సాక్ష్యం

**39. ప్రవక్తలు, అబద్దప్రవక్తలు?**

❖ అబద్ద ప్రవక్తలు
❖ ఆ ప్రవక్త ఎవరు?
❖ బైబిల్‌లో మహమ్మద్
❖ పూజార్హుడు ఎవరు?
❖ యేసుక్రీస్తు ఇండియా వచ్చాడా?

**40. మనిషి జీవన విధానం?**

❖ మనిషికి మరణం శాపమా? వరమా?
❖ మంచిపేరు అనగా
❖ నిర్దోషికి తీర్పు న్యాయమా?
❖ పేరులో ఏముంది?
❖ గ్రంథం, తీర్పు

**41. క్రీస్తు సిలువకు శత్రువులు ఎవరు?**

❖ పునరుత్థానం క్రైస్తవుల పండుగలు

❖ పుట్టనివానికి మేలా / పుట్టనివారుంటారా?
❖ ఆదికాండములోని మొదటి దినము వివరణ
❖ రూపాంతరము
❖ క్రీస్తు సిలువకు శత్రువులు ఎవరు?

**42. ధర్మశాస్త్రం దాని ఆవశ్యకత?**

❖ దేవుని ఆశీర్వాదం
❖ దేవుని చిత్తం అంటే ఏమిటి?
❖ మానవత్వమే మతం
❖ దేవుని పోలిక / స్వరూపం
❖ యుక్తి / కుయుక్తి
❖ ధర్మశాస్త్రం దాని ఆవశ్యకత

**43. త్రిత్వమా? ఏకత్వమా?**

❖ బైబిల్‌లో త్రిత్వ సిద్ధాంతం ఉన్నదా?
❖ దేవుడెవరు? దేవుడు ఎలా ఉంటాడు?
❖ యేసుక్రీస్తు ఎవరు?
❖ పరిశుద్ధాత్మ ఎవరు?
❖ పూజార్హుడు ఎవరు?
❖ త్రిత్వమా? ఏకత్వమా?

**44. ధార్మికము / దైవ భావన**

❖ చీకటిలో నుండి వెలుగులోనికి
❖ ధార్మిక గ్రంథాలలోని దైవభావన
❖ దేవుడిచ్చు స్వతంత్రము
❖ ఈలోక అధికారము
❖ జ్ఞానానుసారమైన భక్తి మరియు బోధ
❖ హెచ్చరికలు

**45. వెలుగు నందు విశ్వాసము**

❖ జీవ పునరుత్థానము
❖ మెల్కిసెదెకు ఎవరు?
❖ తీర్పు పునరుత్థానము
❖ వెలుగునందు విశ్వాసముంచుట
❖ యేసుక్రీస్తు స్త్రీ సంతానమా?

**46. విశ్వాసము - వినుట వలననా / చూచుట వలననా?**

❖ చూడక నమ్మిన వారు ధన్యులు

❖ దైవభక్తిని గూర్చిన మర్మము
❖ హృదయ ప్రతిష్ఠ
❖ వెలుగు జీవపు వెలుగు
❖ విశ్వాసం - వినుట వలనా? చూచుట వలనా?
❖ యెహోవా దినం / క్రీస్తు దినము
**47. గత జన్మలోని పాపమే ఈ జన్మకు కారణమా?**
❖ భూ రాజులనేలు మహా పట్టణము
❖ గత జన్మలోని పాపమే ఈ జన్మకు కారణమా?
❖ ప్రార్ధన ఎలా? ఎవరికి, ఎందుకు చేయాలి?
❖ సత్ సంవత్సరము న్యూ ఇయర్, వాచ్‌నైట్
❖ శకునములు / మూఢనమ్మకాలు / మంత్ర తంత్రాలు
**48. నిషేదించిన రాయి**
❖ జీవవృక్షఫలం - 1
❖ జీవవృక్షఫలం - 2
❖ ఇల్లు కట్టువారు నిషేదించిన రాయి
❖ నీతిమంతుడే లేడా
❖ పునరుత్థాన భయం / భక్తి
**49. ఆత్మ విషయమైన దూషణ**
❖ జ్ఞానం క్రీస్తు విషయమైన నింద
❖ ఇతరులు పొందిన మేలుకొరక కృతజ్ఞత
❖ క్రీస్తు తైలాభిషేకం
❖ మనలో వున్న దైవత్వం
❖ వినుటకు వేగిరపడుట
**50. క్రీస్తే మన స్నేహితుడు**
❖ దేవుని నీతి స్వనీతి
❖ క్రైస్తవ బాబాలు
❖ క్రీస్తుతో స్నేహం (ఫ్రెండ్‌షిప్ డే)
❖ నీతిమంతుని జ్ఞాపకం చేసికొనుట
❖ వివాహబంధం / విడాకులు
**51. ప్రకటనలోని 7 సంఘాలు**
❖ ఎఫెసు - సంఘము
❖ స్ముర్న - సంఘము
❖ పెర్గము - సంఘము

❖ తుయతైర - సంఘము
❖ సార్దీస్ - సంఘము
❖ ఫిలదెల్ఫియా - సంఘము
❖ లవొదికయ - సంఘము

**52. బైబిల్ అంతా దర్శన గ్రంథమే**

❖ మహా బబులోను
❖ ఇద్దరు సాక్షులు
❖ 144000మంది ఎవరు?
❖ 24 పెద్దలు ఎవరు?
❖ బైబిల్ అంతా దర్శన గ్రంథమే
❖ ఆలయ ప్రతిష్ఠ

**53. దేవుని చేత ప్రేమింపబడిన వారు**

❖ క్రిస్మస్ / వాచ్‌నైట్ / న్యూ ఇయర్
❖ దేవునిచేత ప్రేమింపబడినవారు
❖ మార్పు చెందిన జీవితాలు
❖ మంచి పేరు ఏది?
❖ పరిశుద్ధులైనవారి మధ్య జ్ఞానం

**54. యేసువైపు చూచుట**

❖ క్రీస్తు పుట్టుక రహస్యం
❖ యేసువైపు చూచుట
❖ జీవముగల దేవుని సంఘము
❖ మెల్కీసెదెకు - రామకృష్ణ
❖ మెల్కీసెదెకు - వేణు
❖ మెల్కీసెదెకు - డా॥ బి.జాన్
❖ అవినీతిపై ఉద్యమం

**55. విశ్వాసమూఢత్వం**

❖ వారి కడుపే వారి దేవుడు
❖ వెలుగులేని స్థితి చీకటి
❖ క్రైస్తవులే సిలువకు శత్రువులు
❖ మూఢనమ్మకములు
❖ సిలువ వేసుకున్న మనిషి
❖ విగ్రహం కన్ను తెరిచిందా?

**56. క్రైస్తవ్యంలో స్వతంత్ర్యము**
- ❖ ఫ్రీడమ్ ఇన్ క్రిష్టియానిటి - 1
- ❖ ఫ్రీడమ్ ఇన్ క్రిష్టియానిటి - 2
- ❖ తూరు (దేశపు) దేశాల జ్ఞానులా

**57. సంఘము సత్యమునకు ఆధారము**
- ❖ సంఘము కొరకు - 1
- ❖ సంఘము కొరకు - 2
- ❖ దేవుడు / దేవుని కుమారునికి తేడా
- ❖ అంత్య దినములు
- ❖ హృదయం ఎక్కడున్నది - 1
- ❖ హృదయం ఎక్కడున్నది - 2

**58. గుడ్ ఫ్రైడే**
- ❖ మట్టల ఆదివారం
- ❖ గుడ్ ఫ్రైడే
- ❖ పునరుత్థానం
- ❖ మరల నూతనపర్చుట
- ❖ మానవత్వం / దైవత్వం
- ❖ ప్రార్థన - సువార్త ప్రకటన

**59. జ్ఞానానుసారమైన బోధ**
- ❖ గ్రహఫలం / బలం
- ❖ ప్రాణం విలువ
- ❖ జ్ఞానానుసారమైన బోధ
- ❖ ప్రకృతిమార్పు
- ❖ దైవజ్ఞానం
- ❖ మహాబబులోను

**60. భీకరుడైన దేవుడు**
- ❖ దేవదూతలు / పాపం
- ❖ యేసును ఎలా నమ్మాలి
- ❖ జంతువుల సహవాసం
- ❖ దేవుని నమ్ముకొనుట మేలు
- ❖ భీకరుడైన దేవుడు
- ❖ ఆ సృష్టికి పూర్వం
- ❖ విశ్వాసమనగా

**61. ఏడేండ్ల శ్రమలు**
❖ ఏడేండ్ల శ్రమలు
❖ 1. మూఢనమ్మకాలు, 2. మూడున్నరేళ్ళ విందు
❖ పాతాళమెక్కడున్నది
❖ బోధలోని తేడా
**62. ధర్మోరక్షతి రక్షితః**
❖ మానవధర్మము
❖ జీవ వైవిద్యము
❖ తల్లిదండ్రుల ధర్మాలు
❖ మతమార్పిడి (బలవంతపు)
**63. బలవంతపు మతమార్పిడి నశించాలి**
❖ బలవంతపు మతమార్పిడులు నశించాలి
❖ జీవ / తీర్పు పునరుత్థానము
❖ మరణ శాసనము
❖ నీతిధనము / కృపా ధనము
❖ యధార్థమైన భక్తి
**64. క్రైస్తవుల మరణం - సమాధి**
❖ వాక్యంలో ఐక్యత
❖ సత్యసువార్త
❖ శాస్త్రానికందని మరణం
❖ క్రైస్తవుల మరణం సమాధి
❖ క్రీస్తు పుట్టాడా / వచ్చాడా?
❖ ప్రాచీన నవీన స్వభావం
**65. క్రీస్తు తత్వం ప్రజల్లో నాటబడాలి**
❖ ప్రకృతి వైపరీత్యం / సంఘ భ్రష్ఠత్వం
❖ రాజ్య సువార్త రాజ్యాధికారం
❖ వాక్యమైన క్రీస్తు
❖ క్రీస్తు తత్వం ప్రజల్లో నాటబడాలి
❖ భాధ్యత గల జీవితం / క్రీస్తు యేసుకు కలిగిన ఈ మనస్సు
❖ మందిర ప్రారంభోత్సవం ప్రార్థన మందిర ప్రారంభోత్సవం
**66. దేవున్ని ఎలా ప్రేమించాలి**
❖ పొరుగువాన్ని ఎలా ప్రేమించాలి
❖ బలి అర్పణ

❖ దశమభాగం దేవునికి ఏమి అర్పించాలి
❖ ప్రార్థన - పని ఏదిముందు?
❖ యేసుక్రీస్తు ఎవరు
**67. పవిత్రయుద్ధము**
❖ మరణకరమైన పాపము
❖ ఏది పరిశుద్ధ స్థలము
❖ పవిత్రయుద్ధము
❖ మానవ ప్రేమ
❖ క్రైస్తవ్యం
❖ భార్య భర్తల హెచ్చరిక
**68. దేవాలయాలు**
❖ ప్రేమ అంటే ఏమిటి?
❖ మదర్స్ డే
❖ పరిశుద్ధ పర్వతం / మృగములు
❖ దేవుని ముద్రలు
❖ ఉద్యోగస్తులు - దేవుని సేవ
❖ ఎవరు నీ శత్రువు
❖ దేవాలయాలు
**69. శాస్త్రానికందని మరణం**
❖ శాస్త్రానికందని మరణం
❖ పెళ్ళి ఎందుకు ఘనమైనది
❖ దీవించబడిన చర్చి
❖ పునరుత్థానము
❖ జ్ఞాపకార్థ కూడిక
❖ దైవ సేవకులకే ఎందుకు శోధన
**70. జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమ**
❖ క్రీస్తు రాజ్య పట్టాభిషేకం
❖ క్రైస్తవుల మరణం సమాధి
❖ అపోస్తలులు / ప్రవక్తలు ఎవరు
❖ దేవుని ముసుగులో దేవాంతకులు
❖ జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమ
❖ అన్యులను క్రీస్తులో నిలపడం

**71. అతిశయానికి పాపపు ముల్లు**

❖ పాపపుముల్లు
❖ పరలోకపు మన్నా
❖ దేవుని గ్రంథంలో పేరు
❖ జీవ గ్రంథంలో పేరు
❖ పునరుత్థానం
❖ పరిశుద్ధాత్మ అగ్ని అభిషేక బాప్తిస్మం
❖ యేసుక్రీస్తు స్త్రీయందు పుట్టాడా!

**72. ప్రకటన గ్రంథములోని ముద్రలు**

❖ మొదటి ముద్ర
❖ రెండవ ముద్ర
❖ మూడవ ముద్ర
❖ నాల్గవ ముద్ర
❖ ఐదవ ముద్ర
❖ ఆరవ ముద్ర
❖ ఏడవ ముద్ర (కడబూర)

**73. సత్యవాక్య పరిశోధన**

❖ హృదయాలోచన
❖ మనిషి ఆయుష్షు కొన్ని దినములేనా?
❖ క్రైస్తవుల ఐక్యత - కాపరుల బాధ్యత
❖ జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమ
❖ వాక్య పరిశోధన
❖ విశ్వాస మౌలిక అంశములు
❖ దేవాలయాలు - గృహవాస్తు
❖ క్రీస్తుజన్మ రహస్యమా?
❖ మూర్ఖతరము వారికి వేరై రక్షణ పొందండి
❖ పరిశుద్ధులకప్పగింపబడిన బోధ
❖ సూర్యుని క్రింత నూతనమైనదేది లేదు

**ఇంకా లేటెస్టుగా మాట్లాడిన అంశాలు "విశ్వాసులెవరు" అనే బైబిల్ రీసెర్చ్ సెమినార్ (31-03-2014)లో విడుదల కానున్నాయి. 6లేక 5 అంశాలతో కూడిన 1 సి.డి./ యం.పి.3 వెల రూ. 50/- మాత్రమే. పోస్టేజి అదనం.**

**సంప్రదించండి : బ్రదర్ జె. రవి - 9440792192, 9676744233**

**డా॥ బి. జాన్‌గారి గళం నుండి వెలువడిన**

**సర్వమానవాళిని సర్వసత్యపు వెలుగులోనికి నడిపించే దివ్యమైన వాక్య సందేశాలు**

**(సెమినార్ల డి.వి.డి. / వి.సి.డి.లు)**

| | | |
|---|---|---|
| 1. | ముల్లోకాల మర్మములు (వి.సి.డి. - 4) | 15-8-2002 |
| 2. | వరకట్నమా? / కన్యాశుల్కమా? (వి.సి.డి. - 2) | 2-10-2002 |
| 3. | క్రీస్తు జన్మదినము (వి.సి.డి. - 4+1) | 6-12-2002 |
| 4. | నేటి క్రైస్తవుల సాక్ష్యం | 14-1-2003 |
| 5. | క్రీస్తు మరణదినం | 2-4-2003 |
| 6. | ఎయిడ్స్ భూతం (వి.సి.డి. - 2) | 1-5-2003 |
| 7. | త్రిత్వమా? ఏకత్వమా (2సెట్ వి.సి.డి. - 3) | 15-8-2003 |
| 8. | నేటి సువార్త పాటలు... వాక్యానుసారమా? (3సెట్ వి.సి.డి.-3) | 2-10-2003 |
| 9. | దయ్యాలు / మంత్రాలు, క్షుద్రశక్తులు-దైవిక శక్తులు ఉన్నాయా? (వి.సి.డి. - 4) | 26-11-2003 |
| 10. | సిలువకు శత్రువులు ఎవరు? | 15-1-2004 |
| 11. | సమసమాజ స్థాపనకు కావలసింది ఏది? (వి.సి.డి. - 4) | 6-3-2004 |
| 12. | క్రైస్తవ్యం కులమా? / మతమా? (వి.సి.డి. - 4) | 1-5-2004 |
| 13. | జన్మపాపమా? / ఖర్మపాపమా? (వి.సి.డి. - 3) | 14-8-2004 |
| 14. | సమాజంలో స్త్రీ పాత్ర - సంఘంలో అలంకరణ (వి.సి.డి. - 3) | 2-10-2004 |
| 15. | ఏది నిజమైన దైవారాధన? | 12-11-2004 |
| 16. | 1000 ఏండ్ల పరిపాలన | 14-1-2005 |
| 17. | సిలువ వేయబడిన క్రీస్తు?! (వి.సి.డి. - 3) | 8-3-2005 |
| 18. | జలయజ్ఞం | 14-5-2005 |
| 19. | 666-సాతాను ముద్ర (వి.సి.డి. - 3) | 15-8-2005 |
| 20. | పెండ్లి విందు / వివాహ మహోత్సవం | 12-10-2005 |
| 21. | ప్రపంచ దేశాలకు స్వతంత్రం వచ్చిందా? (వి.సి.డి. - 4) | 14-1-2006 |
| 22. | తీర్పు దినం (వి.సి.డి. - 3) | 30-3-2006 |
| 23. | సంఘము / సంఘపెద్దలు (వి.సి.డి. - 3) | 1-5-2006 |
| 24. | జ్యోతిష్యం / వాస్తు / శాస్త్రాలా? (వి.సి.డి. - 3) | 15-8-2006 |

| | | |
|---|---|---|
| 25. | నాశనకరమైన హేయమైన వస్తువు (వి.సి.డి. - 3) | 2-10-2006 |
| 26. | క్రీస్తు రెండవ రాకడ (వి.సి.డి. - 3) | 26-1-2007 |
| 27. | ధర్మశాస్త్రము (వి.సి.డి.) | 20-3-2007 |
| 28. | 1,44,000 మంది ఎవరు? | 1-5-2007 |
| 29. | స్వస్థతా? రక్షణా? | 15-8-2007 |
| 30. | దేవుడు ఎవరు? (వి.సి.డి. - 3) | 2-10-2007 |
| 31. | బైబిలే దేవుని గ్రంథమా? (వి.సి.డి. - 2) | 26-1-2008 |
| 32. | కృపావరములు (వి.సి.డి. - 4, డి.వి.డి-3) | 22-3-2008 |
| 33. | క్రీస్తు సమాధిలో మూడు రాత్రింబగళ్ళు (వి.సి.డి. - 3, డి.వి.డి-2) | 1-5-2008 |
| 34. | దైవత్వము / దైవాశీర్వాదము (వి.సి.డి. - 4, డి.వి.డి-3) | 15-8-2008 |
| 35. | పంచభూతాల ప్రళయ గర్జన (డి.వి.డి-4) | 2-10-2008 |
| 36. | మానవ మేధస్సుకందని ప్రేమ (డి.వి.డి-1) | 9-12-2008 |
| 37. | ఆత్మహత్య! హత్యా?! (డి.వి.డి-4) | 26-1-2009 |
| 38. | సమాజం చెడిపోయిందా? (డి.వి.డి-3) | 27-3-2009 |
| 39. | ఇద్దరు సాక్షులు (డి.వి.డి-4) | 1-4-2009 |
| 40. | విగ్రహారాధన?!/విగ్రహాలకు అర్పించినవి తినవచ్చా? (డి.వి.డి-4) | 15-8-2009 |
| 41. | దశమభాగమా? శతమభాగమా? (డి.వి.డి-2) | 2-10-2009 |
| 42. | యెహోవా కట్టిన ఇల్లు?! (డి.వి.డి-1) | 3-10-2009 |
| 43. | 2012 డిసెంబర్ భూమి బూడిదవుతుందా? (డి.వి.డి-2) | 28-11-2009 |
| 44. | నిత్య శక్తిమంతునికి విశ్రాంతి అవసరమా? (డి.వి.డి-1) | 26-1-2010 |
| 45. | పండుగలు - పుణ్యక్షేత్రాలు (డి.వి.డి-2) | 16-3-2010 |
| 46. | మనిషి జీవనయానం (డి.వి.డి-3) | 1-5-2010 |
| 47. | నీతిమంతుడు ఒక్కడును లేడా? (డి.వి.డి-3) | 14-8-2010 |
| 48. | వివాహం బంధమా? బంధకమా? (డి.వి.డి-3) | 2-10-2010 |

49. గ్రహాంతర వాసులెవరు? (డి.వి.డి-2) 17-12-2010
50. పరలోక పట్టణము (డి.వి.డి-3) 26-1-2011
51. జీవ వృక్ష ఫలం (డి.వి.డి-2) 4-4-2011
52. గతజన్మ పాపమే ఈ జన్మకు కారణమా? (డి.వి.డి-2) 14-5-2011
53. మెల్కిసెదెకు ఎవరు? (డి.వి.డి.-2) 15-8-2011
54. ఆలయ ప్రతిష్ట (డి.వి.డి.-2) 06-10-2011
55. క్రిస్మస్ - వాచ్‌నైట్ - న్యూఇయర్ (డి.వి.డి.-2) - 06-12-2011
56. అంత్యదినములు (డి.వి.డి-2) - 26-01-2012
57. మహాబబులోను (డి.వి.డి.-2) - 23-03-2012
58. ప్రార్థన - సువార్త ప్రకటన (డి.వి.డి.-2) - 01-05-2012
59. ఏడేండ్ల శ్రమలు - ఎవరికి? ఎప్పుడు? ఎక్కడ? (డి.వి.డి.-2) - 15-08-2012
60. బలవంతపు మతమార్పిడులు నశించాలి (డి.వి.డి.-2) - 02-10-2012
61. ఆధునిక శాస్త్రానికందని మరణం (డి.వి.డి.-2) - 13-11-2012
62. యేసుక్రీస్తు ఎవరు? (డి.వి.డి.-2) - 26-01-2013
63. క్రైస్తవుల మరణము సమాధి?! (డివిడి.-3) - 27-03-2013
64. ప్రవక్తలు - అపోస్తలులు ఎవరు? (డి.వి.డి.-2) - 01-05-2013
65. పునరుత్థానం (డి.వి.డి.-2) - 15-08-2013
66. క్రైస్తవుల ఐక్యత - కాపరుల బాధ్యత (డి.వి.డి.-3) - 02-10-2013
67. జ్ఞానానికి మించిన క్రీస్తు ప్రేమ (డి.వి.డి.-3) - 14-11-2013
68. కడబూర - మ్రోగిందా? మ్రోగబోతుందా? (డి.వి.డి.-3) - 14-01-2014
69. విశ్వాసులెవరు? (డి.వి.డి.-3) - 31-03-2014

**బహిరంగ సభలు**

1. యేసుక్రీస్తు ఎవరు? (డి.వి.డి. - 1)
2. సృష్టికర్తకు కోడ్ వుందా? (వి.సి.డి.)
3. మనిషిని కాపాడేదే మతమా? ధర్మమా? (1,2,3 - డి.వి.డి)
4. దైవకణం - సృష్టి పుట్టుక (డి.వి.డి - 1)
5. మరణశాసనం వ్రాసిన వారెవరు? (డి.వి.డి. - 1)
6. ప్రకృతి మార్పులు (డి.వి.డి.- 1)
7. నీతిని విత్తువాడు (డి.వి.డి.- 1)
8. దేవుని యందలి భయము - భక్తి (డి.వి.డి. - 1)

# ADMISSION NOTICE

# కరస్పాండెన్స్ మరియు కాంటక్ట్ కోర్సు

## (అడ్మిషన్లు సంవత్సరమంతా జరుగును)

**మేము సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము.** (1కొరింథీ 1:23).

మానవులందరు సర్వేశ్వరుడైన దేవుని యొద్దకు తిరిగి చేరడానికి ఆయన ప్రియ కుమారుడైన క్రీస్తు యేసు చూపిన సర్వోన్నతమైన మార్గముపై నేటి మన అఖండ భారతావని ప్రశ్నలకు - అనుమానాలకు, శాస్త్ర సాంకేతికపరంగా, చరిత్ర - న్యాయ - ఆధ్యాత్మికంగా సకల విధములైన అనుభవ జ్ఞానంతో, ప్రేమ - సాత్వీకంతో సమాధానం చెప్పి అవసరమైనచోట తర్కించి - వాదించి - ఒప్పించి దేశరాజ్యాంగ చట్టాలకనుగుణంగానే ధైర్యముగా మాట్లాడే వారిగా, అనేకుల ఆత్మ రక్షణ కొరకు దేవుడే ఈ జీవుడి ద్వారా వ్రాయించిన జీవగ్రంథమైన బైబిల్‌లో తర్ఫీదునిచ్చి, మనిషిలోని రాక్షసత్వాన్ని రూపుమాపి, తనలోని దైవత్వాన్ని పైకి తీసి దేశంలోని, మూఢనమ్మకాలను సాంఘిక దురాచారాలను, సంఘ వ్యతిరేక కార్యకలాపాలను మాన్పించి ఈ ప్రపంచాన్ని అందులోని ప్రతి మనిషి దేహాన్ని ఒక దేవాలయంగా చేయాలన్నదే మా ఆశ-ఆశయము.

ప్రపంచంలోని ఎన్నో బైబిల్ కళాశాలల్లో బోధించని సృష్టి రహస్యములను, అనేక దేశ చరిత్రలోనూ, రాజ్యాంగ న్యాయ చట్టాలలోను అణువణువునా కనిపించేవి, ఆధునిక శాస్త్రాలను సైతం అధిగమించినవి, మానవ మనుగడకు అత్యవసరమైన వాటిని పరిశోధించి ఉచితముగా బోధించుచున్నాము, ప్రస్తుతము బోధనా భాష తెలుగు.

**మావద్ద కోర్సులు :**

**1. D.B.Th. (Diploma in Bible Theology) - 1సం॥**

**2. B.B.Th. (Bachelor of Bible Theology) - 1సం॥**

**3. M.B.Th. (Master of Bible Theology) - 1సం॥**

**4. Ph.D (Degree of Doctroate in Bible Philosophy) - 1సం॥**

**కనీస విద్యార్హత :** ఎ) 10వ తరగతి (ఎస్.ఎస్.సి.) పాస్ అయి ఉండాలి

బి) ఇంగ్లీషు, సైన్సు, చరిత్రలపై అవగాహనుండాలి.

2. ప్రతి సోమవారం సాయంత్రం 7:30 నుండి 9 గం॥ల వరకు నెలకు నాలుగు పాఠాలు బోధించబడును. ప్రతి నెల ఆఖరి ఆదివారం గాని సెలవురోజున గాని పరీక్ష నిర్వహించబడును. సర్టిఫికేట్ అవసరం లేనివారు కూడా వచ్చి విని వెళ్ళవచ్చు.

3. **ప్రతి ఆదివారం ఉదయం 10:30 నుండి 12:30 వరకు.**

4. సిలబస్‌లో ఇచ్చిన బోధనాంశముల క్రమసంఖ్యను అవసరాలన్నిబట్టి లేదా సమయానుకూలతను బట్టి మార్పులు చేసి బోధించబడును. ఏ విషయం ఒక వారం ముందుగా తెలియజేయబడును. బైబిల్‌పై మీకున్న అనుమానాలన్నిటికి పూర్తి వివరణ ఇవ్వబడును.

5. అవసరాన్నిబట్టి వారానికి రెండు క్లాసులు జరిపి ఇంకా ఎక్కువ సంగతులు బోధింపబడును. ప్రతిరోజు క్లాసు తర్వాత ఆ రోజు పాఠ్యభాగంపై సమగ్రమైన పరిశోధన (చర్చ), ప్రశ్నలకు సమాధానములు ఉంటాయి.

6. ప్రతి విద్యార్ధి స్వంత నోట్ పుస్తకం, పెన్ను, పెన్సిల్, బైబిల్ తెచ్చుకొనవలెను. ఆసక్తి కలిగినవారందరు వయోబేధం – స్త్రీ-పురుష బేధం లేకుండా అప్లికేషన్ కొరకు పై ఆఫీస్ అడ్రస్‌కు వ్రాయండి. దరఖాస్తుతోపాటు 4 పాస్‌పోర్టుసైజు ఫోటోలు తప్పక జతచేయండి.

7. పండుగ మరియు సెలవు దినములలో ఆత్మరోగులకు ఉచితవైద్య శిబిరములుగా ప్రత్యేకమైన సెమినార్లు సంవత్సరానికి 6లేక 5 జరుగును.

సర్టిఫికేట్ కావల్సినవారు తప్పనిసరిగా ఈ సెమినార్లకు హాజరు కావలెను. ప్రతి సం॥ జనవరిలో జరిగే ఎగ్జామ్‌కు హాజరు కావలెను.

– కరస్పాండెంట్

**డా॥ బి. జాన్ గారి కలం నుండి వెలువడి అనేకులను వాక్యపు వెలుగులో నడిపిస్తూ దేవుని రాజ్యం యొద్దకు చేర్చుచున్న ఆత్మజ్ఞాన గ్రంథములు.**

1. ఏది నిజమైన దైవారాధన?
2. మనిషి జన్మ ఎందుకు?
3. పరిశుద్ధుని ముసుగులో భ్రష్టుడు!
4. దేవుడెవరు? (త్రిత్వమా? ఏకత్వమా?)
5. జన్మపాపమా? కర్మపాపమా?
6. వివాహము బంధమా? బంధకమా?!
7. వెయ్యేండ్ల పరిపాలన! (ఎప్పుడు? ఎక్కడ? ఎవరితో?)
8. సాతాను ముద్ర, దేవుని ముద్ర
9. యెహోవా ఏర్పాటు చేసిన దినము?!
10. సమాజంలో స్త్రీ పాత్ర?! (సంఘంలో స్త్రీల అలంకరణ)
11. సిలువ వేయబడిన క్రీస్తు!?
12. క్రిస్మస్ - వాచ్‌నైట్ - న్యూ ఇయర్
13. యెహోవా కట్టిన ఇల్లు - ఆలయ ప్రతిష్ఠ?!
14. క్రైస్తవ్యం కులమా? మతమా?
15. బలవంతపు మతమార్పిడులు సాధ్యమేనా?!
16. పంచభూతాల ప్రళయగర్జన (డా॥ పులవర్తి రామకృష్ణ)
17. మంత్రాలు, దయ్యాలు, క్షుద్రశక్తులు ఉన్నాయా?
    (డా॥ పులవర్తి రామకృష్ణ)

పుస్తకాలు, వీడియో సి.డి.లు, ఉచిత కరపత్రాల కొరకు సంప్రదించండి.

సంప్రదించండి : బ్రదర్ జె. రవి - 9440792192, 9676744233

నాటి నుండి నేటి వరకు
ప్రపంచ మానవులందరూ
సర్వేశ్వరుడు, పరమేశ్వరుడైన
దేవుడొక్కడే, మనుష్యులంతా
ఒక్కటే అని చెబుతూనే
ఆ దేవదేవున్ని భిన్నమైన కులాలు,
మతాలు, ప్రాంతాలుగా విడిపోయి
వారి వారి ఆచారాలు, పద్ధతులతో
ప్రతినిత్యం పూజిస్తూ... సేవిస్తూ...
ఆరాధిస్తూనే... దేవుని కోపానికి
గురైపోతున్నారు.  మాకే నిజమైన
దేవుడు తెలుసు పరలోకానికి మార్గం
ఒక్కటేనని చెబుతున్న క్రైస్తవులు కూడా
సంఘానికోరీతిగా సంస్థకోరీతిగా
సర్వోన్నతుడు, సర్వశక్తిమంతుడు,
సకలాశీర్వాదాలకు కారణభూతుడైన
ఆ పరమతండ్రిని ఆరాధిస్తూనే ఆయనకు
దూరమైపోతున్నారు.  ఇలాంటివారందరినీ
దేవుని ప్రేమతో రక్షించాలని ఆశించి
సత్యవంతుడైన దేవున్ని ఎందుకు ఎప్పుడు ఎలా
ఆరాధించాలనే ప్రశ్నలకు
వాక్యానుసారమైన సమాధానమే
ఈ "ఏది నిజమైన దైవారాధన"

- మీ డా॥ బొంకూరి జాన్



